# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 119 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం- 03 - మే - 2025

### గవర్నర్‌ను కలిసిన కాంగ్రెస్ బీసీ నేతలు..



- బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు
- తెలంగాణ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు
- కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి ధన్యవాదాలు తెలిపారు.

హైదరాబాద్: కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో గవర్నర్‌ను కలిశారు. బీసీలకు రాజకీయ,

## తెలంగాణ ప్రభుత్వాన్ని
# కేంద్రం ఫాలో అవ్వాలి

- తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణనను కేంద్ర ప్రభుత్వం కూడా ఫాలో కావాలని సీడబ్ల్యూసీ సూచించింది.
- ఈ నేపథ్యంలోనే పెహల్గాం ఉగ్రదాడి బాధిత కుటుంబాలకు పరిహారం
- దీర్ఘకాలిక పునరావాసం కల్పించాలని డిమాండ్ చేసింది.
- తెలంగాణ ప్రభుత్వం అత్యంత సమర్థవంతంగా పూర్తి వివరాలతో కులగణనను నిర్వహించిందని,
- భద్రత నిఘాలో తీవ్రమైన లోపాలకు కాలపరిమితితో కూడిన జవాబుదారీతనం ఉండాలని కూడా సీడబ్ల్యూసీ సూచించింది.



వివరాలు 2లో..

ఢిల్లీలో అత్యవసరంగా సమావేశమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణనను అభినందించింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన ప్రభుత్వం చేసిన కులగణన గురించి సమావేశంలో ప్రజెంటేషన్ ఇవ్వగా సీడబ్ల్యూసీ హర్షం వ్యక్తం చేసింది . తెలంగాణ ప్రభుత్వం అత్యంత సమర్థవంతంగా పూర్తి వివరాలతో కులగణనను నిర్వహించిందని, కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ మోడల్‌ని ఫాలో కావాలని సూచించింది. పౌర సమాజం సామాజిక కార్యకర్తలు వివిధ సామాజిక వర్గాల లీడర్లను ప్రక్రియలో భాగస్వాములు చేశారని, అధికారులతో అంతర్గత కసరత్తు కాకుండా బహిరంగంగా ప్రజల నుంచి వివరాలు సేకరించారని

### రాహుల్ తర్వాతే రేవంత్ రెడ్డి..
### కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు




- కేంద్రప్రభుత్వం జనగణన కుల గణన పై నిర్ణయం తీసుకున్న విషయం
- అన్ని కులాల ప్రజలు అన్నదమ్ముల లాగా కలిసి ఉండాలనేదే రాహుల్ గాంధీ కోరిక
- రాహుల్ గాంధీ ప్లేస్ లో మోడీ రావాలని కిషన్ రెడ్డి ఆశిస్తున్నారని విమర్శలు

హైదరాబాద్ : కులగణన విషయంలో రాహుల్ గాంధీ తర్వాతే రేవంత్ రెడ్డి అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి కామెంట్ చేశారు. కేంద్రప్రభుత్వం జనగణన కుల గణన పై నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీనిపై గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి.. పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

## రైతులు భూములే ఇవ్వలేదు
# రాష్ట్రానికి భవిష్యత్తునిచ్చారు

ధర్మయుద్ధంలో రైతులు గెలిచారు
34 వేల ఎకరాల భూములను రైతులు త్యాగం చేశారు
రైతులు భూములు మాత్రమే కాదు యావత్ రాష్ట్రానికి ఓ విశ్వాసాన్ని ఇచ్చారన్నారు.
ప్రధానికి యావత్ దేశ ప్రజల పాటు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు బాసటగా ఉన్నారని స్పష్టం
చంద్రబాబు ఎలా అభివృద్ధి చేశారో అలాగే అమరావతి కూడా అభివృద్ధి చేస్తారని విశ్వాసం వ్యక్తం ధర్మయుద్ధంలో రైతులు గెలిచారు
34 వేల ఎకరాల భూములను రైతులు త్యాగం చేశారు
రైతులు భూములు మాత్రమే కాదు యావత్ రాష్ట్రానికి ఓ విశ్వాసాన్ని ఇచ్చారన్నారు.
ప్రధానికి యావత్ దేశ ప్రజల పాటు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు బాసటగా ఉన్నారని స్పష్టం
చంద్రబాబు ఎలా అభివృద్ధి చేశారో అలాగే అమరావతి కూడా అభివృద్ధి చేస్తారని విశ్వాసం వ్యక్తం



వివరాలు 2లో..

అమరావతి : రాజధాని రైతులు ధర్మ యుద్ధంలో విజయం సాధించారని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు శిరసు వంచి నమస్కారం చేస్తున్నానన్నారు. రాజధాని లేకుండా చేసే ప్రయత్నాలను రైతులు విజయవంతంగా తిప్పికొట్టారని చెప్పారు. దేశమే ఇల్లుగా, ప్రజలే కుటుంబంగా భావించే ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్నామన్నారు. యావత్? రాష్ట్రానికి విశ్వాసం: అమరావతి మహిళా రైతుల పోరాడిన సాహసం ఎవరూ మర్చిపోలేదని తెలిపారు. రైతులు భూములు మాత్రమే కాదు యావత్ రాష్ట్రానికి ఓ విశ్వాసాన్ని ఇచ్చారన్నారు. గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల కోట్ల అమరావతి పనులు, కేంద్ర ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిలో కీలకం అవుతాయని చెప్పారు. వచ్చే పెట్టుబడులతో ఇక్కడి యువత హైదారాబాద్, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. యావత్? దేశానికి ఏపీ బాసట: కాశ్మీర్?లో ఉగ్రదాడిలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని తెలిపారు. దేశంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడ్డాయని,

## అమరావతి పున:ప్రారంభ
# పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన

### స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతమన్న ప్రధాని మోదీ..

- చంద్రబాబు.. నా టెక్నాలజీ వాడకం గురించి చెప్పారు.
- "ఆంధ్రప్రదేశ్‌ను అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతికి ఉంది.
- తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ.."అమరావతి స్వప్నం సాకారమవుతోంది.
- స్వర్ణాంధ్రకు బీజం. ఏపీని అధునాతన రాష్ట్రంగా మార్చబోతోంది అమరావతి.
- గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు.. ఏపీ సీఎంగా చంద్రబాబు టెక్నాలజీ వాడకాన్ని నేను గమనించాను. చంద్రబాబును చూసి నేర్చుకొన్నా.




వివరాలు 2లో..

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పున:ప్రారంభ పనులకు ప్రధాని నరేంద్రమోదీ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అమరావతిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ చాలా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి అని మోదీ అన్నారు. తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ.."అమరావతి స్వప్నం సాకారమవుతోంది. చారిత్రక పరంపర, ప్రగతి రెండూ కలిపి పయనిస్తున్నట్లు కనిపిస్తోంది. ఒక కొత్త అమరావతి, కొత్త ఆంధ్రప్రదేశ్ రూపుదాల్చుతోంది. దుర్గాభవానీ కొలువైన

### పాక్, బంగ్లాదేశ్, భారత్ మధ్య ఉద్రిక్తతలు...




- భారత్, పాక్, బంగ్లా మధ్య పెరిగిన ఉద్రిక్తతలు
- ఆగస్టులో భారత్-బంగ్లాదేశ్ పరిమిత ఓవర్ల సిరీస్‌పై అనిశ్చితి
- బంగ్లా రిటైర్డ్ ఆర్మీ అధికారి వివాదాస్పద వ్యాఖ్యలు కారణం
- పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సెప్టెంబర్‌లో ఆసియా కప్ 2025 కూడా వాయిదా పడే అవకాశం
- ప్రస్తుత పరిస్థితుల్లో భారత్-పాక్ మ్యాచ్‌లు జరిగే సూచనలు తక్కువ

భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య తాజాగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ఉపఖండ క్రికెట్ షెడ్యూల్‌ను

## క్వాంటం వ్యాలీగా అమరావతి..
# సర్కార్ కీలక ఒప్పందం

- అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం కానుంది.
- క్వాంటమ్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది.
- అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం కానుంది.
- భవిష్యత్ అవసరాలన్నీ క్వాంటం కంప్యూటింగ్‌పైనే ఆధారపడి ఉంటాయని



వివరాలు 2లో..

అమరావతి, మే 2: అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు పడింది. ఈరోజు (శుక్రవారం) ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో జరిగిన కార్యక్రమంలో టెక్ దిగ్గజాలు ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో దేశంలోనే తొలి టెక్‌పార్క్‌కు ఏపీ సర్కార్ ఎంవోయూ కుదుర్చుకుంది. 2026 జనవరి 1న తొలి క్వాంటం వ్యాలీ టెక్‌పార్క్ ప్రారంభంకానుంది. క్వాంటం కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. క్వాంటం పరిశోధన, ఆవిష్కరణలతో పాటు ఏపీని ప్రపంచ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సర్కార్ ముందు సాగుతోంది.

### నమో దెబ్బకు..
### పాకిస్తాన్ తోకముడవటం ఖాయం..

**సింహం ముందర ఆటలు ఆడకూడదు..**



- ప్రధాని నరేంద్ర మోదీ కొట్టే దెబ్బకు..
- పాకిస్థాన్ తోకముడవటం ఖాయమని మంత్రి నారా లోకేష్ అన్నారు.
- నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునఃప్రారంభ
- ఉగ్రవాద దాడిలో చనిపోయిన కుటుంబాలకు నివాళులర్పించారు.

# రైతులు భూములే ఇవ్వలేదు

## - రాష్ట్రానికి భవిష్యత్తునిచ్చారు

అయినా ప్రధానమంత్రి అమరావతిపై ప్రేమతో సమయం తీసుకుని ఇక్కడకు వచ్చారని ఆయనకు ప్రత్యేక ధన్యాదాలు తెలిపారు. ప్రధానికి యావత్ దేశ ప్రజల పాటు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు బాసటగా ఉన్నారని స్పష్టం చేశారు. ప్రధానికి, దేశానికి, రాష్ట్రానికి కనకదుర్గమ్మ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయన్నారు. ప్రధాని మోదీ అండ, చంద్రబాబు ఆలోచనలతో అమరావతి సర్వశ్రేష్ట రాజధానిగా నిలుస్తుందని పవన్ అన్నారు. రాళ్లలో రప్పల్లో ఓ మహానగరాన్ని చూసి సైబరాబాద్‌ను చంద్రబాబు ఎలా అభివృద్ధి చేశారో అలాగే అమరావతి కూడా అభివృద్ధి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధానికి శక్తినివ్వాలి: పెహల్గాం ఉగ్రవాది దాడి తర్వాత దేశం మొత్తం యుద్ధం వైపు వెళ్తోందని గుండెల్లో ఎంతో బరువున్నా ప్రధాని అమరావతి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉగ్రదాడి బాధితుల ఆవేదనను ప్రత్యక్షంగా చూశానని, ఈ విషయంలో ప్రధాని మోదీకి మద్దతుగా ఉంటామని తెలిపారు. కనకదుర్గమ్మ ప్రధానికి శక్తిని ఇవ్వాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం రాష్ట్ర, అమరావతి భవిష్యత్తును తుడిచిపెట్టిందని, ఇక్కడ సెక్షన్ 144 గుర్తుకొచ్చేలా చేశారని పవన్ దుయ్యబట్టారు. వారి సాహసం అందరికీ ఆదర్శం: అమరావతికి కోసం జరిగిన ధర్మయుద్ధంలో రైతులు గెలిచారని వ్యాఖ్యానించారు. అమరావతి రైతులు ఐదేళ్లుగా నలిగిపోయారని, కేసులు పెట్టించుకున్నారని గుర్తు చేశారు. ఆది శంకరాచార్య 1237వ జయంతి సందర్భంగా అమరావతి పునః ప్రారంభం జరగటం సంతోషంగా ఉందన్నారు. మహిళలు, దివ్యాంగుల మీద పోలీసు లాఠీలు పడ్డాయని, గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి మహిళల సాహసం, సహనం అందరికీ ఆదర్శమని వ్యాఖ్యానించారు.

# అమరావతి పున:ప్రారంభ

## పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన

ఈ భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది. బౌద్ధ వారసత్వం, ప్రగతి కలగలిపిన ప్రాంతం ఇది. ఇప్పుడు నేను ఈ పుణ్యభూమిపై నిలబడి ఉన్నాను." అని తన ప్రసంగంలో వెల్లడించారు. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి అని పేర్కొన్న ప్రధాని మోదీ.. "ఆంధ్రప్రదేశ్‌ను అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతికి ఉంది. ఇవి శంకుస్థాపనలు కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు నిదర్శనం. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. రికార్డు స్పీడ్‌లో అమరావతి నిర్మాణాలు కొనసాగేందుకు కేంద్రం సహకరిస్తుంది. ఏపీలోకి ప్రతి ఒక్కరి కలలను అమరావతి సాకారం చేస్తుంది. చంద్రబాబు.. నా టెక్నాలజీ వాడకం గురించి చెప్పారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు.. ఏపీ సీఎంగా చంద్రబాబు టెక్నాలజీ వాడకాన్ని నేను గమనించాను. చంద్రబాబును చూసి నేర్చుకొన్నా." ప్రధాని మోదీ అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతమన్న ప్రధాని మోదీ.. "రికార్డు స్పీడ్‌లో అమరావతి నిర్మాణాలు కొనసాగేందుకు కేంద్రం సహకరిస్తుంది. ఏపీలోకి ప్రతి ఒక్కరి కలలను అమరావతి సాకారం చేస్తుంది. రాజధాని అమరావతి ఏపీ ఆశలు, వికసిత్ భారత్ ఆశలు.. స్వర్ణాంధ్రకు బీజం. ఏపీని అధునాతన రాష్ట్రంగా మార్చబోతోంది అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి." అని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడం విశేషం.. "అమరావతి స్వప్నం సాకారమవుతున్నట్లు కనిపిస్తోంది. చారిత్రక పరంపర, ప్రగతి రెండూ కలిపి పయనిస్తున్నట్లు గోచరిస్తోంది. ఒక కొత్త అమరావతి, కొత్త ఆంధ్రప్రదేశ్. దుర్గాభవానీ కొలువైన ఈ భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది. బౌద్ధ వారసత్వం, ప్రగతి కలగలిపిన ప్రాంతం ఇది. ఇప్పుడు నేను ఈ పుణ్యభూమిపై నిలబడి ఉన్నాను. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. ఆంధ్రప్రదేశ్‌ను అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతికి ఉంది. అని మోదీ ఆసక్తికర ప్రసంగం చేశారు.

# గవర్నర్‌ను కలిసిన కాంగ్రెస్ బీసీ నేతలు..

విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గవర్నర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. కోడెల శివప్రసాదరావుకు మంత్రి లోకేష్ నివాళి.. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం (మార్చి 18న) శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఆ మరుసటి రోజు (మంగళవారం) వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్‌కు పంపారు. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025', 'తెలంగాణ బీసీ (స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటులో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటుంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు ఉభయ సభలు 2/3 మెజారిటీతో ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్-9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభిస్తుంది.

# రాహుల్ తర్వాతే రేవంత్ రెడ్డి..

## కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

రాహుల్ గాంధీ కులగణనపై ఎప్పుడైతే మాట్లాడారో.. అప్పుడే రేవంత్ రెడ్డి కులగణన చేపట్టాలని నిర్ణయించుకున్నారని తెలిపారు.

### ఫామ్‌హౌస్ నుంచి బయటకొచ్చిన కేసీఆర్.. నేరుగా ఎక్కడికి వెళ్లారో తెలుసా?

ఇందులో భాగంగానే ముందుగా తెలంగాణలో కులగణన జరిపారని అన్నారు. అన్ని కులాల ప్రజలు అన్నదమ్ముల లాగా కలిసి ఉండాలనేదే రాహుల్ గాంధీ కోరిక అని తెలిపారు. కులగణన విషయంలో బీజేపీ రాజ్యసభ సభ్యుడు, బీసీ సంఘాల నాయకుడు ఆర్ కృష్ణయ్య కు లేని అనుమానం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. అలాగే కులగణన నిర్ణయం విషయంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తర్వాతే ఎవరైనా అంటూ.. ఈ విషయంలో రాహుల్ గాంధీ ర్యాంకు నంబర్ 1 అయితే సీఎం రేవంత్ రెడ్డి ర్యాంకు నంబర్ 2 అని చెప్పారు. సీఎం వస్తున్నారు.. పనుల్లో వేగం పెంచండి.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాలు అంతేగాక ఇప్పుడు కులగణనపై నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని నరేంద్ర మోడీ కి మూడవ ర్యాంకు ఇవ్వచ్చుని, ఎందుకంటే మోడీ చాలా లేట్ గా నిర్ణయం తీసుకున్నారని అన్నారు. మోడీ మూడవ ర్యాంకులో ఉండటమే కిషన్ రెడ్డి ప్రాబ్లమ్ అని, రాహుల్ గాంధీ ప్లేస్ లో మోడీ రావాలని కిషన్ రెడ్డి ఆశిస్తున్నారని విమర్శలు చేశారు. కులగణన అమలు చేస్తేనే మాపై రాళ్లు వేయాలని చూశాడని, చేయకపోయి ఉంటే ఇంకెన్ని మాట్లాడేవారోనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న కిషన్ రెడ్డి బీజేపీ అధిష్టానం పిలిచి మొట్టికాయలు వేసిందని అందుకే ఆయన మాట్లాడుతున్నారని జగ్గారెడ్డి ఎద్దేవా చేశారు.

# తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్రం ఫాలో అవ్వాలి: సీడబ్ల్యూసీ

సీడబ్ల్యూసీ వివరించింది. తెలంగాణ ప్రభుత్వం అనుసరించిన పద్ధతిని కేంద్రం ఫాలో అవ్వాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ గట్టిగా కోరుతోంది. ఈ నేపథ్యంలోనే పెహల్గాం ఉగ్రదాడి మృతులకు సీడబ్ల్యూసీ సంతాపం తెలిపింది. బాధిత కుటుంబాల బాధ.. మొత్తం దేశం బాధ అని పేర్కొంది. ఉగ్రదాడికి దేశం మొత్తం జవాబుదారీతనం అని, న్యాయం కోసం ఎదురు చూస్తోందని తెలిపింది. ఇది రాజకీయాలకు సమయం కాదని, పాకిస్తాన్‌కు గుణపాఠం నేర్పడానికి ఉగ్రవాదాన్ని నిర్ణయాత్మకంగా అరికట్టడానికి ఒక దేశంగా మన సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శించాల్సిన సమయం అని వ్యాఖ్యానించింది. ఉగ్ర దాడికి సూత్రధారులు, నేరస్థులు పూర్తి పరిణామాలను ఎదుర్కోవాలని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌ను ఒంటరిగా చేసి శిక్షించడానికి భారత ప్రభుత్వం దృఢంగా, వ్యూహాత్మక స్పష్టతతో అంతర్జాతీయ సమన్వయంతో వ్యవహరించాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కోరుతోంది. బాధితుల కుటుంబాలకు నిరంతర నైతిక, సంస్థాగత మద్దతు ఇవ్వాలని కూడా కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. బాధిత కుటుంబాలకు పరిహారం మాత్రమే కాకుండా..దీర్ఘకాలిక పునరావాసం, మానసిక మద్దతు కల్పించాలని డిమాండ్ చేసింది. భద్రత నిఘాలో తీవ్రమైన లోపాలకు కాలపరిమితితో కూడిన జవాబుదారీతనం ఉండాలని కూడా సీడబ్ల్యూసీ సూచించింది.

# పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల మధ్య,

## భారతదేశానికి అమెరికా భారీగా సైనిక సహాయం..!

పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తత మధ్య, భారతదేశం అమెరికా నుండి భారీగా సైనిక సహాయం పొందబోతోంది. భారతదేశానికి 131 మిలియన్ డాలర్ల విలువైన యుద్ధ పరికరాలు, లాజిస్టిక్స్ సరఫరా చేసే ప్రతిపాదనను అమెరికా డొనాల్డ్ ట్రంప్ సర్కార్ ఆమోదించింది. పెంటగాన్ కింద పనిచేస్తున్న డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ సైనిక సరఫరాకు అవసరమైన సర్టిఫికేట్ ఇచ్చిందని, ఈ విషయాన్ని కాంగ్రెస్‌కు తెలియజేసిందని అమెరికా విడుదల చేసిన ఒక ప్రకటన తెలిపింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఈ సమయంలో ఆయుధాల సరఫరాకు అమెరికా ఆమోదం లభించింది. నియంత్రణ రేఖ వద్ద రెండు వైపుల నుండి నిరంతర కాల్పులు జరుగుతున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఇంతలో, పాకిస్తాన్ ఎల్‌ఓసి దగ్గర పెద్ద ఎత్తున సైనిక విన్యాసాలు నిర్వహించింది. ఈ సమయంలో అమెరికా నుండి సైనిక హార్డ్‌వేర్ సరఫరాకు అనుమతి పొందడం హాట్‌టాపిక్‌గా మారింది. ఇండో-పసిఫిక్ మారిటైమ్ డొమైన్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ ఫ్రేమ్‌వర్క్ కింద భారతదేశం-అమెరికా సహకారంతో 'ఫారిన్ మిలిటరీ సేల్స్' మార్గం ద్వారా సరఫరాలను ప్రతిపాదించారు. 'ఇండో-పసిఫిక్ మారిటైమ్ డొమైన్ అవేర్‌నెస్ సంబంధిత పరికరాలను భారతదేశానికి 131 మిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో విదేశీ సైనిక అమ్మకానికి ఆమోదించాలని విదేశాంగ శాఖ నిర్ణయం తీసుకుంది' అని అమెరికా రిపోర్ట్ తెలిపింది. సి-విజన్ డాక్యుమెంటేషన్, లాజిస్టిక్స్ ఇతర సంబంధిత అంశాలతో పాటు, "సి-విజన్ సాఫ్ట్‌వేర్," "రిమోట్ సాఫ్ట్‌వేర్" కొనుగోలుకు భారతదేశం యాక్సెస్ కోరిందని ప్రకటనలో పేర్కొంది. ప్రతిపాదిత సామాగ్రిపై భారత అధికారుల నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. భారతదేశానికి సరఫరా చేసిన సైనిక పరికరాల అంచనా ధర 131 మిలియన్ డాలర్లు

# పాక్, బంగ్లాదేశ్, భారత్ మధ్య ఉద్రిక్తతలు...

మొదటి పేజి తరువాయి




దెబ్బతీసేలా కనిపిస్తున్నాయి. ఆగస్టులో జరగాల్సిన భారత్-బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సిరీస్, ఆ తర్వాత సెప్టెంబర్‌లో జరగాల్సిన ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌పై ప్రస్తుతం నీలినీడలు కమ్ముకున్నాయి.

### బంగ్లాదేశ్ పర్యటనపై సందేహాలు

షెడ్యూల్ ప్రకారం, భారత క్రికెట్ జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్‌లో పర్యటించి మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడాల్సి ఉంది. అయితే, బంగ్లాదేశ్‌కు చెందిన ఓ రిటైర్డ్ ఆర్మీ అధికారి ఇటీవలే చేసిన తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో ఈ పర్యటన జరుగుతుందా లేదా అనే దానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి సన్నిహితుడిగా భావించే రిటైర్డ్ మేజర్ జనరల్ ఏఎల్ఎం ఫజ్లుర్ రెహ్మాన్, భారత్ గనుక పాకిస్తాన్‌పై దాడి చేస్తే బంగ్లాదేశ్ భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలను ఆక్రమించుకోవాలని, ఈ విషయంలో చైనాతో కలిసి సంయుక్త సైనిక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ నేపథ్యంలో, "టీమిండియా బంగ్లాదేశ్ పర్యటన షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ, ఇంకా ఏదీ ఖరారు కాలేదు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా భారత్ బంగ్లాదేశ్‌లో పర్యటించకపోవడానికి బలమైన అవకాశాలున్నాయి" అని సంబంధిత పరిణామాలను గమనిస్తున్న వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో భారత్ ఈ పర్యటనను బహిష్కరించే అవకాశాలను కొట్టిపారేయలేమని, అయితే దీనిపై ఇంకా ఎటువంటి అధికారిక నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది.

### ఆసియా కప్ 2025 కూడా అనుమానమేనా?

కేవలం బంగ్లాదేశ్ పర్యటన మాత్రమే కాకుండా, 2025 ఆసియా కప్ టోర్నమెంట్ భవితవ్యం కూడా ప్రశ్నార్థకంగా మారింది. ఇటీవలే కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందిస్తోంది. ఈ క్రమంలో పొరుగు దేశాలతో, ముఖ్యంగా పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం సమీప భవిష్యత్తులో కష్టమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆసియా కప్ బంగ్లాదేశ్ సిరీస్ ముగిసిన వెంటనే సెప్టెంబర్‌లో జరగాల్సి ఉంది. టోర్నమెంట్ వేదికను ఇంకా ఖరారు చేయనప్పటికీ, తటస్థ వేదికలో నిర్వహించాలని భావిస్తున్నారు. అయితే, భారత్-పాకిస్తాన్ మధ్య మ్యాచ్‌లు జరగనిదే ఆసియా కప్‌కు అంత ప్రాధాన్యత ఉండదని, ప్రస్తుత పరిస్థితుల్లో ఆ రెండు జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగే అవకాశం లేనందున టోర్నమెంట్ వాయిదా పడే అవకాశాలున్నాయని సంబంధిత వర్గాలు అంచనా వేస్తున్నాయి. 2023 ఆసియా కప్‌ను పాకిస్తాన్, శ్రీలంక హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించగా, భారత్ తన మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే ఆడి ఛాంపియన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో ఈసారి కూడా అలాంటి పరిస్థితులు పునరావృతమయ్యే అవకాశం లేకపోలేదని, లేదా టోర్నమెంట్ పూర్తిగా వాయిదా పడే సూచనలు కనిపిస్తున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

# నమో దెబ్బకు.. పాకిస్తాన్ తోకముడవటం ఖాయం..

మొదటి పేజి తరువాయి



అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీ కొట్టే దెబ్బకు.. పాకిస్థాన్ తోకముడవటం ఖాయమని మంత్రి నారా లోకేష్ అన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునఃప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉగ్రవాద దాడిలో చనిపోయిన కుటుంబాలకు నివాళులర్పించారు. ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు దేశం మొత్తం అండగా ఉందన్నారు. పాకిస్తాన్ గీత దాటి, అమాయకులని చంపి చాలా పెద్ద తప్పు చేసిందన్నారు. ఒక్క పాకిస్తాన్ కాదు.. వంద పాకిస్తాన్‌లు వచ్చినా కూడా భారతదేశ నేలపై మొలిచిన గడ్డి కూడా పీకలేవని చెప్పారు. వంద పాకిస్తాన్‌లకు సమాధానం చెప్పగలిగే ఒక్క మిస్సైల్ మన దగ్గర ఉందని, ఆ మిస్సైల్ నరేంద్ర మోదీ అని కొనియాడారు. సింహం ముందర ఆటలు ఆడకూడదు.. ఆడితే మన సింహం నమో కొట్టే దెబ్బకు వరల్డ్ మ్యాప్‌లోనే పాకిస్తాన్ మిస్సింగ్ కావడం ఖాయమన్నారు. పాకిస్తాన్ ఆర్మీలో పని చేసే వారు కొంతమంది రాజీనామాలు చేశారని, మరికొంతమంది సెలవులో వెళ్లిపోయారని చెప్పారు. అది నరేంద్ర మోదీ పవర్ అంటూ కొనియాడారు. ప్రపంచం మొత్తం ప్రధాని మోదీకి మద్దతు ఇస్తోందన్నారు. కేంద్రం కులగణన చేయాలని నిర్ణయం తీసుకుందని.. ఇది నిర్ణయం కాదని, ఇది ఒక సంచలనమని మంత్రి నారా లోకేష్ అన్నారు. ప్రధాని మోదీకి ఆంధ్రప్రదేశ్ అన్నా... అమరావతి అన్నా ఎంతో ప్రేమ అని అన్నారు. అందుకే ప్రధాని ఢిల్లీలో ఎంతో బిజీగా ఉన్నా కూడా కార్యక్రమానికి హాజరయ్యారని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని 94 సీట్లతో ప్రజలు గెలిపించారని, అందుకే ప్రధాని మోదీ.. ఆంధ్రప్రదేశ్ కోరిన అన్ని కోరికలనూ తీరుస్తున్నారని చెప్పారు. ఇటీవలే విశాఖపట్నంలో రైల్వే జోన్, ఎన్‌టీపీసీ గ్రీన్ ప్రాజెక్ట్, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్‌కు నిధులు కేటాయించారని గుర్తు చేశారు. అలాగే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కూడా కాపాడారని తెలిపారు. ఇప్పుడు అమరావతికి వచ్చి నిధులే కాకుండా.. పనులు కూడా ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. వైసీపీ పాలనలో వ్యక్తిగత కక్షతో అమరావతిని చంపేయాలని చూశారని మంత్రి నారా లోకేష్ అన్నారు. వైసీపీ పాలనలో అమరావతిలో ఒక్క ఇటుక కూడా వేయలేదన్నారు. జై అమరావతి అన్నందుకు గతంలో బయట తిరగలేని పరిస్థితి ఉండేదని చెప్పారు. ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన అమరావతిని ఎవరూ ఆపలేరని తెలిపారు. ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమ కార్యక్రమాలు ఆపలేదని నారా లోకేష్ పేర్కొన్నారు.

# క్వాంటం వ్యాలీగా అమరావతి.. సర్కార్ కీలక ఒప్పందం

మొదటి పేజి తరువాయి

అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం కానుంది. దేశంలోనే తొలిసారి ఐబీఎం అతిపెద్ద క్వాంటమ్ కంప్యూటర్ 156 క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ కలిగిన 'క్వాంటం సిస్టం 2'ని అమరావతిలో నెలకొల్పనుంది.

### భవిష్యత్ పాలనకు పునాది: చంద్రబాబు

1990లలో దేశంలో ఐటీ విప్లవానికి ఆంధ్రప్రదేశ్ కీలకంగా నిలిచిందని, ఇప్పుడు దేశంలో క్వాంటం విప్లవానికి కూడా నాయకత్వం వహిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఎంవోయూ అనంతరం సీఎం మాట్లాడుతూ... ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీతో జరిగిన ఒప్పందం 'ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌కే కాదు, భారతదేశానికి కూడా చారిత్రాత్మకం' అని చెప్పుకొచ్చారు. 'క్వాంటం కంప్యూటింగ్' భవిష్యత్ పాలనకు, ఆవిష్కరణలకు పునాది అవుతుందన్నారు. సాంకేతికరంగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి కొత్త అవకాశాలు వస్తున్నాయని, అయితే వాటిని అందిపుచ్చుకోవడం ముఖ్యమని అన్నారు. భవిష్యత్ అవసరాలన్నీ క్వాంటం కంప్యూటింగ్‌పైనే ఆధారపడి ఉంటాయని అందుకే అమరావతిని క్వాంటం వ్యాలీ చేయాలనుకున్నట్లు వెల్లడించారు.



### గన్నవరం ఎయిర్‌పోర్టుకు మోదీ.. ఘన స్వాగతం


సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దాలని ఐబీఎం, టీసీఎస్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. హైటెక్ సిటీని 15 నెలల్లో నిర్మించిన అనుభవాన్ని గుర్తుచేస్తూ, క్వాంటమ్ వ్యాలీ తక్కువ సమయంలోనే నిర్మించవచ్చని తెలిపారు. ఇప్పటికే ఎల్ అండ్ టీకి స్థలాన్ని కేటాయించామని, మౌలిక వసతులను అత్యంత వేగంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. ఇందుకోసం రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఒక కమిటీ నిర్మాణం పురోగతిని పరిశీలిస్తే, మరొక కమిటీ వ్యవస్థ అభివృద్ధిపై దృష్టి సారిస్తాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి త్వరలోనే ఈ ప్రాజెక్టును సవివరంగా తెలియజేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.

### కీలక ఘట్టమన్న టెక్ దిగ్గజాలు

భారతదేశంలో ఐబీఎం క్వాంటం సిస్టం 2 స్థాపన, దేశ క్వాంటం ప్రయాణానికి కీలక మలుపు కానుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - టీసీఎస్‌తో కలిసి పని చేయడం వల్ల క్వాంటం అల్గోరిథం అభివృద్ధి వేగవంతం అవుతుందని ఐబీఎం క్వాంటం వైస్ ప్రెసిడెంట్ జే గాంబెట్టా అన్నారు. క్వాంటం, క్లాసికల్ సిస్టమ్‌లను కలిపిన హైబ్రిడ్ కంప్యూటింగ్ ద్వారా జీవశాస్త్రం, మెటీరియల్స్, క్రిప్టోగ్రఫీ వంటి రంగాల్లో విప్లవాత్మక ఫలితాలు సాధించవచ్చని.. ఇది ఒక కీలక ఘట్టమని టీసీఎస్ సీటీవో డాక్టర్ హారిక్ విన్ అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ అనేది రెండో క్వాంటం విప్లవమని, ఈవీ బ్యాటరీల నుంచి ఆర్థిక వ్యవస్థ వరకు దీని ఉపయోగాలు విస్తృతంగా ఉంటాయని ఐబీఎం వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రౌడర్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో టీసీఎస్ తొలిసారి రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు బీజం వేసిందని టీసీఎస్ ప్రతినిధులు వి. రాజన్న, సి.వి. శ్రీధర్ గుర్తు చేశారు. క్వాంటం వ్యాలీ ద్వారా పరిశోధన, అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని చెప్పారు.

# చివరకు కులగణన వైపే మొగ్గు

కులగణన ప్రతిపాదనపై గత కొన్నేళ్లుగా కారాలూ మిరియాలూ నూరుతూ వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎట్టకేలకు తన వైఖరి మార్చుకుంది. వచ్చే జనగణనతోపాటే కులగణన కూడా చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ బుధవారం నిర్ణయించటం దేశ చరిత్రలో ఒక కీలకమైన మలుపు. అయితే ఇప్పటికే అయిదేళ్లుగా వాయిదా పడుతూవస్తున్న జనగణన ఎప్పుడు ప్రారంభిస్తారన్న అంశంలో స్పష్టత లేదు. స్వాతంత్ర్యానంతరం అణగారిన కులాలు సైతం విద్యావకాశాలను అందుకోవటం, ఉన్నతోద్యోగాలు సాధించటం వంటి పరిణామాల కారణంగా ఆ వర్గాల్లో చైతన్యం పెరిగింది. జనాభా దామాషా ప్రాతిపదికన అవకాశాలు దక్కటం లేదన్న అసంతృప్తి ఎక్కువైంది. అందుకే కులగణన జరపాలన్న డిమాండ్ ముందుకొచ్చింది. దేశంలో దీన్ని మొట్టమొదట స్వాగతించిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 2021లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కులగణన జరపాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానంచేసి పంపింది. 2024 జనవరిలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వేగవంతంగా, శాస్త్రీయంగా కులగణన నిర్వహించారు. బిహార్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు సైతం కులగణన చేశాయి. అయితే బీజేపీ మొదటినుంచీ ఈ డిమాండును వ్యతిరేకించింది. 2021 జులై 20 నాడు పార్లమెంటులో సభ్యులు అడిగిన ప్రశ్నకు జవాబిచ్చిన ఆనాటి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ 'జనగణనలో ఎప్పటిలా ఎస్సీ, ఎస్టీ వర్గాల జనాభా లెక్కల సేకరణ మినహా ఇతర కులాల లెక్కింపు జరపరాదన్నది కేంద్రప్రభుత్వ విధానపరమైన నిర్ణయం' అని ప్రకటించారు. బయట ఎక్కడా నేరుగా కులగణనను వ్యతిరేకిస్తూ బీజేపీ నేతలు ప్రకటనలు చేయకపోయినా, సమాజాన్ని విచ్ఛిన్నం చేయటానికి కాంగ్రెస్ కులాన్ని ఉపయోగించుకుంటున్నదని విమర్శించేవారు. మొన్నటికి మొన్న పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు నావికాదళ లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్‌ను మతం ఏమిటో కనుక్కుని కాల్చిచంపటాన్ని ప్రస్తావించి 'వారడిగింది మతం... కులంకాదు' అని ఛత్తీస్‌గఢ్ బీజేపీ ట్వీట్ చేసింది. అయితే కులగణన చేయటమే సరైందని ఆరెస్సెస్ భావిస్తున్నదని రెండు నెలల క్రితం ఒక ఆంగ్లపత్రిక వెల్లడించినప్పటినుంచీ దీనిపై కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకోవచ్చన్న అంచనాలు మొదలయ్యాయి. జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా జరిగితే దేశంలో దాదాపు వందేళ్ల తర్వాత ఆ ప్రక్రియ మళ్లీ అమల్లోకొచ్చినట్టవుతుంది. ఆఖరుసారి వలస పాలకుల హయాంలో 1931లో కులాలవారీ జనాభా లెక్కేశారు. అప్పట్లో 4,147 కులాలున్నట్టు తేల్చారు. 1901లో ఈ సంఖ్య 1,646. తర్వాత 1941లో కూడా కొంతవరకూ జనాభా లెక్కల్లో కులాన్ని గణించారుగానీ రెండో ప్రపంచయుద్ధ కారణంగా మధ్యలోనే ఆగిపోయింది. స్వాతంత్ర్యానంతరం ఎస్సీ, ఎస్టీల వివరాలు మాత్రమే సేకరిస్తున్నారు. పీపుల్ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు 1992లో జరిపిన ఒక సర్వే ప్రకారం దేశంలో 4,635 కులాలున్నాయి. 2010లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కులగణన నిర్వహిస్తామని వాగ్దానం చేశారు. అనంతరం సాంఘికార్థిక సర్వేకింద 2011%-%12 మధ్య ఆ లెక్కలు తీశారు. కానీ ఆ డేటాను బయటపెట్టలేదు. ఇటీవల జనగణనపై కాంగ్రెస్ పట్టుబట్టడం మొదలైంది. మతంపై ప్రధానంగా కేంద్రీకరించే బీజేపీ ఇందుకు ససేమిరా సమ్మతించబోదని, అందువల్ల ఎన్నికల్లో కులగణన తనకు ప్రధాన ఆయుధంగా మారుతుందని ఆ పార్టీ భావించింది. కానీ బీజేపీ హఠాత్తుగా మనసు మార్చుకోవటంతో కాంగ్రెస్‌కు చెప్పుకోదగ్గ నినాదం లేకుండా పోయింది. అణగారిన కులాలు అడిగాయని కాదు... కులం ఒక వాస్తవం అయినప్పుడూ, సమాజంపై దాని ప్రభావం అమితంగా వున్నప్పుడూ ఎవరి సంఖ్య ఎంతో తేల్చటం ప్రభుత్వాల బాధ్యత. ఇన్నాళ్లూ దాన్ని విస్మరించారు. ఇందువల్ల రెండు



రకాల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సంక్షేమ ఫలాలు లక్షిత వర్గాలకు సరిగా చేరటం లేదు. ఇప్పటికీ విద్యాగంధం అంటని, ప్రభుత్వ పథకాల సంగతే తెలియని కులాలవారు గణనీయంగావున్నారు. ఫలితంగా బడ్జెట్‌లలో గర్వంగా ప్రకటించుకునే పథకాలు ఆచరణలో నిరుపయోగం అవుతున్నాయి. ఇక ఇంద్ర సాహ్ని కేసులో రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న సుప్రీంకోర్టు నిర్ణయం కోటా పెంపు ప్రయత్నాలకు అవరోధమవుతోంది. సమస్య వుందని ప్రభుత్వాలకు తెలిసినా, కొత్తగా తెరపైకొస్తున్న కులాలకు న్యాయం చేద్దామనుకున్నా అసాధ్యమవుతున్నది. అన్ని రంగాల్లోనూ ఆధిపత్య కులాల హవా కొనసాగుతోంది. సమయానుకూల నిర్ణయాలు తీసుకోవటంలో, గాలివాలుకు అనుగుణంగా దూసుకెళ్లటంలో బీజేపీ దరిదాపుల్లోకొచ్చే రాజకీయపక్షం మరొకటి లేదు. వాస్తవానికి గత లోక్‌సభ ఎన్నికల ముందూ... మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల సందర్భాల్లో కులగణనపై కేంద్రం నిర్ణయం ప్రకటిస్తుందని అందరూ భావించారు. అలాచేస్తే కాంగ్రెస్ డిమాండుకు తలొగ్గినట్టయ్యేది. పహల్‌గామ్ మారణకాండపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు మిన్నంటుతున్నవేళ కులగణన నిర్ణయం తీసుకోవటంతో అది తన ఘనతేనని కాంగ్రెస్ చెప్పుకునే పరిస్థితి లేకుండాపోయింది. పైగా కేంద్రంలో ఎక్కువకాలం అధికారంలోవున్నా కులగణన జోలికి పోకపోవటం... 2011%-%12లో ఆ పని చేసినా దాన్ని సామాజికార్థిక సర్వేగా చెప్పటం ఆ పార్టీకి పెద్ద మైనస్. బిహార్ ఎన్నికలు సమీపిస్తున్నవేళ తీసుకున్నా తాజా నిర్ణయం నిస్సందేహంగా బీజేపీకి ఉపకరిస్తుంది. అయితే దీని వెంబడి రాగల ఇతరేతర డిమాండ్లతో ఆ పార్టీ ఎలా వ్యవహరిస్తుందన్నది చూడాలి.

# సంపాదకీయం

## నారాయణబాబు కవిత్వ ఆల్కెమీ

"కవిత్వం ఒక ఆల్కెమీ, దాని రహస్యం కవికే తెలుసును" అని దేవరకొండ బాల గంగాధర తిలక్ ప్రకటిస్తూ ఓ నలుగురు కవుల పేర్లు ఇచ్చాడు. కానీ కవిత్వాన్ని ఆల్కెమీ (రసచర్య) చేయగల తెలుగుకవి శ్రీరంగం నారాయణబాబు మాత్రమే! తన కాలం నాటి భావకవులు రాత్రి ఆకాశాన్ని పూలతోటగాను, నక్షత్రాలను పూలుగాను వర్ణన చేశారు. నారాయణబాబు "నల్లని త్రాచుకోరలు/ తెల్లని మశూచి కుండలు/ గగనమ్మున చుక్కలు" అని రాయగలిగాడు. తానూ, శ్రీశ్రీ తొలినాళ్లలో భావకవిత్వాన్ని రాశామని, అనంతర కాలంలో దానిని తామే విసిరికొట్టామని నారాయణబాబు అన్నాడు. పురిపండా అన్నట్లు "తొలిదినాల్లో నారాయణబాబు అచ్చమైన భావకవి. కట్టుబడిలో, జుత్తులో, వేషంలో కూడా!" కవిత్వంపై నారాయణబాబు తన అభిప్రాయాన్ని ఇలా ప్రకటించాడు: "కవిత్వమంటే అతి మృదులమైనదీ, బహుసరళమైనదీ, మందుగుండులాంటిదీ. జాగ్రత్త! ఖబడ్దార్! సాంద్రతరమైన నిబిడమైన భాషావిపిన విటపీ వీథుల గంభీరత కాదుబీ గుబురులు గుబురులుగా గుమిగూడిన పాదపశ్యామల పత్రాళిలో అలముకొంటున్న నీరవ నీరంధ్ర భయదాంధకార జీమూతాళి!" 1930-%50 సంవత్సరాల నడుమ నారాయణబాబు రాసిన నలభై కవితల్ని ఆరుద్ర 1972లో 'రుధిరజ్యోతి' కవితా సంపుటిగా ముద్రించాడు. 47 ఏళ్ళ తరువాత 2019లో ఈ పుస్తకాన్ని విజయనగరం నుండి ఎన్. కె. బాబు పునర్ముద్రించాడు. 'కపాలమోక్షం' కవితలో శివుని తపస్సును ఉగ్రంగా, స్వభావసిద్ధంగా వర్ణిస్తాడు నారాయణబాబు. మునులూ, ప్రాణులూ శివుడిని తపస్సు వీడమని ప్రార్థిస్తారు. కళ్ళు తెరిచేసరికి చేతి లోని బ్రహ్మకపాలం నశించిపోతుంది. భిక్షాపాత్రగా కపాలం కావాలని "పటపట పళ్ళు కొరికినాడు" శివుడు. "తురకల గోరీలందున/ క్రైస్తవుల సమాధులందున/ హిందూ శ్మశానవాటుల/ కపాలములు వికవిక నవ్వినవి" అంటాడు. ఔను! మతం మానవులకే గాని, కపాలాలకు లేదు కదా! అదే సమయంలో భగత్ సింగ్‌ను ఉరితీస్తారు. "భారతవీరుని/ కపాల మొక్కటి/ కపర్ది చేతిని/ రివ్వున వాలింది" అని రాస్తాడు నారాయణబాబు, భగత్ సింగ్ పేరు చెప్పకుండానే! శివుని కంటి మంటకు చేతిలోని బ్రహ్మకపాలం నశిస్తే దాని స్థానంలో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ పుర్రె చేరిందట. దేశభక్తుని పుర్రె బ్రహ్మకపాలం కంటే గొప్పదని ధ్వనిస్తోంది కదూ! పౌరాణిక ఇతివృత్తాన్ని నేరుగా తీసుకొని, ఆధునిక సంఘటనకు ముడిపెట్టి గొప్ప ఫలితాన్ని సాధిస్తాడు. ఈ కవిత చదివిన రోణంకి అప్పలస్వామి "నారాయణబాబు కవనం మన్ను నుంచి మానవులను సృష్టిస్తుంది," అన్నాడు. "వెయ్యేళ్ళ తెలుగు కవితా భవనానికి నారాయణబాబు ఈ 'కపాలమోక్షం' ద్వారా ఒక ఆధునిక కవితా గవాక్షాన్ని ఆవిష్కరించాడు" అని విశ్లేషిస్తాడు సోమసుందర్. 'ఊరవతల' కవితలోని ఈ పంక్తులను చూడండి: "పోయిన ఆ యేటి నవ్వె/ పుక్కిట నెమరేసుకుంటు/ గండశిల నీడ లోన/ కనుమోడ్చెను/ గార్దభస్వామి" %-% ఇక్కడ కవి ఎండిన సెలయేరును వర్ణిస్తున్నాడు. కెరటాల పొంగును ఏటి నవ్వుగా ఉత్ప్రేక్షించాడు. ప్రస్తుతం ఏరు ఎండిపోయింది. ఆ పొంగును గాడిద తన నోటి నురుగుగా నది గతకాలపు ఉచ్ఛ స్థితిని నెమరు వేసుకుంటుందట. "బ్రహ్మజెముడు కంచె మధ్య/ పూర్ణిమ సంధ్యల్లోన/ గడియైనా ఉదయాద్రిని/ రుధిరజ్యోతై వెలిగే జాబిల్లి/ మృతశరీర ఆక్రమణ/ ఘటాకాశ అరుణారుణ/ రక్తసిక్త మోముతోడ.. గాజుకళ్ళ పురిటి పిల్ల!" తల్లిచే పారేయబడ్డ రక్తసిక్త పురిటిపిల్లను రుధిరజ్యోతై వెలిగే జాబిల్లిగా ఊహ చేయడం నారాయణబాబుకే తెలిసిన విద్య. "శ్రీశ్రీ కవిత ఛందస్సుల జలపాత వేగంతో ఉరకలిడి బాహ్యస్వరూపంతో పాఠకుణ్ణి లోగొంటే, నారాయణబాబు కవిత సెలయేటి మార్దవంతో పఠిత హృదయంలో చేరి అనంత భావజాలాన్ని ప్రేరేపుతుంది," అని సోమసుందర్ తీర్పునిస్తాడు. "రుధిర జ్యోతిర్/ జ్వలనా లలనా/ ప్రియుండ!/ విప్లవ ఋషిని/ విద్రోహ కవిని," అని రాస్తాడు నారాయణబాబు. రుధిరజ్యోతిర్జ్వలనాన్ని లలనతోను, ఋషిని విప్లవంతోనూ సంపర్కం చేయించి, కొత్తదైన రసాయన చర్యను కలిగిస్తాడు. పాఠకుల మనసుల్లో భావాన్ని గింగిర్లు కొట్టిస్తాడు. 'విద్రోహం' అనే పదం నజ్రుల్ ఇస్లాం ప్రభావంలో నారాయణబాబు రాశాడు. 1930ల్లో బంగ్లా మహాకవి నజ్రుల్ ఇస్లాం, హరీంద్రనాథ ఛటోపాధ్యాయల ప్రభావం దేశమంతటా ప్రసరించింది. "భారతీయ సంప్రదాయం ఇతని కవితలో చక్కగా జాలు వారుతూ ఉంటుందిబీ అధివాస్తవికత ఉందంటారే గాని నారాయణబాబు సర్రియలిస్టు కాదు. చివరికి 'మౌన శంఖం' అనే ఒక్క సర్రియలిస్టు కవిత రాశాడు. అంతే!" అని రోణంకి అప్పలస్వామి చెప్పిన మాటలు అక్షరసత్యాలు. ప్రాచీన సాహిత్యంలో శ్రీకృష్ణదేవరాయల వారి 'ఆముక్తమాల్యద' కావ్యం ఎలాంటిదో, ఆధునిక సాహిత్యంలో నారాయణ బాబు 'రుధిరజ్యోతి' అలాంటిది. "పలికితుత్ప్రేక్షోపమలు" అని కంఠోక్తిగా చెప్పుకున్న రాయలవారు ఉత్ప్రేక్షాలంకారాన్ని చాలాచోట్ల తన కావ్యంలో వాడుకున్నారు. నారాయణబాబు కూడ 'రుధిరజ్యోతి'లోని కవితల్ని గొప్ప ఊహాశాలిత్వంతో రాశారు. 'ఆముక్తమాల్యద' ఆసాంతం రసవంతంగా ఉంటుంది. మనుచరిత్ర వరూధినీ ప్రవరుల ఘట్టం తరువాత చప్పగా ఉంటుంది. శ్రీశ్రీ కవిత్వం పెద్దన మనుచరిత్ర లాంటిది. మహాప్రస్థానం, ప్రాసక్రీడలు వదిలేస్తే ఇతర రచనలేవీ అంతగా చదవాలనిపించవు. శ్రీరంగం నారాయణ బాబు, శ్రీశ్రీ తాతాసహోదరులు. వీరికి దగ్గరి బంధువు ఆరుద్ర. ముగ్గురూ సమకాలికులై, పొయ్యి పొక్కిళ్ళ లాంటి సాహిత్యమిత్రులు. 1906లో శ్రీమంతుల ఇంట జన్మించాడు నారాయణబాబు. వైవాహిక జీవితం సుఖమయం కాకపోగా, విదుషీమణి అయిన బాలవితంతువుతో ప్రేమలో పడ్డాడు. ప్రేమ పరిణయంగా మారకముందే ఆమె మరణించింది. "చూడలేని పాపిష్టి తుఫాను ఊడపీకె లతను/ మోడైపోయి మామిడి చెట్టు మొహము వేలవేసె" అని భగ్నహృదయంతో భావగీతాలను ఆలపించాడు.

# సుప్రీం తీర్పు- కొన్ని కీలక ప్రశ్నలు



తమిళనాడు గవర్నర్ వ్యవహార శైలి మీద కొద్దీ రోజుల కిందట సుప్రీం కోర్టు ఒక నిర్దిష్టమైన తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. రాజ్యాంగంలో ఉన్న సందిగ్ధతకు తెరదించిన తీర్పు ఇది. అందుకే ఇది విశిష్టమైనదంటున్నారు అందరూ. ఈ తీర్పు మీద దుమారం రేగిన సంగతి తెలిసిందే. ఈ దుమారం రేపింది ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్. ఉప రాష్ట్రపతి రాజ్యాంగబద్ధమైన పదవి. అంటే అది క్రియాశీల రాజకీయాలకు అతీతమైనది. రాజ్యాంగ బద్ధమైన పదవులలో ఉన్నవారు ఇలా కోర్టుల మీద విరుచుకు పడటం దురదృష్టకర పరిణామం. అయితే ఇది మొదటిసారి కాదు. గతంలో పీఏ సంగ్మా లోక్‌సభ స్పీకర్‌గా ఉన్నప్పుడు న్యాయ క్రియాశీలత మీద విరుచుకుపడ్డారు. అనవసరమైన విషయాల మీద మాట్లాడటం వల్ల ఏమైనా ఇబ్బంది వస్తే వీరు చేపట్టిన రాజ్యాంగ బద్ధమైన పదవులు కాపాడుతాయని నమ్మకం. పెద్దలు లోపాయకారిగా వీరి చేత మాట్లాడించటం మరొక కారణం. అయితే, రాజకీయ పదవుల్లో ఉన్న ఎంపీల వంటివారు కూడా అడ్డూఅదుపు లేకుండా న్యాయ వ్యవస్థ మీద దూకుడుగా మాట్లాడటం సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో మనం మొదటిసారి చూస్తున్నాం. బీజేపీకి చెందిన నిషికాంత్ దుబే తీరు ఇందుకు నిదర్శనం. దుబే వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదని బీజేపీ ప్రకటించినప్పటికీ, అది నమ్మశక్యంగా లేదు. గతంలో అప్పటి తెలంగాణ గవర్నర్ తమిళిసై వ్యవహారశైలి మీద కూడా కేసీఆర్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లిందిబీ శాసనసభ రూపొందించిన బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా కూర్చున్న విషయం మీద. ఇప్పుడు తమిళనాడు గవర్నర్ చేసిన తప్పే అప్పటి తెలంగాణ గవర్నర్ తమిళిసై కూడా చేశారు. ఆ విషయాన్ని మనం ఈ వేదికలో చర్చించుకున్న సంగతి 'నమస్తే తెలంగాణ' పాఠకులకు గుర్తుండే ఉంటుంది. అప్పుడు కోర్టు తగిన రీతిలో స్పందించలేదు. ఇప్పుడైనా స్పందించినందుకు న్యాయవ్యవస్థను అభినందించాలి. అయితే, ఎందుకోగానీ తమిళనాడు గవర్నర్‌ను కోర్టు అభిశంసించటానికి వెనుకాడింది. ఆయన స్టాలిన్ ప్రభుత్వంతో చేస్తున్న పోరాటాన్ని చూసీ చూడనట్టు ఊరుకుంది కానీ, గవర్నర్ దురుద్దేశాన్ని కోర్టు ఎండగట్టలేకపోయింది. కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయపార్టీకి ప్రతికూల పార్టీలు రాష్ట్రాల్లో నడుపుతున్న ప్రభుత్వాలకు గవర్నర్ ద్వారా ఇబ్బంది కలిగించటం ఈ నాటిది కాదు. కాంగ్రెస్ పార్టీ దీనికి తెరలేపింది. బీజేపీ ఈ చోద్యాన్ని ఒక కళగా మార్చింది. తెలంగాణ, కేరళ, తమిళనాడుల్లో జరుగుతున్నది మనం చూస్తున్నాం కదా. ఎవరిని గవర్నర్‌గా నియమించాలనే దానిమీద స్పష్టత లేకపోవటం ఒక బలమైన కారణం ఈ చోద్యానికి. గవర్నర్ వ్యవస్థను సంస్కరించటానికి ఏ పార్టీ ముందుకురావటం లేదు. ఈ వ్యవస్థతో ఇబ్బందులు పడిన తెలుగుదేశంతో సహా! మన రాజ్యాంగంలో కొన్ని సందిగ్ధమైన మాటలున్న సంగతి వాస్తవం. ఉదాహరణకు వీలైనంత త్వరగా, సరైన రీతిలో లాంటివి. గవర్నర్ విషయంలో ఈ సందిగ్ధ పదాలు బాగా ప్రస్ఫుటంగా కనపడుతాయి. రాజ్యాంగంలోని 200 అధికరణం ప్రకారం శాసనసభ ఒక బిల్లును రూపొందించిన తర్వాత ఆ బిల్లును గవర్నర్ ఆమోదం కోసం పంపాలి. తన వద్దకు వచ్చిన బిల్లు మీద గవర్నర్ మూడు విధాలుగా స్పందించవచ్చు. ఒకటి ఆమోదాన్ని తెలపటం, రెండు ఆమోదించటం లేదని తెలపటం, మూడు రాష్ట్రపతి పరిశీలనకు పంపుతానని తెలపటం, ఆమోదం తెలుపని పక్షంలో బిల్లును శాసన సభకు 'వీలైనంత త్వరగా వెనక్కి పంపాలి తనకున్న అనుమానాలు, సందేహాలను తెలుపుతూ. 'వీలైనంత త్వరగా' అంటే ఎప్పుడు? కొందరు మూడు నెలలు తీసుకోవచ్చు, కొందరు మూడేండ్లు తీసుకోవచ్చు. ఇక్కడ రాజ్యాంగం స్పష్టంగా చెప్పలేదు. ఇది మన రాజ్యాంగంలోని బలహీనత. మన రాజ్యాంగ నిర్మాతలు భావితరాల రాజకీయం ఏ రూపం దాల్చుతుందో ఆలోచించలేకపోయారు. రాజ్యాంగ నిర్మాతల్లో ఎక్కువమంది దేశభక్తి, దృఢచిత్తం మూర్తీభవించిన స్వాతంత్ర్య సమరయోధులు. కుటిల రాజకీయాలను వారు ఊహించలేకపోయారు. ఏ దేశ రాజ్యాంగమైనా ఒక ప్రాథమిక చట్టం. రాజ్యవ్యవస్థ ఏ విధంగా సాగాలనే దాని మీద కొన్ని విశాలమైన సూత్రాలను పొందుపరుచుతుందేకానీ, రోజువారీ వ్యవహారాలు ఎలా నడపాలనేది ఏ రాజ్యాంగమూ చెప్పదు. అది ప్రభుత్వాన్ని నడిపేవారు నిర్ణయించవలసిన పని. రాజ్యాంగ నిర్మాతల ఉన్నత ఆలోచనే ఇప్పుడు ఏకు మేకై కూర్చున్నది. నేటి రాజకీయ నేతలు చట్టాన్ని చాలా సంకుచిత కోణంలో, మరీ ముఖ్యంగా రాజకీయంగా ప్రయోజనం లభించే కోణంలో చూస్తున్నారు. అది గవర్నర్లు కానివ్వండి, శాసనసభ స్పీకరు కానివ్వండి. ఉపరాష్ట్రపతి కూడా ఈ కోవలోకి రావటం దురదృష్టం.సుప్రీంకోర్టు 2025, ఏప్రిల్ 8వ తేదీ తీర్పులో ఈ సందిగ్ధానికి తెరదించే ప్రయత్నం చేసింది. శాసనసభ ఆమోదించిన బిల్లులకు గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపే విషయంలో నిర్ణయం తీసుకోవటానికి కాలపరిమితి విధించింది. ఇష్టం వచ్చినంత సేపు బిల్లు మీద కూర్చోవటం కాదు, ఏ విషయమైనా నిర్దిష్ట కాలంలో నిర్ణయించాలని చెప్పింది సుప్రీంకోర్టు. రాజకీయ ప్రయోజనాల కోసం గవర్నర్, రాష్ట్రపతి కాలయాపన చేసే పనికి స్వస్తి పలికింది కోర్టు. ఇది శాసన సభాపతికి కూడా అన్వయిస్తుందనటంలో ఎటువంటి సందేహం అవసరం లేదు. గవర్నర్ కన్నా పై స్థానంలో లేదు కదా స్పీకర్ పదవి. నిర్ణయం తీసుకోవటంలో గవర్నర్‌కు, రాష్ట్రపతికి కాలపరిమితి ఉన్నప్పుడు, స్పీకర్లకు కూడా సహజంగానే కాలపరిమితి ఉంటుంది కదా! మరి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎందుకు దుమారం లేపారు ఈ విషయం మీద? అది ఆయనకు సంబంధించిన విషయం కాదు. ఒకవేళ గవర్నరు లేక రాష్ట్రపతి స్పందించినా అర్థం చేసుకోవచ్చు. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి నిశ్శబ్దంగా ఉన్నాడు. రాష్ట్రపతి భవనం కూడా నిశ్శబ్దంగానే ఉన్నది. మరి ఈ ధన్‌ఖఢ్ గారికి వచ్చిన సమస్య ఏమిటి? ఆయన ఎందుకు ఢమరుకం మోగించారు? రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, రాజకీయం చెయ్యవద్దు అని కోర్టు చెప్పటాన్ని రాజకీయ నేతలు సహించలేకపోతున్నారు. వారు నేరుగా బయటపడలేక, బయటపడితే అది మరో దుమారానికి దారితీస్తుంది. కాబట్టి, మరొకరి భుజం మీద తుపాకీ పెట్టి పేల్చటం లాంటిది ఇది. కర్ర విరగకూడదు, పాము చావ కూడదు! కానీ, కొడుతూనే ఉండాలి. మరి వీరు ఎందుకు తమ బాజాలను అరువు ఇస్తున్నారు. భవిష్యత్తు రాజకీయ ప్రయోజనం కోసం. ఏం సందేహం లేదు! జగదీప్ ధన్‌ఖఢ్ గనుక కోర్టులు కూడా కేసులు పరిష్కరించటంలో కాలయాపన చేస్తున్నవి కదా, మరి కేసులు పరిష్కరించే విషయంలో కాలపరిమితి ఎందుకు విధించటం లేదని అడిగినట్లయితే గొప్ప హీరో అయ్యేవాడు. కానీ, తనది కాని పనిని నెత్తిన వేసుకొని అభాసు పాలయ్యాడు. మరి అన్ని హద్దులూ దాటి కోర్టును దూషించిన నిషికాంత్ దుబే పరిస్థితి ఏమిటి? కోర్టు తీర్పులు అరాచకానికి దారితీస్తాయన్నాడు, కోర్టు మత విద్వేషాలను రెచ్చగొడుతుందన్నాడు. మరి ఆయన మీద ఏం చర్యలుండవా? అదే సామాన్య మనిషి అంటే కంటెంప్ట్ కింద కోర్టు కటకటాల వెనక్కి నెట్టదా? ఎంపీకి ఒక నిబంధన? ఎంపీని ఎన్నుకునే వారికి మరొక నిబంధనా? ఇదేనా చట్టం అందరికీ సమానం అంటే? దుబేని కోర్టు ఎందుకు ఉపేక్షిస్తుంది? ఇక తమిళనాడు గవర్నర్ విషయానికి వస్తే కోర్టు ఆయన్ని అభిశంసించక పోయినా తప్పుపట్టిన విషయం అందరికీ తెలుసు ఒక్క ఆయనకు తప్ప. ఆయన వ్యవహారశైలి 'మాల ఫైడ్' అని అనకపోయినా 'బోనఫైడ్' కాదూ అని కోర్టు స్పష్టంగా చెప్పింది. అయినా ఆయన పదవి నుంచి వైదొలగలేదు. కేంద్రంలో బీజేపీ పెద్దలు కూడా ఆయన్ని వైదొలగమని చెప్పలేదు. కనీసం రాష్ట్రపతి అన్నా ఆయన్ని పదవినుంచి తప్పుకోమని చెప్పాలి కదా! అదీ లేదు. ఈ పరిస్థితిలో సామాన్య మనిషికి రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారి పట్ల ఏం గౌరవం ఉంటుంది? రాజ్యాంగం పట్ల కూడా గౌరవం సన్నగిల్లే ప్రమాదం ఉన్నది కదా!


# పదునైన వ్యూహంతో...



ప్రతీకారం దిశగా ఒక్కో అడుగే పడుతోంది. పహల్గాం సమీపంలో వారం రోజుల క్రితం 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదుల వేటకు రంగం సిద్ధమవుతోంది. దాడి ఎప్పుడు ఎక్కడ ఏ విధంగా జరగాలో నిర్ణయం తీసుకునే స్వేచ్ఛను త్రివిధ దళాధిపతులకు ఇస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మంగళవారం తీసుకున్న నిర్ణయం అసాధారణమైనది. దాంతోపాటు జాతీయ భద్రతా సలహా బోర్డు(ఎన్ఎస్ఏబీ)ను బుధవారం పునర్వ్యవస్థీకరించటం కూడా కీలక పరిణామం. 'రా' మాజీ చీఫ్ అలోక్ జోషి సారథ్యంలో ఏర్పాటైన ఈ బోర్డు జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్‌కు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేస్తుందంటు న్నారు. పదునైన వ్యూహం, పక్కా ప్రణాళిక, మెరికల్లాంటి దళాలను కీలక ప్రాంతాల్లో మోహరించటం వగైరాలన్నీ ఇలాంటి సమయాల్లో అత్యంత అవసరం. ఇప్పటికే పహల్గాం మారణకాండను తక్కువ చేసి చూపటానికి పాకిస్తాన్ చేయాల్సిందంతా చేస్తోంది. దాదాపు 45 యేళ్లుగా దాని వ్యూహం ఇదే. ఒకపక్క ఎల్‌ఓసీలో వరసగా కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ, సరిహద్దుల్లో నిఘా రాడార్లు, యుద్ధ సామగ్రి తరలిస్తూ మరోపక్క అమెరికా తదితర దేశాలముందు తన అమాయ కత్వాన్ని చాటుకోవటానికి ప్రయత్నిస్తోంది. మారణకాండ గురించి 'నమ్మదగ్గ సమాచారం' ఇస్తే చర్యలు తీసుకుంటామని చెప్పటం ఇప్పటి షెహబాజ్ సర్కార్‌కి మాత్రమే కాదు... కుట్రపూరితంగానో, ఎన్నికల మాటున సైన్యం ప్రాపకంతోనో అధికారాన్ని చేజిక్కించుకుంటూ వస్తున్న పాక్ అధినేతలందరికీ అలవాటైన విద్య. దీనికి ఎక్కడో అక్కడ అడ్డుకట్ట పడటం తప్పనిసరి. అందుకే ప్రభుత్వ తాజా నిర్ణయం అన్నివిధాలా ఆహ్వానించదగ్గది. మన సహనాన్ని చేతగానితనంగా, మన సుహృద్భావాన్ని అశక్తతగా భావించటం పాకిస్తాన్‌కు అలవాటైంది. మొన్న జరిగిన మారణకాండ అనంతరం దేశవ్యాప్తంగా ప్రజలందరూ ప్రతీకారేచ్ఛతో రగులుతున్నారు. కేవలం దాన్ని సంతృప్తిపరచటమే అంతిమ లక్ష్యం కారాదు. తాజా దాడిలో పాకి స్తాన్ సైన్యంలో పారా కమాండోగా పనిచేసిన హాషీం మూసా అనే ఉగ్రవాది పాల్గొనటాన్నిబట్టి చూస్తే ఐఎస్ఐ పాత్రవుందని అర్థమవుతోంది. ఇలాంటివి నివారించాలంటే సరిహద్దుల్లో పటిష్టమైన నిఘావుండాలి. దాంతోపాటు వేర్వేరు సమయాల్లో జరిగిన దాడుల స్వభావాన్ని అధ్యయనం చేయాలి. నిరుడు అక్టోబర్‌లో మధ్య కశ్మీర్‌లో ఏడుగురు కార్మికులను పొట్టనబెట్టుకున్నది మొదలు మొన్నటి పహల్గాం మారణకాండ వరకూ జరిగిన నాలుగు ఉదంతాల్లో కీలకపాత్ర పోషించింది మూసాయే అంటున్నారు. అదే నిజమైతే మన నిఘా వ్యవస్థ సక్రమంగా లేదని భావించాలి. మొన్న విపక్షాలతో జరిగిన సమావేశంలో కూడా కేంద్ర ప్రభుత్వం నిఘా వైఫల్యం ఉన్నదని అంగీకరించింది. కనుక పాకిస్తాన్ ప్రాపకంతో చెలరేగుతున్న ఉగ్రవాదులను గురిచూసి కొట్టటానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్టే మన నిఘా వ్యవస్థను కూడా మరింత పటిష్టం చేయాలి. జవాబుదారీ తనాన్ని నిర్ధారించాలి. ఉగ్రవాదులు మన లోటుపాట్లేమున్నాయో చూసుకునే దాడులకు దిగుతారు. ఆ పని మన నిఘా వర్గాలు చేయగలిగితే ఉగ్రవాదుల్ని నిరోధించటంతోపాటు వారిని చాకచక్యంగా పట్టి బంధించటానికి కూడా వీలవుతుంది. అప్రమత్తత లోపించటంవల్ల నిరాయుధ పౌరుల ప్రాణాలు మాత్రమేకాదు... స్థానికుల జీవిక కూడా దెబ్బతింటుంది. తాజాగా ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో కశ్మీర్‌లోని 50కి పైగా పర్యాటక స్థలాలను మూసివేసినట్టు అధికారులు ప్రకటిస్తున్నారు. అంటే కొన్ని వేల కుటుంబాల ఉపాధి దెబ్బతింటుంది. మున్ముందు తెరిచినా అటువైపు వెళ్లేందుకు పర్యాటకులు జంకుతారు గనుక ఆ రంగం కోలుకోవటానికి చాలా సమయం పడుతుంది. అన్నిటికన్నా మన నేతలు మాటలూ, చేతలూ అదుపులో పెట్టుకోవటం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరం. రెండు పక్షాలు పరస్పరం తలపడుతున్నప్పుడు ఎవరి బలం ఎక్కువన్న దాన్నిబట్టి ఫలితం ఆధారపడి వుండదు. ఎవరు కలిసికట్టుగా ఉన్నారో, ఎవరు మెరుగైన వ్యూహం పన్ను తున్నారో, ఎవరి ఎత్తుగడలు సరైనవో వారినే విజయం వరిస్తుంది. జరిగిన భద్రతాలోపాలకు బాధ్యులెవరో నిర్ణయించాలని అనటం, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరటం వరకూ ఎవరికీ అభ్యంతరం ఉండదు. నిర్మాణాత్మకమైన విమర్శలూ ఆహ్వానించదగ్గవే. కానీ ప్రధాని చిత్రాన్ని ఒక పార్టీ తప్పుడుగా చిత్రిస్తే, మరొకరు దానికి జవాబుగా విపక్షనేత వెన్నుపోటుకు సిద్ధంగా వున్నట్టు మరో చిత్రాన్ని సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాంగ్రెస్ నేతల్ని పాకిస్తాన్ పొమ్మంటూ ఉచిత సలహా ఇచ్చారు. 26 మంది అమాయకుల ఉసురు తీసిన ఉగ్రవాదులను ఏరిపారేయటానికి ఏం చేయాలన్న అంశంలో మన భద్రతా వ్యవస్థ తలమునకలై వుంది. ఈ పరిస్థితుల్లో ఐక్యతను చాటి ఆదర్శంగా వుండాల్సిన నాయకులు దిగజారుడు పోస్టులతో అధ్వాన్నంగా ప్రవర్తిస్తున్నారు. ఇదంతా దేశభక్తి అనే భ్రమలో వీరు కాలక్షేపం చేస్తున్నారు. వీరిని చూసి అనుచరగణాలు మరింత రెచ్చిపోతున్నాయి. మతం పేరిట, ప్రాంతం పేరిట విద్వేషాలు రెచ్చగొడుతున్నాయి. ఫలితంగా వేర్వేరు ప్రాంతాల్లోని కశ్మీరీ చిరువ్యాపారుల పైనా, విద్యార్థుల పైనా దాడులు జరుగుతున్నాయి. ఇదంతా మనపై మనమే యుద్ధం చేసుకోవటం. శత్రువుపై సమష్టిగా పోరాడాల్సిన సమయంలో బాధ్యత మరిచి అంతర్గత కలహాలకు దారితీసేలా ప్రవర్తించటం, పైస్థాయి నేతల ప్రాపకానికి వెంపర్లాడటం అత్యంత హీనం. పాపం. సక్రమంగా మాట్లాడటంరాని నేతలు కొన్నాళ్లయినా నోరుమూసుకోవటం ఉత్తమం.

# ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందో తెలుసా?

ప్లాస్టిక్ ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందనేది కాదనలేని సత్యం. అయినప్పటికీ మనం నిత్య జీవితంలో దాని వాడకాన్ని తగ్గించలేకపోతున్నాం. మనం ఆహార వినియోగం, నిల్వ నుంచి ప్రతి దశలో ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నాం. అంతేకాదు మనం ప్లాస్టిక్ వాడిన తర్వాత ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నాం కూడా. అయితే మన చుట్టూ ఉన్న జంతువులు తెలియకుండానే ఈ కవర్లను తిని ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇందులో ఆవుల సంఖ్య అత్యధికం. ఇది ఇప్పటి సమస్య కాదు.. ఈ సమస్య చాలా సంవత్సరాలుగా ఆవుల పాలిట శాపంగా మారింది. ఆవులు ప్లాస్టిక్ తినడం మంచిది కాదని అందరికీ తెలుసు. కానీ వాటిని ఎలా నిరోధించాలో? ఆవులకు ఎలాంటి ప్రమాదాన్ని కలిగిస్తుందో? చాలా మందికి అవగాహన లేకపోవడం దురదృష్టకరం. ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందో ఇక్కడ తెలుసుకుందాం.. నేటికీ ప్లాస్టిక్ అనేక పశువుల మరణాలకు కారణమవుతోంది. మేత మేసే సమయంలో ఆవులు రోడ్లపై పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తినే ధోరణి పెరుగుతోంది. ప్లాస్టిక్ తినడం వల్ల చనిపోయిన జంతువుల కళేబరాలను కాకులు, గద్దలు కూడా



ముట్టుకోవు. అంతేకాకుండా ఆవులను ప్లాస్టిక్ తినవద్దని మనం చెప్పలేం. వాటికి మానవ భాష అర్థంకాదు. అయితే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా మనం ఈ సమస్యను నివారించవచ్చు. మనం వీలైనంత వరకు ప్లాస్టిక్‌లోని ఆహారాన్ని తినాలి. జంతువులకు ఆహారంగా వాటిని పారవేయడం మానేయాలి. అప్పుడే ఇలాంటి సమస్యలు తీవ్రతరం కాకుండా నిరోధించవచ్చు.

### ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందంటే..?

కడుపులో ప్లాస్టిక్‌లు జీర్ణం కావు. దీనివల్ల పశువులు చనిపోతాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు తినడం వల్ల చనిపోయే జంతువులలో, ఆవుల సంఖ్య మరింత ఎక్కువ. ఆవుల దవడల నిర్మాణం వాటికి ఏమి తింటున్నాయో తెలియదని విధంగా ఉంటుంది. అవి ఆహారాన్ని నమిలినప్పటికీ, వాటి పెదవులు వ్యర్థాలను గుర్తించేంత సున్నితంగా ఉండవు. దీని కారణంగా ఆవులు ప్లాస్టిక్‌ను తింటున్న విషయాన్ని అవి గ్రహించలేవు. పైగా వాటికి వాంతులు చేసుకోవడం రాదు. దీంతో ఆవుల కడుపులో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి ఇతర ఆహారాన్ని తినడానికి వీలు లేకుండా ఉంటుంది. ప్లాస్టిక్ మాత్రమే కాదు చనిపోయిన ఆవుల కడుపులో పదునైన ఇనుప ముక్కలు, మేకులు కూడా కనిపిస్తాయి. ఇటువంటి లోహ వ్యర్థాలు ఆవుల కడుపు, ప్రేగులలోకి ప్రవేశించి వాటి ప్రాణాలను హరిస్తున్నాయి. గమనిక: ఈ కంటెంట్ సాధారణ సమాచారం మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

## కర్రీగుట్టల దాడిని,కగార్
# ఆపరేషన్ను ఉపసంహరించుకోవాలి.



ఆదోని :: స్థానిక ఆదోనిలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ, ప్రజా సంఘాలు నిరసన తెలుపుతూ కర్రిగుట్టల దాడిని రద్దుచేసి, కగార్ ఆపరేషన్ ఉపసంహరించుకోవాలని సబ్ కలెక్టర్ ఇన్చార్జ్ సార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,ఆదోని అభివృద్ధి వేదిక కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ అటవీ ఖనిజ సంపదలు ప్రకృతి వనరుల్ని కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంతో మోడీ ప్రభుత్వం తలపెట్టిన ఆపరేషన్ కగార్ మధ్య భారతాన్ని నెత్తుటి మడుగుగా మార్చుతోంది. బూటకపు ఎన్కౌంటర్ల దశను దాటి ఆదివాసులను నగ్నంగా ఊచకోత కోసే స్థాయికి చేరింది. అందులో పరాకాష్ట దశగా కర్రెగుట్ట ఆపరేషన్ బరితెగించింది. రెండు రాష్ట్రాల సరిహద్దుల్లోని విశాలమైన కర్రెగుట్టల ప్రాంతాన్ని వేలాది కేంద్ర ప్రభుత్వ సాయుధ బలగాలతో చుట్టుముట్టింది. పాత్రికేయులతో సహా ఎవరిని రానివ్వకుండా ఇనుప తెరవేసింది. బయట ప్రపంచంతో సంబంధాలు తెంచి వేసి ఆ ప్రాంతంలో అనాదిగా నివసిస్తున్న ఆదివాసుల అనిచివేతలో మునిగింది. ఆదివాసులకు అండగా నిలబడ్డ మావోయిస్టుల ఏరవేత పేరిట సాగిస్తున్న ఈ ఫాసిస్టు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే కర్రెగుట చుట్టివేత ప్రక్రియను ఉపసంహరించుకోవాలని ఆపరేషన్ కగర్ను రద్దు చేసుకోవాలని చర్చలకు సిద్ధపడ్డ మావోయిస్టు పార్టీతో చర్చ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఒకవైపు కాశ్మీర్లో హిందూ, మత భక్తులకు అవసరమైన రక్షణ కల్పించడంలో మోడీ ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందన్నారు. మరోవైపు అవసరం లేకుండా అడుగులకు కగారు పేరిట లక్షల సైనిక బలగాలను కారణం లేకుండా కర్రెగుట్ట చుట్టువేత కోసం వేలాది సైనిక బలగాలను దింపడం చాలా దుర్మార్గమైన విషయం అన్నారు. ఈ ద్వంద వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి వెంకప్ప, పిఓడబ్ల్యు మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మణి, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు అఖండ, ఐఎఫ్టియు నాయకులు కుమార్, నారాయణ, పి డి ఎస్ యు నాయకులు మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ దగ్గర రోడ్డు మార్గంలో
# భారీ గేట్లు ఏర్పాటు చేయాలి.



ఆదోని : ధనాపురం గ్రామంలో హై స్కూల్ దగ్గర రోడ్డు మార్గంలో భారీ గేట్లు ఏర్పాటు చేయాలని, సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిద దీప్తి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది వినతి పత్రాన్ని ఉద్దేశించి డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనపురం ఉదయ్ మాట్లాడుతూ...... ధనాపురం గ్రామంలో హై స్కూల్ పాఠశాలకు వందల మంది విద్యార్థులు చదువుకోడానికి వస్తున్నారు... కానీ అక్కడ భారీ గేట్లు లేనందువల్ల వాహనాలు అతివేగంగా రావడం వల్ల విద్యార్థులు స్కూలుకు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది... కావున పాఠశాల ఓపెన్ అయ్యేసరికి అక్కడ భారీ గేట్లు ఏర్పాటు చేయాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ కి తెలియజేస్తూ వారు మాట్లాడడం జరిగింది ... వారు స్పందిస్తూ తక్షణమే ధనాపురం గ్రామానికి సంబంధించిన ఎస్సై కి చెప్పి తక్షణమే ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.....

## కార్యకర్తల కుటుంబాలకు
## అండగా ఉంటాం. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి .
(కార్యకర్తల సంక్షేమం, భద్రతే తెలుగుదేశం పార్టీ ధ్యేయం).




ఆత్మకూరు మే 02. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంఇటీవల ప్రమాదవశాత్తు ఆత్మకూరు మండలం శ్రీపతిరావుపేట గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త వేల్పుల సుమిత్ర రోడ్డు ప్రమాదంలో మృతి. టిడిపి అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు , జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చొరవతో రూ.5 లక్షల ప్రమాద బీమా మంజూరు. నేడు కుటుంబ సభ్యులను పరామర్శించి, భీమా సొమ్మును అందజేసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి .

## శ్రమజీవుల స్వేదమే దేశానికి నిజమైన సంపద.



ఆత్మకూరు : ఆత్మకూరు :మే డే ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఒకే గొంతుకతో తమ హక్కుల కోసం పోరాడే వేదిక ఇదే అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నరసింహ నాయక్, జిల్లా నాయకులు ఏ. రణధీర్ లు అన్నారు. శుక్రవారం 139 వ మేడే ను పురస్కరించుకొని మండలంలోని నల్లకాలువ గ్రామం నందు సిపిఎం పార్టీ జెండాను గ్రామ సీనియర్ నాయకులు రాముడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1886లో అమెరికాలోని చికాగోలో జరిగిన హే మార్కెట్ సంఘటనను గుర్తు చేస్తుందన్నారు. ఇక్కడ కార్మికులు 8 గంటల పని కోసం, కార్మిక హక్కుల కోసం, సరైన వేతనం, మెరుగైన పని పరిస్థితులు, సామాజిక న్యాయం కోసం పోరాడినట్లు తెలిపారు. మే డే అనేది కేవలం సెలవు రోజు మాత్రమే కాదని, కార్మికుల సామాజిక, ఆర్థిక హక్కుల కోసం నిరంతరం కృషి చేయడానికి ఒక పిలుపు అన్నారు. చాలీ చాలని జీతంతో జీవనం గడుపుతున్నామని సొంత ఇంటి కల నెరవేర్చాలంటూ ఇల్లు లేని ప్రతి కార్మికునికి ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు చందా వారి వెంకటేశ్వర్లు, డి.రామ్ నాయక్, వీరన్న, గ్రామంలోని హమాలీ కార్మికులు రామ్ నాయక్, ఎల్లయ్య వినోద్, సూరిబాబు, శ్రీనివాస నాయక్, తరుణ్, చంద్రకాంత్, బజారయ్యా తదితరులు పాల్గొన్నారు.

## విత్తన, ఎరువులు, పురుగు
## మందుల దుకాణ యజమానుల సమావేశం .



ఆత్మకూరు మండలంలోని విత్తన, ఎరువులు, పురుగు మందుల డీలర్లకు స్థానిక ఎంపీడీఓ సమావేశ హాలు నందు మండలం వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఆత్మకూరు డి. ఆంజనేయ గారు శుక్రవారం సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా యజమానులను ఉద్దేశించి సరైన రికార్డులు, స్టాక్ రిజిస్టర్, బిల్లుల నిర్వహణ గురించి వివరించడం జరిగింది. విత్తన దుకాణదారులు విత్తనాలు వచ్చిన వెంటనే ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని తెలియజేసారు. అనుమతులు వున్న విత్తనాలు మాత్రమే విక్రాయించాలని, ప్రతి రైతు విత్తనాలు కొనిన వెంటనే రసీదు కచ్చితంగా పొందవలెను అని తెలిపారు.ఎరువుల డీల్లర్లకు ఎరువులను తప్పనిసరిగా బయోమెట్రిక్ ద్వారానే విక్రయించవలెనని తెలిపారు. అందులో ఆత్మకూరు మండలంలోని దుకాణ యజమానులు హాజరు కావడం జరిగింది.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి

ఐ.ఎఫ్.టి.యు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా నేడు ఎమ్మిగనూరు పట్టణంలో బైక్ ర్యాలీ విజయవంతం

సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.నాగరాజు





మోడీ ప్రభుత్వం దేశంలో కార్మిక రంగాన్ని కార్పొరేట్లకు దోచి పెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్ కోడులును రద్దు చేయాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.నాగరాజు అన్నారు. శుక్రవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని ఐఎఫ్.టి.యు కార్యాలయం నుండి 139 మే డే వారోత్సవాల సందర్భంగా కార్మికుల హక్కులను కాలు రాస్తున్న నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్.టి యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు అధ్యక్షత వహించగా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.నాగరాజు కార్మికుల ఎర్రజెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాకో నగరంలో కార్మికుల 8 గంటల పని దినాన్ని పోరాడి సాధించుకున్నందుకు మేడే రోజును జరుపుకుంటున్నామని తెలిపారు. 139 సంవత్సరాలుగా అంతర్జాతీయంగా శ్రామిక వర్గ పోరాట కారణంగా అనేక విజయాలు కార్మికులు అందుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మనదేశంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కార్మిక రంగం సాధించుకున్నటువంటి హక్కులను కాలరాస్తూ 44 లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజించి కార్మికుల హక్కులను కాల రాశారని తెలిపారు. మోడీ ప్రభుత్వం నూతన ఉద్యోగాల కల్పన లేకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టే ప్రయత్నాలు చేయడంలో భాగముతో దేశంలోని కోట్లాదిమంది కార్మికుల జీవితాలు దుర్భరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్ ఓడరేవులు వంటి ప్రైవేటుపరం చేయడం దారుణం అన్నారు. కార్మికుల శ్రమశక్తిని కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టడమే ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. 139 మే డే స్ఫూర్తితో కార్మిక సంఘాల ఐక్యంగా ఏర్పడి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసేంతవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆదివాసులను అడవుల నుండి గెంటివేసే ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేయాలని కోరారు. అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నూతనంగా నిర్మిస్తున్న టెక్స్టైల్ పార్కులో స్థానికులకు 90 శాతం ఉద్యోగ కల్పన ఉండాలని డిమాండ్ చేశారు. మూతపడిన లెదర్ పార్క్ మరియు స్పిన్నింగ్ మిల్లును ప్రభుత్వం పున ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న, ఐ. ఎఫ్.టి.యు జిల్లా సహాయ కార్యదర్శి కె చెన్నకేశవులు,బాబు,పి.వై.ఎల్ డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప,ఐ. ఎఫ్.టి.యు నాయకులురామకృష్ణ, గిడ్డయ్య, వెంకటేష్, మల్లికార్జున, నరేంద్ర, లింగన్న, నరహరి, రాజు, నాగార్జున, శ్రీనివాసులు, ఈరన్న, నరసింహ, చాకలి ఈరన్న, వీరాంజనేయులు, సైకిల్ షాప్ జయరాజు, యువరాజు, అభి, నరసింహ, ప్రేమ్, పవన్, బుజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం వచ్చేలా సమగ్ర విచారణ చేపట్టండి.

ఇందిరానగర్ పంచాయతీలో తిరుపతి

డిఎల్పిఓ సురేశ్ ప్రత్యేక విచారణ.




కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్(సీసీఆర్)ఉభయ తెలుగు రాష్ట్రాల్లో స.హచట్టం 2005 పై ప్రజల్లో అవగాహన కల్పిస్తుంది.అందులో భాగంగా 2023 ఆగస్టు 21 న ఇందిరానగర్ పంచాయతీ లోని నిధులు వినియోగం పై అప్పటి స్పందన కార్యక్రమంలో సీసీఆర్ రాష్ట్ర వాలంటీర్ సభ్యురాలు అడిపూడి ఆషా వినతిపత్రం సంపర్పించారు.గడువు ముగిసే లోపుగా ప్రభుత్వానికి అప్పటి పంచాయతీ కార్యదర్శి అందించిన నివేదికలో, అంతా సవ్యంగా ఉన్నట్టు తెలిపారు.దీనిపై మరోసారి విచారణ కోరుతూ,అప్పటి డీపీఓ రాజశేఖర్ విచారణ చేయగా,అర్జీదారు అసంతృప్తి చెందడం జరిగింది.అనంతరం,గూడూరు డిఎల్పిఓ విచారణ,జిల్లా పీడీ శ్రీనివాస్ ప్రసాద్ విచారణ,మరోసారి త్రీమెన్ కమిటీ ద్వారా విచారణ జరిపారు.దీనిపై ఇందిరానగర్ సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేస్తూ ప్రస్తుత డీపీఓ సుశీలదేవి ఆదేశాలిచ్చారు.మూడు నెలలు సమయం ముగిసిన తర్వాత మరల చెక్ పవర్ రద్దును పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేశారు.శుక్రవారం మే2 న ప్రత్యేక విచారణ అధికారిగా తిరుపతి డిఎల్పిఓ సురేశ్ విచారణకు హాజరై పూర్వపు సర్పంచ్ రసూల్, ప్రస్తుత సర్పంచ్ సల్ల వీరభద్రయ్య,పూర్వపు పంచాయతీ కార్యదర్శులు చిట్టిబాబు,నరేష్,తిరుమల, హబీబ్,అర్జీదారు ఆడిపూడి ఆశా, ఇందిరానగర్ పౌరులు కొందరు హాజరు కాగా,అందరి సమక్షంలో విచారణ కొనసాగించారు.ఈ సందర్భంగా ఒకప్పుడు సుమారు 30 లక్షల రూపాయలకు చెందిన రికార్డులేవని లిఖిత పూర్వకంగా ఇవ్వడం,మరోసారి రికార్డులు ఉండడం పలు అనుమానాలకు తావిచ్చిందని ఆశా తెలిపారు.లబ్ధిదారుల ఖాతాలో కాకుండా,కొందరి సొంత ఖాతాలోకి నగదు బదిలీ చేయడంపై ఆమె విమర్శలు కురిపించారు.అప్పుడు లేని రికార్డులు,మరల ఎలా వచ్చిందని ఆశా ప్రశ్నించారు.విచారణ కు హాజరైన వారి వద్దనుండి లిఖిత పూర్వక స్టేట్మెంట్ లను విచారణ అధికారి తీసుకుని,తగిన సమయంలో నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి అందజేస్తానని అన్నారు.ఈ సందర్భంలో పంచాయతీ కార్యదర్శులకు రికార్డుల నిర్వహణ పట్ల శిక్షణ అవసరం అని,ప్రతి పంచాయతీ కార్యాలయంలో స.హ చట్టం 2005 బోర్డులు ఏర్పాటు చేయాలని,పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని,ప్రభుత్వంకు ఇచ్చే ప్రజలు ఇచ్చే అర్జీలు సక్రమంగా పరిశీలించి,అర్జీదారులకు సరైన పరిష్కారం చూపి,ప్రభుత్వ విధానం పై ప్రజలకు నమ్మకం పెంచే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని డీవీఎంసీ మెంబెర్,కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ రాష్ట్ర ప్రతినిధి గుత్తి త్యాగరాజు,ప్రత్యేక విచారణ అధికారి డిఎల్పిఓ సురేశ్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి చిరంజీవి,ఈఓ బసిరెడ్డి,పిఎస్ లు సుబ్రహ్మణ్యం,ధనుంజయ,గ్రామస్థులు భాస్కరరెడ్డి,వెంకటేష్ యాదవ్, శ్రీనివాసులునాయుడు, కళావతమ్మ, ధరణి, మునిలక్ష్మి, పాందూరు భాస్కర్ రెడ్డి,సిఎల్ఎన్ పల్లివెంకటపతి,బిఎన్ కండ్రిగ మండలం, తలరివెట్టు ఎంపీటీసీ కుమారుడు చలపతి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క కార్మికునికి ప్రధానమంత్రి
## సురక్ష బీమా యోజన కింద రెండు లక్షలు బీమా.



కర్నూలు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కర్నూలు గౌరవ జి. కబర్థి వారి సూచనల మేరకు, బి. లీలా వెంకట శేషాద్రి,కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారి ఆదేశాల మేరకు శుక్రవారం నాడు పంచాలింగల గ్రామం నందు ఎన్ ఆర్ ఈ జి పనులు జరుగు చున్న ప్రదేశానికి వెళ్ళి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ శ్రీ లక్ష్మి, రాంప్రసాద్ లు మరియు ప్యారా లీగల్ వాలంటీర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు అక్కడ పనిచేయుచున్న అసంఘటిత కార్మికులకు ఈ శ్రమ కార్డుల గురించి వివరించారు. ఈ కార్డులు పొందిన వారికి ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రతా పథకాలు వివిధ సంక్షేమ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు మరియు ప్రతి ఒక్క కార్మికునికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రెండు లక్షల ప్రమాద మరణం అంగ వైకల్య బీమా ఉచితంగా కల్పించడం జరుగుతుందని తెలియ జేశారు. ఈ కార్డులు పొందడానికి 16 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలలోపు వయసు కలవారు అర్హులని వారికి తెలియజేశారు.

## శ్రీ నారాయణ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి
విద్య సంవత్సరం ప్రారంభం కాకముందే అక్రమ అడ్మిషన్స్ కోసం సమ్మర్ క్యాంపు



కర్నూలు : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా శ్రీ నారాయణ స్కూల్ యాజమాన్యం విద్యా సంవత్సరం ప్రారంభం కాక ముందే అక్రమ అడ్మిషన్లు చేపడుతూ సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారని తక్షణమే స్కూలు గుర్తింపు రద్దు చేయాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు స్థానిక కమలాపురం విలేకరుల కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపురం మండలం పెద్ద చెప్పాలి రోడ్డు నందు కొండాయపల్లెలో మండల ప్రాథమిక పాఠశాల ఎదురుగా కనీసం 50 అడుగుల దూరంగా కూడా లేని ప్రాంతంలో శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు విద్యాశాఖ అధికారులు ఎలా పర్మిషన్ ఇచ్చారని ప్రశ్నించారు ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కి, యాజమాన్యంతో విద్యాశాఖ అధికారులు కుమ్మక్కై ఆర్థిక లాభాదేవుల కారణంగానే పర్మిషన్ ఇచ్చారని కమలాపురంలో ఒక చర్చ జరుగుతుందని గుర్తు చేశారు సాధారణ ఫీజులు, కేరళ టీచర్స్, కార్పొరేట్ స్థాయి విద్య ఇలా అనేక ప్రలోబలకు గురి చేస్తున్నారు ఇక్కడ పాఠశాల ఏర్పాటు కావడం కారణంగా పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయాలకు గండి కొట్టడమే కాకుండా ప్రభుత్వమే విద్యా సంస్థలకు అడ్మిషన్లు పూర్తిగా తగ్గిపోయే ప్రమాదము ఉందన్నారు ఒక్క పక్క ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని ప్రణాళికలు వేస్తుంటే ప్రభుత్వానికి కమలాపురం ఎంఈఓ వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉందన్నారు తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు శ్రీ నారాయణ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు నాయకులు తార, ఆర్ ఎస్ ఎఫ్ నాయకులు సన్నీ,రాము, రవి తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి
## రాయలసీమపై తమ వైఖరిని స్పష్టం చేయాలి.
కర్నూలు డెవలప్మెంట్ ఫోరం, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి ఆధ్వర్యంలో నిరశన.




కర్నూలు : నేడు దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతులమీదుగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అమరావతి పునర్నిర్మాణం కార్యక్రమంలో రాయలసీమపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ వైఖరిని స్పష్టం చేయాలని కర్నూలు డెవలప్మెంట్ ఫోరం కన్వీనర్ మోహన్ కడింపల్లి, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్ డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు రాయలసీమ డిమాండ్స్ తెలుపుతూ కర్నూలు కలెక్టర్ కార్యాలయం ఎదుట వారు నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మోహన్ కడింపల్లి, రాయలసీమ రవికుమార్ మాట్లాడుతూ బీజేపీ,టీడీపీ ప్రభుత్వాలు గతంలో రాయలసీమకు ఇచ్చిన రాయలసీమ డిక్లరేషన్,మిషన్ రాయలసీమ సంగతి ఏమైందో సమాధానం చెప్పాలన్నారు 1953లో ఆంధ్రప్రదేశ్ మొదటి రాజధాని కర్నూలును పాలకులు విస్మరించి అంటే అంటే అమరావతి,అంటే పోలవరం అని చెబుతున్నారని మరి మొదటి రాజధాని, కృష్ణ,తుంగభద్ర నది జలాలను త్యాగం చేసిన రాయలసీమ గతేమిటో చెప్పాలని, రాయలసీమ కరువు,వలసలు,రైతుల ఆత్మహత్యకు కారణమెవరో చెప్పాలని అమరావతి జపం చేస్తూ రాయలసీమ ప్రాంతాన్ని విస్మరించడం అన్యాయమని అన్నారు. రాయలసీమలో శ్రీబాగ్ ఒప్పందం అమలు ప్రకారం పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలని, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని, రాయలసీమకు పన్ను మినహాయింపును ఇవ్వాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమకు ఇచ్చిన హామీలనన్నిటిని తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ రాయలసీమ ఉద్యమకారులు సత్యనారాయణ గుప్తా,రైతు స్వరాజ్య వేదిక సభ్యులు శేఖర్ పోతుల,రాయలసీమ విద్యార్థి పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పాలకొమ్మ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడి నగరం రాకపై గ్రాండ్ రిసెప్షన్



కాన్పూర్ : లోక్ జాన్‌షాక్తి పార్టీ రామ్ విలాస్ నగర అధ్యక్షుడు అరవింద్ పస్వాన్ రాకతో, అధికారులు నౌబాస్తాలోని కార్యాలయంలో గొప్ప రిసెప్షన్ ఇచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్ సింగ్ నేతృత్వంలోని వందలాది మంది కార్యకర్తలు నినాదాలను హృదయపూర్వకంగా పెంచారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్ సింగ్ రాష్ట్ర అధ్యక్షుడిని మెమెంటోతో దండలు వేయడం ద్వారా స్వాగతించారు. లోక్ జాన్‌షాక్తి పార్టీలో అట్టడుగు కార్మికులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు అరవింద్ పస్వాన్ తెలిపారు. మరియు ప్రతి ఒక్కరూ ఇప్పటి నుండి 2027 కోసం సన్నాహాలలో పాల్గొనవలసి ఉంటుంది. సభ్యత్వ ప్రచారాన్ని మరింత వేగవంతం చేయాల్సి ఉంటుందని రాష్ట్ర కార్యదర్శి మనోజ్ గుప్తా సోను అన్నారు. స్వాగతించే జిల్లా అధ్యక్షుడు విపిన్ యాదవ్ మాట్లాడుతూ, కాన్పూర్ అధికారులలో ఒకరు పార్టీ విధానాలను పూర్తి ఉత్సాహంతో చెప్పడానికి పూర్తి ఉత్సాహంతో జరుగుతున్నారు. ఈ సందర్భంగా, ప్రధానంగా కఠినమైన వర్మారావ్ కటియార్ దేవరాజ్ సింగ్ చందేల్ అల్కేష్ మిశ్రా షుభామ్ తివారీ తివారీ కామల్ కాంతీ భాటియా సానీప్ సోని శైలేంద్ర సింగ్ గౌర్ మరియు పెద్ద సంఖ్యలో అధికారులు హాజరయ్యారు.

# బన్నాల్ క్లాసెస్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి




కర్నూలు : : నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ గుర్తింపు లేకుండా అడ్మిషన్లు చేసుకుంటున్నా బన్నాల్ క్లాసెస్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలనీ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) జిల్లా ఉపాధ్యక్షుడు రమణకుమార్ డిమాండ్ చేశారు. కర్నూలు పట్టణంలో టౌన్ మోడల్ కళాశాల ఆవరణంలో ఆర్ ఐ ఓ గురువయ్య శెట్టి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రమణకుమార్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నీట్, జేఈఈ మెయిన్స్ అకాడమీ అని అక్రమ అడ్మిషన్ చేసుకుంటూ విద్యార్థల తల్లిదండ్రులను మోసం చేస్తున్న బన్నాల్ క్లాసెస్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అన్నారు. బూస్ట్ పేరుతో పదవ తరగతి విద్యార్థులకు స్కాలర్షిప్ టెస్టులనీ నిర్వహించి విద్యార్థి తల్లిదండ్రుల నుండి మాయ మాటలు చెప్పి అడ్మిషన్లు చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ గుర్తింపు లేకుండా బిల్డింగ్ నిర్మాణం పూర్తి కాకుండా కార్పొరేట్ సంస్థ అని చెప్పి రంగురంగుల కరపత్రాలను ముద్రించి అడ్మిషన్ చేసుకుంటున్నారని అన్నారు. కావున ప్రభుత్వ గుర్తింపు లేకుండా ఇంటర్మీడియట్ అడ్మిషన్లు మరియు నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తూన బన్నాల్ క్లాసెస్ యజమాన్యంపై క్రిమినల్ కేసులను నమోదు చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అస్లాం భాష, పాల్గొన్నారు.

# ఏపీసీసీ కార్యాలయం పై దాడి చేయడం బిజెపి గుండాలకు తగదు

## - మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు



:కర్నూలు : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయం పై బిజెపి గూండాలు దాడి చేయడం తగదని మాజీ ఎమ్మెల్సీ, మాజీ డిసిసి అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు ప్రశ్నించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై దాడి జరిగిందంటే రాష్ట్ర ప్రభుత్వానికి అవమానకరమని గతంలో రాష్ట్ర టిడిపి ఆఫీస్ పైన దాడి చేస్తే చంద్రబాబు ఏ విధమైన చర్యలు తీసుకున్నావో ఎవరెవరి పైన కేసులు పెట్టారో అదే రీతిలో రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం పై దాడి చేసిన వారిపైన చర్యలు తీసుకోవాలని కూటమి కార్యకర్తలని వదిలేస్తే పర్యవసానం మరో విధంగా ఉంటుందని తెలియజేశారు. పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ని హౌస్ అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. గతంలో మోడీ వస్తే నల్ల దుస్తులతో నిరసన తెలిపిన మీరు ఈరోజు మోడీతో అంట కాగుతున్నారని ప్రజల పక్షాన మాట్లాడితే గొంతు నొక్కి అరెస్టులు చేస్తున్నారని మీరు రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంపై, పిసిసి అధ్యక్షురాలు పైన దాడి చేసిన వారిపై సీసీ ఫుటేజీల ఆధారంగా రెండు కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని సుధాకర్ బాబు డిమాండ్ చేశారు. అనంతరం కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ కార్మికులకు అందరికీ మే డే శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం పైన, పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి పైన కార్యకర్తలపైన దాడులు చేయడానికి బిజెపి కార్యకర్తలు ప్రయత్నించారని ప్రధాని రాక సందర్భంగా పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి 2014లో రాజధాని కట్టిస్తానని చెప్పి ఏపీలో గంగాజలం, అయోధ్య మట్టి వేశావని, ఈసారైనా రాజధాని కడతారా లేదా అని ప్రశ్నిస్తే బిజెపి యువమోర్చ కార్యకర్తలు రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం పై షర్మిల రెడ్డి పై దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎవరైనా ప్రశ్నించే హక్కు రాజ్యాంగం కల్పించిందని దాడి చేసిన వారి పైన తక్షణమే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని అనంతరత్నం మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్ సి బజారన్న, బీసీ సెల్ చైర్మన్ డివి సాంబశివుడు, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు ఖాద్రి పాషా, రియాజుద్దీన్, బి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల పరిరక్షణ కు ఉద్యమాలు చేపడుదాం :- రామచంద్రయ్య




పత్తికొండ :- కార్మిక చట్టాల పరిరక్షణకు ఉద్యమాలు చేపడుదామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్రయ్య, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణయ్య లు పిలుపునిచ్చారు. గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 139 వ మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ కార్మిక ప్రదర్శన చేపట్టారు. సిపిఐ కార్యాలయం ముందు ఏఐటియుసి పతాకాన్ని కృష్ణయ్య, అంబేద్కర్ సర్కిల్ లో ఏఐటియుసి పతాకాన్ని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కాంతమ్మ ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ కూడలిలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు నెట్టికంటయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో 1886 లో మొట్టమొదట ఆవిర్భవించిన ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు. ఏఐటీయూసీ ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటూ కార్మిక హక్కుల సాధనకై అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు.




కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల హక్కులను కాలరాసే విధంగా 44 కార్మిక చట్టాలను కేవలం నాలుగు లేబర్ కోడ్ లు గా కుదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పత్తికొండలో లేబర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై వివిధ రంగాల కార్మికులు ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి రంగన్న, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నబి రసూల్, రాజా సాహెబ్, కారుమంచి, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, పెద్ద ఈరన్న, ఏఐటీయూసీ నాయకులు మాదన్న, రాజప్ప, గుండు బాష, వివిధ రంగాల కార్మిక సంఘం నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# వరదయ్యపాలెం సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే.




వరదయ్య పాలెం: ప్రపంచ139. కార్మిక దినం మే డే సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో వరదయ్యపాలెం బస్టాండ్ ఆవరణలో ఎర్రజెండా ఎగరవేసి ప్రజలకు మిఠాయిలు పంచి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సిపిఐ మండల నాయకులు మునస్వామి జెండా ఎగరవేగా ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ. సమాజ అభివృద్ధికి సంపద సృష్టికి శ్రమేమూలమని ఆ శ్రమ చేస్తున్న కార్మికులకు అభివృద్ధి ఫలాలు అందడం లేదని విద్యా వైద్యం సరైన ఆహార భద్రత లేక పేదరికంతో పేదరికంతో పేదరికంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఒకవైపున పెట్టుబడులు పెట్టి శ్రమ దోపిడీ చేస్తున్నవారు కోట్లకు పడగలెత్తుతున్నారని ఆయన అన్నారు. సిద్ధులు మాట్లాడుతూ దేశాన్ని పాలిస్తున్న ప్రభుత్వాలు కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోట్లుగా కుదించి కార్మిక శ్రామిక వర్గాన్ని పొట్ట కొడుతున్నారని స్కీముల పేరుతో శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని కనీస వేతనాలు అందక అధిక ధరలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బుర్ర చంద్రశేఖర్ ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎం చంద్ర సిపిఐ మండల నాయకులు తరుణ్ కుమార్ ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా నాయకులు వాణిశ్రీ ప్రజానాట్య మండల నాయకులు బాల గురునాథం కృష్ణమూర్తి ఏవైఎఫ్ మండల మురళి తదితరులు పాల్గొన్నారు.

# దేహమే దేవాలయం అన్న నానుడిని ప్రవచించిన బసవతత్వాన్ని ప్రతి వీరశైవుడు పాటించాలి.

## గవిమఠం పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర మహా స్వాములు.



: ఉరవకొండలో ఘనంగా బసవ జయంతి వేడుకలు.నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో బసవ జయంతి వేడుకలను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో గవి మఠం పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర మహా స్వాములు, ఉత్తరాధికారి కరి బసవ రాజేంద్ర మహా స్వాములు తదితరులు హాజరైనారు. ఉదయం 9 గంటలకు గుంతకల్ రోడ్డు లోని ఎదురు బసవన్న గుడి వద్ద నుంచి ఉత్తరాధికారి కరి బసవ రాజేంద్ర మహోత్సవములు పాల్తూరు కళ్ళు హోలేమఠం చెన్న వీర శివాచార్య స్వాములు బైక్ ర్యాలీ ప్రారంభించారు. బైక్ ర్యాలీ అనంతరం సర్వాంగ సుందరంగా అలంకరించిన బసవేశ్వరుని భారీ చిత్రపటాన్ని మహిళల కళశాలతో మేళ తాళాలు భాజా భజంత్రీలతో టవర్ క్లాక్, గవి మఠం మీదుగా వీరశైవ కళ్యాణమండపం వరకు ఊరేగించారు. అనంతరం వీరశైవ కళ్యాణమండపం నందు నిర్వహించిన సమావేశంలో పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన భారతీయులకు నివాళులర్పించి నిమిషం పాటు మౌనం పాటించారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించిన అనంతరం గవిమఠం పీఠాధిపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని బసవ తత్వప్రవచనం చేశారు.. సమాజంలో కుల వ్యవస్థ , వర్ణ విభేదాల నిర్మూలన, లింగ వివక్షతను వ్యతిరేకించడం లాంటి అభ్యుదయ భావాలు కలిగిన బసవేశ్వరుడు లింగాయత్ ధర్మాన్ని స్థాపించడం ద్వారా విశ్వ గురువుగా ఎదిగాడని ఆయన ప్రవచనాలను పాటించడమే కాకుండా ప్రతి వీరశైవుడు వాటిని ఆదర్శంగా తీసుకొని కొనసాగించాలని వివరించారు. ఉత్తరాధికారి మాట్లాడుతూ శ్రమను మించిన సౌందర్యం లేదని శివుడే సత్యం, శివుడే నిత్యం, శివుడు నిరాకారుడు భక్తికన్నా సత్ప్రవర్తనే మిన్న అన్న వచనాలను బసవేశ్వరుడు ప్రవచించాడని ప్రతి ఒక్కడు బసవేశ్వరుని బాటలో కొనసాగాలని పేర్కొన్నారు . సీఐ చిన్న గౌస్ మాట్లాడుతూ వీరశైవులు అంటే మంచికి మారుపేరు అని తన సర్వీసులో వీరశైవులు ఎప్పుడు నేరానికి పాల్పడిన సంఘటనలు చూడలేదని వారు శాంతికాముకులని కొనియాడారు. ఉగ్ర దాడులు జరిగిన నేపథ్యంలో కుల మత ప్రాంతీయ వర్గ విభేదాలను విడనాడి భారతీయులందరూ కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ఉపన్యసించిన అనంతరం పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన వీరశైవ విద్యార్థులకు జ్ఞాపికలు పథకం సర్టిఫికేట్ అందజేశారు. మహా మంగళహారతి అనంతరం అన్న సంతర్పణ నిర్వహించారు. కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల నుంచి వందల స్థాయిలో వీరశైవులు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అఖిల భారత వీరశైవ రాష్ట్ర నాయకులు పాల్తూర్ శశిధర్‌గౌడ్, ఎమ్.ఎల్.సి. శివరామి రెడ్డి తనయుడు భీమారెడ్డి, ఉరవకొండ రూరల్ సిఐ చిన్న గౌస్,వజ్రకరూర్ ఎస్సై నాగస్వామి అనంతపురం ఎంప్లాయ్ అసోసియేషన్ వీరశైవ నాయకులు మరియు ఉరవకొండ నియోజక వీరశైవ సమాజం నాయకులు గౌరవ సాలహదారులు దేశాయ్ గంగాధర్ కార్యదర్శి నిరంజన్ గౌడ్, చీకలగురికి బొజ్జప్ప,మఠ నందిని,కోషాధికారి దేశాయ్ వీరేష్,గంజిగుంట జయేంద్రరెడ్డి కొనకొండ్ల బసవరాజు స్వామి రాకెట్ల వీరేష్ స్వామి,పి.సి.ప్యాపిలి సత్య నారాయణ,మోపిడి చంద్ర మౌళి గంగ వరం ప్రసాద్ టీచర్ లోకేష్ జంగమ నాయకులు రుషేంద్ర,టీచర్ రాజేష్ అన్ని గ్రామాల వీరశైవ సమాజ పెద్దలు పాల్గొన్నారు

# హత్య కేసులోని ముద్దాయిలు అరెస్ట్



: కర్నూలు: హత్య కేసులో 8 మంది ముద్దాయిలు అరెస్టు. పులకుర్తి గ్రామనికి చెందిన బోయ మునీస్వామి, బోయ శివ బోయ పెద్ద బజారి,బోయ రాకేష్,బోయ సురేశ్,కళ్ళపరీ గ్రామానికి చెందిన కల్లపరి నాయుడు, బోయ నాగరాజు 8 మందిని అరెస్ట్ చేశారు. కోడుమూరు మండలము పులకుర్తి గ్రామ ఊరి బయట గూడూరు రోడ్డు లోని స్వచ్ఛభారత్ షెడ్డు వద్ద అరెస్టు చేసిన అధికారులు చిరంజీవి సి.ఐ ఒఫ్ పోలీసు, కోడుమూర్ పి.ఎస్. మొదటి ముద్దాయి బోయ మునిస్వామి మరియు ఫిర్యాది బోయ నడిపి రంగడు యొక్క మేనల్లుడు సురేష్ కు మధ్య గత ఒక సంవత్సరము నుంచి ఒక అమ్మాయి విషయంలో మరియు చిల్లర గలాటాల విషయంలో మనస్పర్ధలు ఉండి, ఒకరిని చూసి మరొకరు రెచ్చగొట్టుకుంటూ చూసుకుందాం అంటే చూసుకుందాం అంటూ ఉండి, ఇప్పటికి సుమారు రెండు నెలల క్రిందట అదే గ్రామమునకు చెందిన ఇద్దరు వ్యక్తులు అనగా బోయ దస్తగిరి మరియు బోయ నరసింహుడు ఇద్దరు గంజెల్ల తిరుణాలలో గలాటాపడిన విషయంలో ఫిర్యాది మరియు సురేశ్ లు ఇద్దరు నరసింహులు అనే వానికి సపోర్ట్ చేయగా, ముద్దాయి మునిస్వామి దస్తగిరికి సపోర్టుగా ఉండి, ఇరువర్గాల వారు పంచాయతీ పెట్టుకుని సదరు పంచాయతీలో ఫిర్యాది మరియు సురేష్ ఇద్దరు ముద్దాయి మునుస్వామిని దొంగతనం చేసేవాడు అని దొంగ నా కొడుకు అని నీ మీద చాలా కేసులు ఉన్నాయి అని అందరి ముందు అవమానపరిచినందున, అందుకు మునుస్వామి ఫిర్యాది బోయ నడిపి రంగడు మరియు సురేష్ పైన కక్ష కట్టి వారిని చంపాలనే ఉద్దేశ్యంతో 26వ తేదీన రాత్రి 12 గంటలకు మునిస్వామి మరియు అతని స్నేహితుడు మహేశ్ లు మద్యము సేవించి సురేష్ ట్రాక్టర్ డ్రైవర్ సోమేశ్ వద్దకు వెళ్లి సురేష్ ఎక్కడున్నాడో చూపిస్తూ రా వాణ్ని చంపాలని అని చెప్పగా అందుకు అతడు నిరాకరించినందున అతన్ని కొట్టినాడు. ఆ విషయములో సోమేశ్ ఉదయము చనిపోయిన నడిపి రంగడుకు, సురేశ్ కు చెప్పగా వారు మునుస్వామిని దండించినారు, ఆ విషయములో పంచాయితీ పెట్టుకుందాము రమణయ్య కల్లం దొడ్డి లోకి రమ్మని చెప్పగా, మునుస్వామి ఫోన్ చేసి ఎంతకు రానందున మధ్యాహ్నం రెండు గంటలకు చనిపోయిన బోయ రంగడు మొదటి ముద్దాయి మునుస్వామి కి ఫోన్ చేసి రెచ్చగొట్టే మాటలు మాట్లాడినందున అతడు అప్పటికే పథకము ప్రకారము పై తెలిపిన ముద్దాయిలు, చిన్నమారివీడుకు చెందిన కొందరు, యెమ్మిగనూర్ కు చెందిన మరి కొందరు పులకుర్తి గ్రామంలోని గూడూరు బస్ స్టాప్ వద్ద నడిపి రంగడు, సురేష్ లపైన నాటు కట్టెలతో, రాడ్లతో దాడి చేయగా ఆ దాడిలో నడిపి రంగడు తీవ్రముగా గాయపడి, 28.04.2025వ తేదీన తెల్లవారుజామున 4.15 గంటలకు కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు చనిపోయినాడు. ఈ రోజు మధ్యాహము తెలిపిన ముద్దాయిలను కోడుమూరు సి ఐ ఎస్.చిరంజీవి కోడుమూర్ ఎస్.ఐ డి వై స్వామి గూడూరు ఎస్.ఐ తిమ్మయ్య అరెస్టు చేసి వారి వద్ద నుండి నాటు కట్టలు రాడ్లు మరియు మూడు మోటార్ సైకిల్ లను కేసు తదుపరి చర్య నిమిత్తము స్వాధీన పరచుకోవడం అయినది.

# బిఎస్పి పోరాటం వల్లే దేశంలో కుల గణన పై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది

## – బీఎస్పీ జిల్లా అధ్యక్షులు జై రాజ్



ఎమ్మిగనూరు : : దేశంలో కుల గణన చేపట్టాలని ప్రధాన డిమాండ్ తో ఏర్పాటు అయిన బహుజన సమాజ్ పార్టీ గత 42 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఫలితంగా ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి కులగణన చేపడతామని కేంద్ర క్యాబినెట్ నిర్ణయం చేయడం జరిగిందని ఇది బిఎస్పీ విజయమని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు జై రాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. ఎర్రన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎద్దుల నాగేష్,జిల్లా మాజీ కార్యదర్శి ఏసి దేవదానం, అసెంబ్లీ మాజీ అధ్యక్షులు జయరాజు బీఎస్పీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటపతి, నాగన్న లు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయం నందు మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిన్నటి దినము ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో దేశంలో కులగణన చేపడతామని నిర్ణయం తీసుకోవడం బీఎస్పీ పార్టీ స్వాగతిస్తుందన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల అయినప్పటికీ దేశంలో కులాల సంఖ్యను బట్టి వారి జనాభా లెక్కలను తేల్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తూ వచ్చిందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశించిన విధంగా భారతదేశం ప్రజలు రాజకీయ సమానత్వం పొందాలంటే అన్ని కులాల జనాభా లెక్కలు తేల్చి వారి జనాభా నిష్పత్తి ప్రకారం అటు పార్లమెంటులోను, ఇటు అసెంబ్లీలోనూ రాజకీయంగా సీట్లను రిజర్వ్ చేసి శాసనాలు తయారు చేసే సభ్యులుగా అందరికీ వారి జనాభా నిష్పత్తి ప్రకారం అవకాశాలను కల్పించిన నాడే భారతదేశంలో రాజకీయ సమానత్వం జరుగుతుందన్న అంశాన్ని గ్రహించిన మాన్యశ్రీ కాన్షీరామ్ 1984 ఏప్రిల్ 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదినం సందర్భంగా బహుజన సమాజ్ పార్టీని స్థాపించారని అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు బీసీల కుల గణన చేపట్టి వారికి రాజకీయ హక్కులు, రాజకీయ ప్రాధాన్యతలు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించే విధంగా పోరాటం చేసి బీసీలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ మాత్రమేనన్నారు. బహుజన సమాజ్ పార్టీ పోరాటం ఫలితంగానే నేడు బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశంలో కుల గణన చేపడుతామని ప్రకటించడం జరిగిందన్నారు. విద్యాపరంగా, సామాజికపరంగా మాత్రమే అన్యాయం జరిగిందని, వెనకబడ్డారని కేంద్ర మంత్రి చెప్పడం సిగ్గుచేటు అన్నారు.రాజకీయంగా కూడా ఎటువంటి అవకాశాలు లేకుండా బహుజనులు బీసీలు అందరూ చాలా వెనుకబడి ఉన్నారు.కచ్చితంగా రాజకీయ రిజర్వేషన్లు కూడా కల్పించాల్సిందేనని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

# బాపనంతపురం పార్థసారథి కుమార్తెవివాహ వేడుకకుహాజరైన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.



ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోని స్థానికశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం నందు జరిగిన బాపనంతాపురం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు పార్థసారథి ( బాబు ) కుమార్తె వివాహా వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి . ఈ కార్యక్రమానికి శ్రీశైలం మండలం టిడిపిఇన్చార్జి యుగంధర్ రెడ్డి. టిడిపి నాయకులు అబ్దుల్లాపురం భాష. టిడిపి కార్యకర్తలు టిడిపి అభిమానులు టిడిపి గ్రామ నాయకులు తదితరులు టిడిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసిన ఎక్సైజ్ పోలీసులు.

## (పీటల రాంప్రసాద్ వ్యక్తిపై కేసు నమోదు చేయుట.)




త్మకూరు మే 01.. రాజశ్రీ ప్రొహిబిషన్ మరియ ఎక్సైజ్ సుపెరింటెండెంటు నంద్యాల వారు ఎస్ రవి కుమార్ వారి ఆదేశాల మేరకు ఆత్మకూర్ మండలము సిద్దాపూరమునకు దక్షణ దిశన గల 2 అటవీ ప్రాతం నందు నాటు సారాకి పనికివచ్చు 600 బెల్లం ఊటను ధ్వంసం చేసి పీటల రాంప్రసాద్ వ్యక్తి పై కేసు నమోదు చేయదమైనది. తదుపరి ఎవరైనా నాటసారాయి తయారుచేసిన రవాణా చేసిన అమ్మిన మాకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరడమైనది సమాచారం కొరకు టోల్ ఫ్రీ.నో.14405, ఫోన్. 9440902585, 9177299067, 8328307774



ఇట్లు
ప్రొహిబిషన్ మరియ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆత్మకూర్.

# ఘనంగా139.మేడే.వేడుకలు. సిఐటియు.. ఆధ్వర్యంలో.




: శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలో సిఐటియు. కార్యాలయం దగ్గర.యం. మల్లికార్జున ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా. సిఐటియు.జిల్లా కమిటీ. సభ్యులు మునిపాటి చిన్న మారెన్న. సిఐటియు శ్రీశైలం మండల అధ్యక్షులు దర్శనం నాగరాజు మాట్లాడినారు.తరువాత.జిల్లా నాయకులు. జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ యూనియన్ కార్మికులు.డి.రమేష్. యెబు. గోపాల్ నాయక్ సురేష్. గవర్నమెంట్ హాస్పిటల్ యూనియన్ కార్మికులు.ఉమ.నారయణమ్మ.పుల్లమ్మ. భవన నిర్మాణ కార్మికులు జడ్డా..నాగరాజు. నరసింహ. ఖాజావలి. నాగేశ్వరరావు .రమేష్ బాబు..దివ్యాంగుల సంఘం నాయకులు . తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు డి సలీం.జైనాబీ. సిఐటియు .హమాలి వర్కర్స్.జి.మల్లి. నాగేశ్వరావు.వేంకటేశ్. బాలరాజు. మురళి. ఆవులయ్య.పోలయ్య. గాలేయ్య.భీమలింగడు .పవన్ కుమార్ రెడ్డి. మనోహర్. వెంకటస్వామి .శీను. ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు

# అత్తిరాల ఇంట్లో విషాదం..!!

## వైసిపి నేత చంగయ్య భార్య పార్వతమ్మ ఆకస్మిక మరణం..!!

## అంజూరు సర్పంచ్ శ్రీ జయ సురేష్ కుటుంబంలో విషాద ఛాయలు...!!

## సత్యవేడు వైసిపి ఇన్చార్జ్ రాజేష్ పరామర్శ



కేవీబీపురం : కే వి బి పురం మండలంలోని అంజూరు సర్పంచి శ్రీ జయ సురేష్ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వైసిపిపార్టీ సీనియర్ నేత జంగయ్య భార్య అత్తిరాల పార్వతమ్మ ( 65) ఆకస్మిక మరణం సంభవించడంతో కుటుంబంలో గ్రామంలో విషాద ఛాయలు పాల్గొన్నాయి పార్వతమ్మ కుమారుడు సురేష్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా కొనసాగుతున్నారు ఆయన భార్య శ్రీ జయ అంజూరు పంచాయతీ సర్పంచ్ గా కొనసాగుతున్నారు. ఆకస్మికంగా అత్తిరాల పార్వతమ్మ మృతి చెందడంతో సమాచారం అందుకున్న సత్యవేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నూక తోటి రాజేష్ పార్టీ నేతలతో కలిసి మృతదేహానికి ఘన నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్వతమ్మ మృతదేహానికి కే వి బి పురం మండల పార్టీ కన్వీనర్ గవర్ల కృష్ణయ్య ఎంపీపీ రాయదుర్గం ముని లక్ష్మి నందకుమార్ తదితరులు మృతదేహానికి ఘన నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతదేహానికి నివాళులు అర్పించిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కేవీబీ పురం మండలం వైస్ ఎంపీపీ దేరాల శ్రీనివాస్ యాదవ్ కే వి బి పురం సర్పంచ్ గిరిబాబు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మనీ సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు రామ్మోహన్ వర్మ మాజీ సర్పంచి డేవిడ్ రాయదుర్గం యశ్వంత్ సింగల్ విండో మాజీ చైర్మన్ వెంకటరత్నం పాల రామయ్య తదితర నేతలు కార్యకర్తలు ఉన్నారు

# కెవిబిపురం మండలంలో 98% పెన్షన్ పంపిణీ

## తిరుపతి జిల్లాలోనే కెవిబిపురం మండలం పెన్షన్ పంపిణీలో నెంబర్ వన్



కెవిబిపురం : రాష్ట్ర ఉమ్మడి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పెన్షన్ పంపిణీ మే ఒకటవ తేదీ కే వి బి పురం మండలంలో 98% పెన్షన్ పంపిణీ చేసి తిరుపతి జిల్లాలోని నెంబర్ వన్ స్థాయిలో నిలిచిందని కే వి బి పురం మండలం ఎంపీడీవో బి. రాధా రాణి ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మండల కన్వీనర్ బి. రామాంజుల నాయుడు, అదే విధంగా రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్ లు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కెవిబిపురం మండలంలో ఘనంగా మే డే నిర్వహణ




కెవిబిపురం : మే డే సందర్భంగా తిరుపతి జిల్లా కెవిబిపురం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద మేడే నిర్వహణను సిఐటియు నేతృత్వంలో అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన నిర్వహకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి సురేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేశ్వరి కెవిబిపురం మండల ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు సరళ అదేవిధంగా అంగన్వాడీ సిబ్బంది ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు

# కేవీబీ పురం మండల ఎంపీడీవో గా మాలతి బాధ్యతలు స్వీకరణ



కేవీబీ పురం కే వి బి పురం మండల ఎంపీడీవో గా వి . బి. మాలతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అధికారుల బదిలీ ప్రక్రియ కొనసాగిన నేపథ్యంలో ఎర్ర వారి పాలెం ఎంపీడీవో కార్యాలయంలో ఏవో గా ఉన్న మాలతి రెగ్యులర్ ఎంపీడీవో గా ప్రమోషన్ మీద కే వి బి పురం మండలం ఎంపీడీవో గా మొదటిసారి బాధ్యతలు స్వీకరించారు. అదే విధంగా నాగలాపురం మండల ఎంపీడీవో కార్యాలయంలో ఈవోపీఆర్డి గా విధుల్లో ఉన్న వెంకటరత్నమ్మ ప్రమోషన్ లో భాగంగా రెగ్యులర్ ఎంపీడీవో గా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కేవీబీ పురం మండల ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన మాలతి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి కార్యక్రమాన్ని అర్హులకు చేరే విధంగా పనిచేస్తానన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రతి శాఖలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనులను పర్యవేక్షించి ప్రజలకు ఉపయోగకరంగా అన్ని శాఖలు పనిచేయుటకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. వేసవి దృష్ట్యా మండలంలో తాగునీటి సమస్య పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీవో మాలతికి సాధారణ స్వాగతం పలికారు. దీంతో నూతన ఎంపీడీవో మాలతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు

# ఉపాధి హామీ కూలికి ప్రమాదం స్పందించిన సిబ్బంది

## 108 ద్వారా శ్రీకాళహస్తికి తరలింపు



కెవిబి పురం : ఉపాధి హామీ కూలీకి ప్రమాదం జరగడంతో వెంటనే స్పందించిన సిబ్బంది మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కి తరలించిన సంఘటన కేవీపీ పురం మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఉపాధి హామీ ఏపీవో భాస్కరయ్య ఇచ్చిన సమాచారం మేరకు దిగువ పుత్తూరు పంచాయతీలో శుక్రవారం ఉపాధి కూలీకి వెళ్లి కూలీలందరూ తిరిగి వస్తున్న సమయంలో ఎస్సీ కాలనీ చెందిన మణెమ్మ (50) ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోవడంతో నడుము నొప్పి పట్టుకుందని ఎంతో ఫీల్డ్ అసిస్టెంట్ రాజమ్మ వెంటనే స్పందించి కెవిబిపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చి చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్రే తీసి వైద్యం అందిస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఉపాధి కూలీకి ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన ఫీల్డ్ అసిస్టెంట్ రాజమ్మ అదేవిధంగా ఏపీవో భాస్కరయ్యను పలువురు అభినందించారు.

# నాలుగు నెలల పాప మృతి తట్టుకోలేక తల్లి ఆత్మహత్య.

ఆత్మకూరు **రాయలసీమ న్యూస్ మే 02 :** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం



లోని సిద్దాపురం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది .సిద్దాపురం గ్రామానికి చెందిన మారెన్నప్రమీల దంపతులకు మూడేళ్ల బాలుడుతో పాటు నాలుగు నెలల చిన్న పాప సంతాపం నాలుగు నెలల చిన్న పాప కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న చిన్నారిని తీసుకొని ఆస్పత్రి చుట్టూ తిరిగి వైద్యం చేయించిన ఫలితం దక్కలేదు దీంతో ఈ నెల ఒకటవ తేదీ 4 నెలల చిన్న పాప మరణించింది. నాలుగు నెలల పాప చనిపోవడాన్ని జన్మించుకోలేక మానసిక వేదన కు తల్లి ఆత్మహత్యకు పాల్పడింది.మరణించిన చిన్న పాపదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు స్మశాన వాటికకు తీసుకువెళ్లినసమయంలో తల్లి ఇంట్లో ఉరేసుకోవడం బాధాకరం విషయం తెలుసుకున్న పోలీసులు శుక్రవారం ప్రమీల మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

# కిశోర బాలికల సాధికారత మనందరి బాధ్యత

## పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు కల్పలత, సుమతి



కేవీబీపురం : కిశోర బాలికల సాధికారిక మనందరి బాధ్యత అని పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్లు కల్పలత మరియు సుమతిలుజరిపారు. 2025 మే రెండవ తేదీ నుంచి 2025 జూన్ 10వ తేదీ వరకు కిశోర వికాసం వేసవి సెలవుల కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించుటకు ఆదేశించిన నేపథ్యంలో పిచ్చాటూరు ఐ సి టి ఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శోభారాణి ఆదేశాల మేరకు సూపర్వైజర్లు కల్పలత సుమతి కేవీబీపురం మండలంలోని రెండు క్లస్టర్లలో శు క్రవారం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశానుసారం కె వి బి పురం మండలంలో ఘనంగా ప్రారంభించారు. రెండవ తేదీ బాలికలు ఒకరినొకరు పరిచయ కార్యక్రమాలు లక్ష్యాలు నిర్ధారించుకోవడం ఆరవ తేదీ ఋతుక్రమం పరిశుభ్రత మరియు లైంగిక విద్య 9వ తేదీ పునరుత్పత్తి ఆరోగ్యం



బాల్యవివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలు 13వ తేదీ బాలల హక్కుల రక్షణ చట్టం గురించి అవగాహన 16వ తేదీ కౌమార దశలో రక్తహీనత బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు 20వ తేదీ ఆడపిల్లల పట్ల లింగ వివక్ష మరియు అసమానతలు 23వ తేదీ ఉన్నత విద్య నైపుణ్యాలు మరియు క్యారియర్ మార్గ దర్శకత్వంపై శిక్షణ 27వ తేదీ సాయిపరి నేరాలు ఆన్లైన్ భద్రత మరియు వివిధ సమస్యల ను ఎదుర్కోవడం పై శిక్షణ 30వ తేదీ కౌమార బాలికల నాయకత్వం మరియు సాధికారిక పై శిక్షణ జూన్ 6వ తేదీ శారీరక వ్యాయామం క్రీడలు మరియు ఆటల ప్రాముఖ్యత పై శిక్షణ పదవ తేదీ బాల్యవివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలు మరియు నివారణ పై శిక్షణ ఉంటుందని సూపర్వైజర్లు కల్పనత సుమతి లు తెలిపారు ప్రారంభం రోజు శుక్రవారం కిశోర బాలికలులక్ష్యాలు నిర్ధారించుకోవడంపై శిక్షణ కార్యక్రమాన్ని పలు అంగన్వాడి కేంద్రాల్లో వైభవంగా ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతుల్లో కిశోర బాలికలు ఈ శిక్షణ తరగతులను ఉపయోగించు కోవాలని తెలిపారు.

# ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం వచ్చేలా సమగ్ర విచారణ చేపట్టండి.

## ఇందిరానగర్ పంచాయతీలో తిరుపతి డివిల్పిఓ సురేశ్ ప్రత్యేక విచారణ.



వరదయ్యపాలెం,: కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్(సీసీఆర్)ఉభయ తెలుగు రాష్ట్రాల్లో స.హచట్టం 2005 పై ప్రజల్లో అవగాహన కల్పిస్తుంది.అందులో భాగంగా 2023 ఆగస్టు 21 న ఇందిరానగర్ పంచాయతీ లోని నిధులు వినియోగం పై అప్పటి స్పందన కార్యక్రమంలో సీసీఆర్ రాష్ట్ర వాలంటీర్ సభ్యురాలు అడిపూడి ఆషా వినతిపత్రం సంపర్పించారు.గడువు ముగిసే లోపుగా ప్రభుత్వానికి అప్పటి పంచాయతీ కార్యదర్శి అందించిన నివేదికలో, అంతా సవ్యంగా ఉన్నట్టు తెలిపారు.దీనిపై మరోసారి విచారణ కోరుతూ,అప్పటి డీపీఓ రాజశేఖర్ విచారణ చేయగా,అర్జీదారు అసంతృప్తి చెందడం జరిగింది.అనంతరం,గూడూరు డివిల్పిఓ విచారణ,జిల్లా పీడీ శ్రీనివాస్ ప్రసాద్ విచారణ,మరోసారి త్రీమెన్ కమిటీ ద్వారా విచారణ జరిపారు.దీనిపై ఇందిరానగర్ సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేస్తూ ప్రస్తుత డీపీఓ సుశీలదేవి ఆదేశాలిచ్చారు.మూడు నెలలు సమయం ముగిసిన తర్వాత మరల చెక్ పవర్ రద్దును పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేశారు.శుక్రవారం మే2 న ప్రత్యేక విచారణ అధికారిగా తిరుపతి డివిల్పిఓ సురేశ్ విచారణకు హాజరై పూర్వపు సర్పంచ్ రసూల్, ప్రస్తుత సర్పంచ్ సల్ల వీరభద్రయ్య,పూర్వపు పంచాయతీ కార్యదర్శులు చిట్టిబాబు,నరేష్,తిరుమల, హబీబ్,అర్జీదారు ఆడిపూడి ఆశా, ఇందిరానగర్ పౌరులు కొందరు హాజరు కాగా,అందరి సమక్షంలో విచారణ కొనసాగించారు.ఈ సందర్భంగా ఒకప్పుడు సుమారు 30 లక్షల రూపాయలకు చెందిన రికార్డులేవని లిఖిత పూర్వకంగా ఇవ్వడం,మరోసారి రికార్డులు ఉండడం పలు అనుమానాలకు తావిచ్చిందని ఆశా తెలిపారు.లబ్ధిదారుల ఖాతాలో కాకుండా,కొందరి సొంత ఖాతాలోకి నగదు బదిలీ చేయడంపై ఆమె విమర్శలు కురపించారు.అప్పుడు లేని రికార్డులు,మరల ఎలా వచ్చిందని ఆశా ప్రశ్నించారు.విచారణ కు హాజరైన వారి వద్దనుండి లిఖిత పూర్వక స్టేట్మెంట్ లను విచారణ అధికారి తీసుకుని,తగిన సమయంలో నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి అందజేస్తానని అన్నారు.ఈ సందర్భంలో పంచాయతీ కార్యదర్శులకు రికార్డుల నిర్వహణ పట్ల శిక్షణ అవసరం అని,ప్రతి పంచాయతీ కార్యాలయంలో స.హ చట్టం 2005 బోర్డులు ఏర్పాటు చేయాలని,పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని,ప్రభుత్వంకు ఇచ్చే ప్రజలు ఇచ్చే అర్జీలు సక్రమంగా పరిశీలించి,అర్జీదారులకు సరైన పరిష్కారం చూపి,ప్రభుత్వ విధానం పై ప్రజలకు నమ్మకం పెంచే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని డీవీఎంసీ మెంబెర్,కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ రాష్ట్ర ప్రతినిధి గుత్తి త్యాగరాజు,ప్రత్యేక విచారణ అధికారి డివిల్పిఓ సురేశ్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి చిరంజీవి,ఈఓ బసిరెడ్డి,పిఎస్ లు సుబ్రహ్మణ్యం,ధనుంజయ,గ్రామస్థులు భాస్కరెడ్డి, వెంకటేష్ యాదవ్,శ్రీనివాసులునాయుడు, కళావతమ్మ, ధరణి, మునిలక్ష్మి, పాండూరు భాస్కర్ రెడ్డి,సిఎల్ఎన్ పల్లివెంకటపతి, బిఎన్ కండ్రిగ మండలం,తలరివెట్టు ఎంపీటీసీ కుమారుడు చలపతి, తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో కార్పొరేట్ యుద్ధం!



'మావోయిస్టులపై అంతిమ యుద్ధం' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను చేపట్టింది. అడవంతా పోలీసు క్యాంపులతో నింపేసింది. వేలాది పారామిలటరీ బలగాలు, గ్రేహౌండ్స్ దళాలతో దండకారణ్యాన్ని కొన్ని రోజులుగా జల్లెడ పడుతున్నది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆయుధాలతో అడవి అణువణువునూ శోధిస్తున్నది. ఆదివాసీ గూడేలను తగలబెడుతున్నది. నిర్దాక్షిణ్యంగా ఎన్‌కౌంటర్ పేరిట పచ్చని అడవిలో నెత్తురుటేర్లను పారిస్తున్నది. మావోయిస్టులను.. అమాయక ఆదివాసీ తెగలను ఊచకోత కోస్తున్నది. మారణహోమాన్ని సృష్టిస్తున్నది. మానవహక్కుల హననానికి పాల్పడుతున్నది. హింసతో, అణచివేతతో అడవిలో కల్లోలం రేపుతున్నది. గతేడాది జనవరిలో ప్రారంభమైన ఆపరేషన్ కగార్‌లో అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 500 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారంటే ఎంతటి భీతావహ పరిస్థితి నెలకొన్నదో అర్థం చేసుకోవచ్చు. మానవ హక్కుల ఉల్లంఘన ఏ తీరుగా సాగుతున్నదో ఒక అంచనాకు రావచ్చు. మరోవైపు దండకారణ్యంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని, ఆదివాసులపై జరుగుతున్న దాడిని నిలిపివేయాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ పౌరసమాజం నుంచి అంతే స్థాయిలో డిమాండ్ పెల్లుబుకుతున్నది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రజతోత్సవ సభలో లక్షలాది జనం సాక్షిగా వేదికపై నుంచి పిలుపునివ్వడంతో రాజకీయవర్గాల్లోనూ ఒక కదలిక ప్రారంభమైంది. కానీ, కేంద్రం మాత్రం మావోయిస్టు నిర్మూలనే కాదు, అడవిలో మానవ మాత్రుడు ఉండకూడదనే ధ్యేయంతోనే ముందుకు సాగుతున్నట్టుగా స్పష్టంగా తెలిసిపోతున్నది. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతున్నది. మరింతకీ ఈ మావోయిస్టులు ఎవరు? ఎక్కడినుంచి వచ్చారు? అడవుల్లో ఎందుకు మగ్గుతున్నారు? ఆయుధాలు ఎందుకు చేపట్టారు? ఆదివాసులతో వారికి అనుబంధమెక్కడది? వారికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకున్న వైరమేమిటి? స్వజాతి జనులపై ఎందుకోసం.. ఎవరికోసం ఈ హింస? ఎవరి వికాసానికీ రక్తపాతం? ఆపరేషన్ కగార్ ఆంతర్యమేంటి? ఎవరికి లాభం? మరెవరికి నష్టం? అనే మౌలిక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వాటికి జవాబులు కూడా సుస్పష్టం. మావోయిస్టులు దిగంతాల నుంచి ఊడిపడలేదు. శత్రుదేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులు కాదు. ఈ భారతావని బిడ్డలే. మన సోదరీ సోదరులే. ప్రభుత్వాలకు, వాళ్లకు, మనకు మధ్య ఉన్నది కేవలం సిద్ధాంత వైరుధ్యమే. అది శాంతిభద్రతల సమస్య కాదు. ఒక రాజకీయ ఉద్యమం. దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ వివక్షే దానికి కారణం. సూటిగా చెప్పాలంటే భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల అమలు కోసం ఒక వర్గం తరాలుగా సాగిస్తున్న సాయుధ పోరాటం. బిర్సా ముండా, కుమ్రంభీమ్‌ల ఆశయాల ప్రతిరూపమే నూతన ప్రజాస్వామిక విప్లవం. మరెందుకు మావోయిస్టులపై ఈ ప్రభుత్వాల యుద్ధం అంటారా? దండకారణ్యం గర్భంలో దాగిన లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపద కోసం. దశాబ్దాల కిందటనే మైనింగ్ మొదలైనా అదింకా దండకారణ్యమంతటికీ విస్తరించలేదు. అందుకు ప్రధాన కారణం దండకారణ్యాన్ని పొదివి పట్టుకున్న ఆదివాసీలు. ఆ అడవిబిడ్డలకు ఆలంబనగా నిలుస్తున్న మావోయిస్టులు. అందుకే ఖనిజ సంపద దోపిడీకి ఏ అడ్డు లేకుండా చేసుకునేందుకు కార్పొరేట్‌శక్తులు, వాటి అడుగులకు మడుగులొత్తుతున్న కేంద్ర ప్రభుత్వ పాలకులు ఆ ఆదివాసీలు, మావోయిస్టుల ఏరివేతకు కుట్రపూరిత ప్రణాళికలకు సైతం దశాబ్దాల కిందటే తెరలేపాయి. ప్రపంచంలోనే అపారమైన, అత్యంత అరుదైన ఖనిజ నిల్వలకు చిరునామా మన భారతదేశం. అందులోనూ ప్రధానంగా దండకారణ్య ప్రాంతం. మన దేశంలో అటవీ విస్తీర్ణం 2.29 మిలియన్ చ.కి.మీ. ఆ మొత్తం విస్తీర్ణంలో మధ్య భారతంలోని దండకారణ్యం 9.60 శాతం. ఇక ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, పశ్చిమబెంగాల్ తదితర అతిపెద్ద రాష్ట్రాల్లో లక్షలాది చదరపు కిలోమీటర్ల పరిధిలో దండకారణ్యం విస్తరించి ఉన్నది. తెలంగాణ ప్రాంతంలో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలు, ఏపీలో తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఆ పరిధిలోకి వస్తాయి. ఈ అటవీక్షేత్రం లక్షల కోట్ల విలువైన ఖనిజ నిక్షేపాల నిలయం. ఈ దేశ జాతి సంపద. దాని విలువ దశాబ్దకాలం కిందటనే రూ.9 వేల లక్షల కోట్లని ఒక ప్రాథమిక అంచనా. ఇప్పుడది అంతకు రెట్టింపు. ఆ ఖనిజ సంపదపై దశాబ్దాల కిందటనే సామ్రాజ్యవాదుల కన్ను పడింది. 1968లో జపాన్‌కు చెందిన బైలదిల్లా కంపెనీ మైనింగ్ ప్రారంభించి ఇనుప రజను కొల్లగొట్టడం మొదలుపెట్టింది. ఆ తర్వాత టాటా పోస్కో, ఎస్సార్ జిందాల్, రియో టింటో, బీహెచ్‌ఐ, మిట్టల్, వేదాంత రిసోర్సెస్ వంటి విదేశీ కార్పొరేట్ సంస్థలు జతకలిశాయి. ఇప్పుడు ఆ ఖనిజ సంపద దోపిడీకి అదానీ, అంబానీ తదితర దేశీయ కార్పొరేట్ శక్తులు క్యూ కట్టాయి. ఆయా కంపెనీలకు జాతి సంపదను గంపగుత్తగా దోచిపెట్టేందుకు ఢిల్లీ పెద్దలు ఒప్పందాలు చేసుకున్నారు, చేసుకుంటూనే ఉన్నారు. రాబోయే మూడు దశాబ్దాల్లోగా అక్కడి ఖనిజసంపద యావత్‌ను కొల్లగొట్టే లక్ష్యంతో బడా పారిశ్రామికవేత్తలు, వారి కనుసన్నల్లో నడుస్తున్న కేంద్రం ముందుకు సాగుతున్నట్టు స్పష్టంగా తెలిసిపోతున్నది. అదిప్పుడు మరింత విశ్వరూపం దాల్చింది. కాంగ్రెస్ హయాంలో 90వ దశకంలో జన జాగరణ్ పేరిట మొదలైన ఊచకోత ఆ తర్వాత 2005లో సల్వాజుడుంగా రూపాంతరం చెందింది. ఆపై గ్రీన్‌హంట్‌గా, ఆపరేషన్ సమాధాన్ పేరిట ముందుకువచ్చింది. ఇప్పుడు ఆపరేషన్ కగార్ పేరిట కేంద్రం ఏకంగా అంతిమయుద్ధం ప్రకటించింది. యుద్ధరీతులు మారాయేమో కానీ దమననీతి మాత్రం మారలేదు. రూపమేదైనా వాటి లక్ష్యం ఒక్కటే. మైనింగ్ విస్తరింత. అందుకే అడవి పొత్తిళ్ల నుంచి ఆదివాసీల తరిమివేత. మావోయిస్టుల ఏరివేత. అదిప్పుడు విశ్వరూపం దాల్చింది. కార్పొరేట్ శక్తుల కోసం సాగిస్తున్న ఆపరేషన్ కగార్‌ను ఆపాలని, శాంతిచర్చలకు తాము సిద్ధమని మావోయిస్టులు ఇప్పటికే ప్రకటించారు. ఆ శాంతి కోసం దేశ మేధావివర్గం కూడా గళం విప్పుతున్నది. తాజాగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటనతో రాజకీయవర్గాల్లోనూ కదలిక వచ్చింది. అయినప్పటికీ కేంద్రం మాత్రం శాంతిచర్చల ఊసే ఎత్తడం లేదు. ఈ నేపథ్యంలోనే దండకారణ్యంలో శాంతి కోసం ఇప్పుడు పౌర సమాజం కూడా డిమాండ్ చేయాలి. ఎందుకంటే ఆదివాసీల విస్థాపన తర్వాత.. మావోయిస్టులను ఏరివేశాక జరగబోయేది ప్రకృతి వినాశనమే. దండకారణ్యాన్ని ఛిద్రం చేయడమే. పోయేది అడవే కదా? అడవిబిడ్డలే కదా? అని అనుకుంటే అంతకంటే పొరపాటు మరొకటి ఉండదు. భారతదేశంలో ఎక్కడా లేని జీవ వైవిధ్యానికి ఆలవాలం దండకారణ్యం. అనేక నదుల జన్మస్థానం. విస్తారమైన వర్షపాతానికి మూలధారం. భూగర్భజలాల పెంపులోనూ ఈ పర్వతశ్రేణులే కీలకం. లక్షల ఏండ్ల పర్యావరణ సమతుల్యతకు కేంద్రం. మరి ఖనిజ వనరుల కోసం అడవిని నరికేసి, పర్వతాలను పిప్పిచేశాక మిగిలేదంతా క్షామం. అంతేనా మైనింగ్ వ్యర్థాలతో నీరు, గాలి కాలుష్యం. వెరసి అడవంచు గ్రామాల్లో మానవ మనుగడే ఒక ప్రశ్నార్థకం. ఇదేమీ ఊహాజనితం కాదు. అమెజాన్ అడవిని నాశనం చేసుకొని నేడు తీవ్ర కరువు, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న బ్రెజిల్ దేశం ఓ సజీవ సాక్ష్యం. కరువు కాటకాలతో అల్లాడుతున్న ఆఫ్రికా ఖండంలో ఒక్కొక్క దేశం చరిత్ర చెప్తున్న సత్యం. మన దేశ నడిబొడ్డులో ఆ వినాశనం ఇప్పటికే మొదలైంది. అది క్రమంగా విశ్వరూపం దాల్చుతున్నది. అందుకే ఇప్పుడు శాంతికోసమే కాదు, భవిష్యత్తు తరాల భద్రత కోసమూ గళం విప్పాలి. కదం కదపాలి. అడవిని, ఆ అడవిని వెన్నంటి కాపాడుతున్న అడవి బిడ్డల పోరాటానికి బాసటగా నిలవాలి. అది అత్యావశ్యం. మరీ ముఖ్యంగా తెలంగాణ కర్తవ్యం. ఎందుకంటే రాష్ట్ర వరదాయినిగా నిలిచే గోదావరి జలాలకు ప్రాణాధారం. ప్రాణహిత జన్మస్థానం ఆ దండకారణ్యమే.

## ఆధ్యాత్మిక వేసవి శిక్షణ శిబిరం

# పిల్లలకు ఎంతో ఉపయోగకరం.

## స్వామి శ్రీ కృష్ణ నంద



పీలేరు :పీలేరు చిన్మయ్య మిషన్ వారు ఆధ్వర్యంలో విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరం ఏప్రిల్ 25 నుంచి మే 1 వరకు పీలేరు సదుం మార్గంలో శ్రీ సర్వోదయ విజ్ఞాన క్షేత్రంలో విద్యార్థులకు ధ్యానం సంగీతం డ్రాయింగ్ కోలాటం నాట్యం ఆటల పాటల పోటీలు భగవద్గీత పఠనం పారాయణం క్విజ్ విద్యార్థులకు శిబిరంలో నేర్పించారు. చివరి రోజు మాతృ పూజతో వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం విద్యార్థుల తల్లిదండ్రులు బంధువులతో అంగరంగ వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలతో ఆద్యంతం అలరించారు.చిన్మయ మిషన్ స్వామిశ్రీకృష్ణ నంద విద్యార్థులకు తల్లితండ్రులు గురువులు దైవం గురించి విద్యార్థులచే మాతృపూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ నిత్య దైవారాధన దీపారాధన పూజా విధానం గురించి క్లుప్తంగా తెలియజేశారు.



అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రధానం సర్టిఫికెట్ల పంపిణీ నిర్వహించారు. చివర రోజు మాతృ పూజ కోసం అధిక సంఖ్యలో మాతృమూర్తులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమంలో చిన్మయ మిషన్ మాతాజీ కోలాటం కత్తి రామలింగారెడ్డి మంగమ్మ, సర్వోదయ విజ్ఞాన క్షేత్రం సభ్యులు, చిన్మయ మిషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బొలెరో జీపుబోల్తా నాల్గురుమృతి.



ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం ఎస్ ఎన్ తాండ.బైర్లుటి గూడెంమధ్యలో బ్రేక్ ఫెయిల్ అవడంతో బోల్తా పడి బొలెరో వాహనం. బొలెరోలో ప్రయాణిస్తున్న నలుగు రు అక్కడికక్కడే మృతి. మరికొందరికి తీవ్ర గాయాలు కావడంతోన ఆత్మకూరులోని ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు. శ్రీశైలం దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో ఆదోనికి వెళ్తున్న .బోలెరో వాహనం చనిపోయిన వారు ఆదోని వాసులుగా గుర్తించిన పోలీసులు వర్షం కారణంగా బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన పడిపోయిన బొలెరో వాహనం.

## బాలబాలికలకు వేసవిలో

# ప్రత్యేక శిక్షణ :- సీడీపీఓ లలిత


## కిషోరి వికాసం వేసవి శిక్షణా కార్యక్రమంను ప్రారంభించిన సీడీపీఓ



తుగ్గలి :- కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలమేరకు వేసవి సెలవులలో బాలబాలికలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేశామని ఐసీడీయస్ సీడీపీఓ లలిత తెలిపారు. శుక్రవారం తుగ్గలి మండలం గిరిగెట్ల గ్రామపంచాయతీ సచివాలయంలో కిషోరి వికాసం వేసవి శిక్షణా కార్యక్రమంను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాలు శుక్ర,మంగళ వారాలలో ఉంటాయని తెలిపారు. మొదటి రోజు కార్యక్రమంలో బాలబాలికలు ఒకరికొకరు పరిచయం చేసుకోవడం, లక్ష్యాలను నిర్ధారించుకోవడం జరిగిందన్నారు. ఆరవ తేది మంగళవారం ఋతుక్రమం పరిశుభ్రత, లైంగిక విద్య కార్యక్రమం ఉంటుందని తెలిపారు. తొమ్మిదవ తేది శుక్రవారం పునరుత్పత్తి ఆరోగ్యం, బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావం కార్యక్రమం, పదమూడవ తేది మంగళవారం బాలల హక్కుల రక్షణ, పిఓసియస్ఓ చట్టం పై అవగాహన కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు. పదహారవ తేది శుక్రవారం కౌమార దశలో రక్తహీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇరవైవ తేది మంగళవారం ఆడపిల్లల పట్ల లింగవివక్షత, అసమానతలపై అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. ఇరవై మూడవ తేది శుక్రవారం ఉన్నత విద్య నైపుణ్యాలు, కేరీర్ మార్గదర్శకత్వం, ఇరవై ఏడవ తేది మంగళవారం సైబర్ నేరాలు, ఆన్లైన్ భద్రత, సమస్యలను ఎదుర్కోవడం పై కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు. ముప్పై వ తేది శుక్రవారం తేది ఆర్థిక అంశాలు నిర్వహణ, పొదుపు, జూన్ మూడవ తేది మంగళవారం కౌమార బాలికల నాయకత్వం, సాధికారత కార్యక్రమం ఉంతుందన్నారు. ఆరవ తేది శారీరక వ్యాయామం, క్రీడలు, ఆటల ప్రాముఖ్యత, పదవ తేది బాల్య వివాహాల వలన కలిగే దుష్ఫలితాలు, నివారణ తదితర అంశాలపై కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆమె తెలిపారు. జూన్ నాల్గవ తేది బుధవారం బాలబాలికల తల్లితండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాలలో మహిళా పోలీసులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, వైద్య అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అంబికా, త్రివేణి, మహిళా పోలీస్ త్రివేణి, ఏఎన్ఎం నాగమణి, అంగన్వాడీ టీచర్స్ చిట్టెమ్మ, అనసూయమ్మ మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇకపై అమెరికా మార్కెట్‌లో విక్రయించే ఐఫోన్‌ల తయారీ భారత్‌లోనే..!



అమెరికా, చైనా దేశాల మధ్య టారిఫ్‌ల యుద్ధం మరింత ముదురుతోంది. ఈ నేపథ్యంలో ఈ టారిఫ్‌ల నుంచి తప్పించుకునేందుకు దిగ్గజ సంస్థ యాపిల్ ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతోంది. ఇందులో భాగంగానే అమెరికా మార్కెట్లో విక్రయించే ఐఫోన్ల తయారీకి సంబంధించిన పూర్తి అసెంబ్లీని భారత్‌కు తరలించాలని కంపెనీ యోచిస్తోంది. వచ్చే ఏడాది సాధ్యమైనంత తొందరగానే అమెరికా ఫోన్‌లకు సంబంధించిన యాపిల్ ఐఫోన్ అసెంబ్లీ భారత్‌కు తరలివచ్చే అవకాశం ఉంది. ఈ విషయాన్ని పలు ఆంగ్ల మీడియా కథనాలు స్పష్టం చేస్తున్నాయి. 2026 నాటికి అమెరికా మార్కెట్ కోసం తయారు చేసే ఐఫోన్ల తయారీ ప్రక్రియ మొత్తం భారత్ కేంద్రంగానే జరిగేలా యాపిల్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మీడియా రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఇప్పటివరకు అమెరికా వెలుపల తయారు చేస్తున్న ఐఫోన్లలో భారత్ వాటా 14 శాతం కాగా, దాదాపు 80 శాతం ఐఫోన్‌లు చైనాలోనే తయారవుతున్నాయి. ఇప్పుడు సుంకాల నేపథ్యంలో యాపిల్‌పై అదనపు భారం పడనుంది. చైనా నుంచి అమెరికాకు దిగుమతి చేసుకుంటే 145% పన్ను కట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఫలితంగా చైనా, భారత్‌లలో తయారయ్యే ఐఫోన్ల ధరల మధ్య అమెరికా మార్కెట్‌లో భారీ వ్యత్యాసం ఉండనుంది. చైనాతో పోలిస్తే భారత్‌లో తయారయ్యే ఐఫోన్‌ల ధరలు తక్కువగా ఉండనున్నాయి. ఈ క్రమంలోనే ఐఫోన్‌ల తయారీని భారత్‌కు మార్చాలని యాపిల్ కంపెనీ యోచిస్తోంది. అదే జరిగితే అమెరికా మార్కెట్‌లో ఇక నుంచి 'మేక్ ఇన్ ఇండియా' ఐఫోన్లే కనిపించనున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తొలిసారి ఎన్నికైనప్పుడే చైనాతో వాణిజ్య విరోధం మొదలైంది. దాంతో చైనా కాకుండా బలమైన ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా మరో దేశాన్ని ఎంచుకోవాలని యాపిల్ సహా పలు బహుళజాతి సంస్థలు భావించాయి. అదే సమయంలో స్మార్ట్‌ఫోన్లపై తయారీ ఆధారిత ప్రోత్సాహకాలు కల్పిస్తామని 2020లో భారత ప్రభుత్వం ప్రకటించింది. దాంతో యాపిల్ కంపెనీ మన దేశంలో ఐఫోన్ల అసెంబ్లింగ్‌ను ప్రారంభించింది. గత ఆర్థిక సంవత్సరంలో యాపిల్ కంపెనీ 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను భారత్‌లో తయారు చేసింది.



# సూచీల వరుస ర్యాలీకి బ్రేక్

దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. మదుపరులు ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గుచూపడంతోపాటు కార్పొరేట్ల నిరుత్సాహక ఆర్థిక ఫలితాలు సూచీలను నష్టాల్లోకి నెట్టింది. బ్లూచిప్ సంస్థల షేర్లు కుప్పకూలడం, ఆసియా-యూరప్ ఈక్విటీలు ఒడిదుడుకులకు లోనుకావడం మదుపరులను అమ్మకాలవైపు నడిపించాయి. ఫలితంగా ఏడు రోజులుగా భారీగా పుంజుకున్న సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో 400 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 315.06 పాయింట్లు కోల్పోయి 79,801.43 వద్ద ముగిసింది. మరోసూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం 82.25 పాయింట్లు కోల్పోయి 24,246.70 వద్ద స్థిరపడింది. గడిచిన ఏడు రోజుల్లో సెన్సెక్స్ 6,269.34 పాయింట్లు లేదా 8.48 శాతం, నిఫ్టీ 1,929.8 పాయింట్లు లేదా 8.61 శాతం చొప్పున పెరిగిన విషయం తెలిసిందే. కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలు మార్కెట్ల ర్యాలీకి బ్రేక్‌లు వేశాయని జియోజిట్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

**నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించడంతో ఎఫ్ఎంసీజీ దిగ్గజం హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ షేరు 4 శాతం తగ్గి టాప్ లూజర్‌గా నిలిచింది.**

**దీంతోపాటు భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, ఇన్ఫోసిస్, ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐటీసీ, కొటక్ బ్యాంక్, మారుతి, ఎస్బీఐ షేర్లు నష్టపోయాయి.**

**కానీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటర్స్, సన్‌ఫార్మా, టైటాన్, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా స్టీల్, రిలయన్స్, యాక్సిస్ బ్యాంక్, నెస్లే, ఎల్అండ్‌టీ షేర్లు లాభాల్లో ముగిశాయి.**

**రంగాలవారీగా చూస్తే రియల్టీ అత్యధికంగా 1.39 శాతం నష్టపోగా, ఎఫ్ఎంసీజీ, టెక్నాలజీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, కన్స్యూమర్, ఐటీ, పవర్ రంగ సూచీలు నష్టపోయాయి.**

# లగ్జరీ వస్తూత్పత్తుల కొనుగోళ్లపై టీసీఎస్..

రూ.10 లక్షలు కంటే విలువైన హ్యాండ్‌బ్యాగులు, చేతి గడియారాలు,
స్పోర్ట్స్‌వేర్ తదితర వస్తూత్పత్తుల కొనుగోళ్లపై వర్తింపు
స్పష్టం చేసిన ఆదాయ పన్ను శాఖ

రూ.10 లక్షలు, ఆపై విలువ కలిగిన హ్యాండ్‌బ్యాగులు, చేతి గడియారాలు, పాదరక్షలు, స్పోర్ట్స్‌వేర్ తదితర లగ్జరీ వస్తూత్పత్తుల కొనుగోళ్లపై ఇక నుంచి 1 శాతం ట్యాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్ (టీసీఎస్) వర్తిస్తుందని ఆదాయ పన్ను (ఐటీ) శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు తాజాగా ఓ నోటిఫికేషన్‌ను ఐటీ శాఖ విడుదల చేసింది. ప్రస్తుతం రూ.10 లక్షలు, ఆపై విలువైన మోటర్ వాహనాలపై 1 శాతం టీసీఎస్ పడుతున్నది. ఈ ఏడాది జనవరి 1 నుంచే ఇది అమల్లోకి వచ్చింది. గత ఏడాది జూలైలో ప్రకటించిన బడ్జెట్‌లో భాగంగా వచ్చిన ఆర్థిక చట్టం-2024 ద్వారానే దీన్ని పరిచయం చేశారు. ఈ క్రమంలో ఇకపై మరికొన్ని ఖరీదైన ఐటెమ్స్‌పైనా సదరు టీసీఎస్ ఉంటుందంటున్నాయి ఐటీ శాఖ వర్గాలు.

**టీసీఎస్ అంటే?**




ఏదైనా వస్తూత్పత్తిని అమ్మినప్పుడు దానికి సంబంధించిన చెల్లింపులు (బిల్ పేమెంట్) జరిగే సమయంలోనే కొనుగోలుదారుడి నుంచి అమ్మేవారు వసూలు చేసే ట్యాక్స్‌నే టీసీఎస్ అంటారు. అయితే కొన్నవారు ఈ పన్ను మొత్తాన్ని తమ ఐటీ రిటర్నులను దాఖలు చేసేటప్పుడు క్లెయిం చేసుకోవచ్చు. కాగా, అదనపు ఆదాయాన్ని ఆర్జించాలనే లక్ష్యంతో ఈ టీసీఎస్‌ను విధించట్లేదని, లగ్జరీ వస్తూత్పత్తులను కొనేటప్పుడు కొనుగోలుదారుడు సమర్పించే పాన్ (పర్మనెంట్ అకౌంట్ నెంబర్) వివరాలనుబట్టి ఈ లావాదేవీలను ఐటీ శాఖ గుర్తించడానికి టీసీఎస్ ఉపయోగపడుతుందని ట్యాక్స్ ఎక్స్‌పర్ట్స్ పేర్కొంటున్నారు. దీనివల్ల ఆర్థిక పారదర్శకతకు వీలుంటుందని చెప్తున్నారు.

# వచ్చే ఏడాది తులం బంగారం ధర రూ.1,53,000 అవుతుందా?



ప్రపంచ ఆర్థిక అస్థిరత, అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు, డాలర్ బలహీనపడటం బంగారం ధరల పెరుగుదలకు కారణమని యార్దేని అంటున్నారు. డాలర్ బలహీనపడటం వల్ల ఇతర కరెన్సీలలో పెట్టుబడి పెట్టే వారికి బంగారం చౌకగా మారింది. ఇది డిమాండ్‌ను పెంచింది.. అక్షయ తృతీయకు ముందే బంగారం ధర లక్ష రూపాయలను తాకింది. 2025 సంవత్సరంలో బంగారం ధరలు విపరీతంగా పెరిగాయి. 2025 చివరి నాటికి బంగారం ఔన్సుకు %వి%4,000 కు చేరుకుంటుందని యార్దేని రీసెర్చ్ అధ్యక్షుడు ఎడ్ యార్దేని విశ్వసిస్తున్నారు. వచ్చే ఏడాది అంటే 2026 లో అది ఔన్సుకు %వి%5,000 సంఖ్యను కూడా దాటవచ్చు. అంటే ఈ సంవత్సరం బంగారం రూ.1,35,000కి చేరుకోవచ్చు. 2026 సంవత్సరంలో 10 గ్రాముల బంగారం ధర రూ. 1,53,000 వరకు చేరవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఏప్రిల్ 20న, ప్రపంచ మార్కెట్లో బంగారం స్పాట్ ధర ఔన్సుకు 1.7% పెరిగి %వి%3,383.87కి చేరుకుంది. ఇది కొత్త రికార్డు. అమెరికా బంగారు ఫ్యూచర్స్ కూడా ఔన్సుకు 2% పెరిగి %వి%3,396.10కి చేరుకుంది. ఈ సంవత్సరం ఇప్పటివరకు బంగారం దాదాపు 29% రాబడిని ఇచ్చింది. గత అక్షయ తృతీయ నుండి ఇది 35% కంటే ఎక్కువ పెరిగింది.

**బంగారం ఎందుకు ఖరీదైనది అవుతోంది?**

ప్రపంచ ఆర్థిక అస్థిరత, అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు, డాలర్ బలహీనపడటం బంగారం ధరల పెరుగుదలకు కారణమని యార్దేని అంటున్నారు. డాలర్ బలహీనపడటం వల్ల ఇతర కరెన్సీలలో పెట్టుబడి పెట్టే వారికి బంగారం చౌకగా మారింది. ఇది డిమాండ్‌ను పెంచింది. చాలా దేశాలు డాలర్‌ను సురక్షితమైన ఆస్తిగా పరిగణించడం లేదని, బదులుగా బంగారాన్ని దాచుకుంటున్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా అమెరికాతో సంబంధాలు బలహీనంగా ఉన్న దేశాలని చెప్పారు. దీనితో పాటు ప్రపంచంలోని చాలా కేంద్ర బ్యాంకులు కూడా బంగారాన్ని వేగంగా కొనుగోలు చేస్తున్నాయి. ఈ ధోరణి కొనసాగుతుందని యార్దేని భావిస్తున్నారు. నేటి అస్థిర వాతావరణంలో పోర్ట్‌ఫోలియోలో బంగారం ఉండటం ముఖ్యం. ఇది స్టాక్, బాండ్ మార్కెట్ల అనిశ్చితి నుండి రక్షించడానికి సహాయపడుతుంది. అయితే ఇటీవలి కాలంలో ధరలు బాగా పెరిగాయని, దీని వల్ల సమీప భవిష్యత్తులో స్వల్ప తగ్గుదల సంభవించవచ్చని, అయితే పెట్టుబడికి ఇది మంచి అవకాశంగా ఆయన పేర్కొన్నారు. అధ్యక్షుడు ట్రంప్ జూలై 1 వరకు కొన్ని సుంకాలను వాయిదా వేసారని, మార్కెట్ త్వరలో శుభవార్త అందుకుంటుందని ఇది సంకేతం కావచ్చని ఆయన అన్నారు.

# ఇంట్లో ఎంత బంగారం, నగదు ఉంచుకోవచ్చు.. నిబంధనలు ఏమిటి..?



మీడియా నివేదికల ప్రకారం, ఇంట్లో నగదు ఉంచుకోవడంపై ఆదాయపు పన్ను శాఖ ఎటువంటి పరిమితిని విధించలేదు. దీని అర్థం మీరు ఇంట్లో ఎంత నగదునైనా ఉంచుకోవచ్చు. ముఖ్యమైన విషయం ఏమిటంటే అధిక మొత్తంలో డబ్బు ఉన్నట్లయితే దానికి.. ఆదాయపు పన్ను శాఖ ఒకరి ఇల్లు లేదా కార్యాలయంపై దాడి చేసి పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు మీరు చాలాసార్లు వినే ఉంటారు. అలాంటి సందర్భాలలో కొన్నిసార్లు నగదు, నగలు స్వాధీనం చేసుకుంటారు. కొన్నిసార్లు ఆ వ్యక్తిని కూడా అరెస్టు చేస్తారు. ఇది ప్రజల మనస్సులలో అనేక ప్రశ్నలను లేవనెత్తుతుంది. ఇంట్లో అదనపు నగదు లేదా ఆభరణాలను ఉంచుకోవడం చట్టబద్ధంగా నేరమా? దీన్ని మనం ఇంట్లో ఉంచుకోగలిగితే, మనం ఎంత ఉంచుకోగలం? దాని గురించి తెలుసుకుందాం.

**ఇంట్లో నగదు ఉంచడానికి నియమాలు:**

మీడియా నివేదికల ప్రకారం, ఇంట్లో నగదు ఉంచుకోవడంపై ఆదాయపు పన్ను శాఖ ఎటువంటి పరిమితిని విధించలేదు. దీని అర్థం మీరు ఇంట్లో ఎంత నగదునైనా ఉంచుకోవచ్చు. ముఖ్యమైన విషయం ఏమిటంటే అధిక మొత్తంలో డబ్బు ఉన్నట్లయితే దానికి సంబంధించిన ఆధారాలు ఉండాలి. దీన్ని మీ ఆదాయపు పన్ను రిటర్న్‌లో పేర్కొనాలి. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్లు 68 నుండి 69%దీ% వరకు మూలం లేని ఆదాయానికి సంబంధించిన నిబంధనలు ఉన్నాయి. మీరు నగదు మూలాన్ని వివరించలేకపోతే, దానిని మూలం లేని ఆదాయంగా పరిగణిస్తారు. దానిపై భారీ జరిమానా విధించవచ్చు. దీనిపై దాదాపు 78 శాతం పన్ను విధించే అవకాశం ఉంటుంది.

**ఇంట్లో ఎంత బంగారం ఉంచుకోవచ్చు!**

భారతదేశంలో ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం.. ఇంట్లో బంగారాన్ని ఉంచుకోవడానికి ఒక పరిమితిని నిర్ణయించారు. దీని ప్రకారం, ఇంట్లో పురుషులు, మహిళలకు ఈ పరిమితి భిన్నంగా ఉంటుంది. %జదీఱ% (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్) నిబంధనల ప్రకారం.. మీరు ఇంట్లో కొంత మొత్తంలో బంగారాన్ని మాత్రమే ఉంచుకోవచ్చు. మీరు నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ బంగారాన్ని ఉంచుకుంటే మీరు దానికి రుజువును అందించాలి. బంగారం కొనుగోలుకు సంబంధించిన రసీదులు మొదలైనవి కూడా మీ వద్ద ఉండాలి.

**మహిళలు ఎంత బంగారం ఉంచుకోవచ్చు?**

ఆదాయపు పన్ను చట్టం ప్రకారం.. వివాహిత మహిళలు ఇంట్లో 500 గ్రాముల వరకు బంగారం ఉంచుకోవచ్చు. పెళ్లికాని మహిళలకు బంగారం ఉంచుకునే పరిమితిని 250 గ్రాములుగా నిర్ణయించారు. అయితే పురుషులు 100 గ్రాముల బంగారాన్ని మాత్రమే ఉంచుకోవడానికి అనుమతి ఉంది.

# శరీరంలో మంట తగ్గించాలంటే.. ఖరీదైన మందులకు బదులుగా ఈ మొక్కతో చెక్!





శరీరంలో మంట ఎక్కువ కాలం కొనసాగితే, అది అనేక అవయవాలను దెబ్బతీస్తుంది. కానీ వాపు చాలా కాలం పాటు కొనసాగితే, అది ప్రమాదకరం కావచ్చు. అల్లోపతిలో వాపు తగ్గించడానికి మందు ఇస్తారు. కానీ బర్డాక్ మొక్కలో కనిపించే ఆర్కిటిజెనిన్ శరీరం నుండి వచ్చే మంటను తగ్గిస్తుంది. ఈ వాదన పతంజలి పరిశోధనలో వెల్లడైంది. శరీరంలో వాపు అనేది ఒక సాధారణ ప్రక్రియ. ఇది గాయం, ఇన్ఫెక్షన్ లేదా ఇతర ఆరోగ్య సమస్యలకు ప్రతిస్పందనగా శరీరంలో సంభవిస్తుంది. కానీ వాపు చాలా కాలం పాటు కొనసాగితే, అది ప్రమాదకరం కావచ్చు. దీనివల్ల గుండె జబ్బుల నుండి ఆర్థరైటిస్ వరకు ప్రమాదం ఉంది. అల్లోపతిలో వాపు తగ్గించడానికి మందులు ఇస్తారు. అయితే, వీటి వల్ల అనేక దుష్ప్రభావాలు కూడా ఉంటాయి. కానీ బర్డాక్ మొక్కలో కనిపించే ఆర్కిటిజెనిన్ శరీరం నుండి వచ్చే మంటను కూడా తగ్గిస్తుందని మీకు తెలుసా..? ఈ మొక్క దేశంలోని అనేక ప్రాంతాలలో సులభంగా కనిపిస్తుంది. ఇది వాపు వల్ల కలిగే ఎలాంటి వ్యాధిని కూడా నియంత్రించగలదు. ఈ సమాచారం పతంజలి మూలికా పరిశోధన విభాగం, పతంజలి పరిశోధన సంస్థ, హరిద్వార్ పరిశోధనలో వెల్లడైంది. పతంజలి పరిశోధన గవిన్ పబ్లిషర్స్ జర్నల్‌లో ప్రచురించడం జరిగింది. ఈ పరిశోధన ప్రధాన పరిశోధకుడు పతంజలికి చెందిన ఆచార్య బాలకృష్ణ. ఆర్కిటిజెనిన్ అనేది అనేక మొక్కలలో, ముఖ్యంగా బర్డాక్ (ఆర్కిటియం లాప్పా)లో కనిపించే సహజ లిగ్నిన్ సమ్మేళనం అని పరిశోధనలో తేలింది. దీంతో పాటు, ఇది సాసురియా ఇన్వోలుక్రటా వంటి మొక్కలలో కూడా కనిపిస్తుంది. ఆర్కిటిజెనిన్ యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ వైరల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలో ఉన్న ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించే, శరీరంలో కణాలు వేగంగా పెరగకుండా నిరోధించే యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది.

**శరీరానికి వాపు ఎలా ప్రమాదకరం?**

శరీరంలో మంట ఎక్కువ కాలం కొనసాగితే, అది ఆర్థరైటిస్, అల్జీమర్స్, పార్కిన్సన్స్, గుండె జబ్బులు, న్యూరో-డీజెనరేటివ్ డిజార్డర్లకు కారణమవుతుంది. ఆర్కిటిజెనిన్ శరీరంలో %చీఖీ-?దీ% ని నిరోధిస్తుందని, తద్వారా వాపు తగ్గుతుందని పరిశోధనలో తేలింది. ఆర్కిటిజెనిన్ ప్రో-ఇన్ఫ్లమేటరీ సైటోకిన్‌లను కూడా తగ్గిస్తుంది. ఇది ఆక్సీకరణ ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. ఇది అనేక రకాల ఎంజైమ్‌లను కూడా నియంత్రిస్తుంది. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ తగ్గింపు కీళ్ల నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. న్యూరో-డీజెనరేటివ్ రుగ్మతల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది ప్రారంభ ఫలితం అని పతంజలి పరిశోధన చెబుతోంది. ప్రస్తుతం ఈ పరిశోధన ఎలుకలపై జరిగింది. అటువంటి పరిస్థితిలో, ఆర్కిటిజెనిన్ ప్రయోజనాలకు సంబంధించి పెద్ద ఎత్తున క్లినికల్ ట్రయల్స్ నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఆర్కిటిజెనిన్ ఫార్మకోకైనటిక్స్ పై మరింత పరిశోధన అవసరం. దాని భద్రతా ప్రొఫైల్, మానవులపై దాని ప్రభావాల గురించి మరింత తెలుసుకోవాల్సి ఉంది.

# రూ.345తో 60 రోజుల వ్యాలిడిటీ.. ఉత్తమ రీఛార్జ్ ప్లాన్స్..!



మీరు తక్కువ ఖర్చుతో దాదాపు 2 నెలల పాటు ఉండే రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, మీరు మళ్లీ మళ్లీ రీఛార్జ్ చేసే ఇబ్బందిని నివారించగలిగితే, జియో, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్‌లు మీ ఎంపిక కావచ్చు.. తక్కువ డబ్బుతో దాదాపు 2 నెలల పాటు ఉండే ప్లాన్ కోసం వెతుకుతుంటే, ఈ ప్రత్యేక జాబితాను చూడండి. ఈ ప్లాన్‌ల ప్రారంభ ధర రూ. 345. అంటే మీరు రూ. 6 కంటే తక్కువ ధరకే ప్రతిరోజూ డేటా, కాల్‌లను ఆస్వాదించవచ్చు.

**చౌకైన 60 రోజుల ప్లాన్‌లు**

మీరు తక్కువ ఖర్చుతో దాదాపు 2 నెలల పాటు ఉండే రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, మీరు మళ్లీ మళ్లీ రీఛార్జ్ చేసే ఇబ్బందిని నివారించగలిగితే, జియో, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్‌లు మీ ఎంపిక కావచ్చు. ఈ ప్లాన్‌ల ప్రారంభ ధర రూ. 345. అంటే మీరు రూ. 6 కంటే తక్కువ ధరకే రోజువారీ డేటా, కాల్‌లను ఆస్వాదించవచ్చు.

**బీఎస్ఎన్ఎల్ రూ.345 ప్లాన్**

రూ.345 ప్లాన్‌లో మీరు పూర్తి 60 రోజుల చెల్లుబాటును పొందుతారు. ఈ ప్లాన్‌లో మీరు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. దీనితో పాటు ఈ ప్లాన్ ప్రతిరోజూ 1%+దీ% డేటా, రోజుకు 100 ఉచిత %ూవీ% ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. ఈ ప్లాన్ రోజువారీ ధర రూ.5.75.

**ఎయిర్‌టెల్ రూ.619 ప్లాన్:**

ఎయిర్‌టెల్ ఈ రూ.619 ప్లాన్ 60 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ రోజుకు 2.5%+దీ% డేటా ప్రయోజనాన్ని అందిస్తుంది. దీనితో పాటు, 60 రోజుల చెల్లుబాటుతో ఉన్న ఈ ప్లాన్‌లో వినియోగదారుడు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. ఈ ప్లాన్ రోజుకు 100 ఉచిత %ూవీ% ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది.

**ఎయిర్‌టెల్ రూ.649 ప్లాన్**

ఈ ఎయిర్‌టెల్ ప్లాన్ 56 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారుడు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందుతారు. దీనితో పాటు రోజుకు 100 ఉచిత %ూవీ%ల ప్రయోజనం కూడా లభిస్తుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు రోజుకు 2%+దీ% డేటా ప్రయోజనాన్ని పొందుతారు.

**బీఎస్ఎన్ఎల్ రూ.347 ప్లాన్**

రూ.347 ప్లాన్ కూడా మీకు ఉత్తమ ఎంపిక. ఈ ప్లాన్‌లో మీకు 56 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. ఈ ప్లాన్‌లో మీకు అపరిమిత ఉచిత కాలింగ్ ప్రయోజనం లభిస్తుంది. దీనితో పాటు మీరు ప్రతిరోజూ 2%+దీ% డేటా, రోజుకు 100 ఉచిత %ూవీ% ల ప్రయోజనాన్ని కూడా పొందుతారు.

# ఏఐతో ఉద్యోగాల ఊచకోత?



కృత్రిమ మేధ లేదా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (క్లుప్తంగా ఏఐ) ఇటీవలి కాలంలో జనోపయోగంలోకి వచ్చిన అత్యాధునిక సాంకేతికత. సాంఘిక మాధ్యమాల్లో వింత వింత ఫొటోలు, వీడియోల రూపంలో ఇది వినోదం కలిగిస్తున్నది. అయితే కృత్రిమ మేధ అనేది అంత సరదా సంగతేమీ కాదని, రాబోయే రోజుల్లో దీనివల్ల పెను ముప్పే ఎదురు కాబోతున్నదనే హెచ్చరికలు అంతకంతకూ తీవ్రతరమవుతున్నాయి. ముఖ్యంగా ఉపాధి నష్టాలపై మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్, అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా చేసిన వ్యాఖ్యలు ఐటీ, దాని అనుబంధ రంగాల్లో ఆందోళనకు దారితీశాయి. ఏఐ సృష్టించబోయే సునామీలో కోట్లాది ఉద్యోగాలు గల్లంతైపోతాయనేది వారి జోస్యాల సారాంశం. గత వందేండ్లలో ఎన్నడూ చూడని ఉపాధి ఉత్పాతం చూడబోతున్నట్టు గేట్స్ ఓ బీభత్స భయానక దృశ్యాన్ని ఆవిష్కరించారు. వివిధ అంచనాల ప్రకారం ఏఐ దెబ్బతో 2030 నాటికి 40 కోట్ల నుంచి 80 కోట్ల దాకా ఉద్యోగాలు గల్లంతైపోతాయి. ఈ కోణంలో చూస్తే ఏఐ అనేది ఉద్యోగాలను అమాంతంగా మింగేసే విపత్కర అదృశ్యశక్తిగా కనిపిస్తుంది. ఐటీ పరిశ్రమలో, విశేషించి, ఎంట్రీ లెవల్ ఉద్యోగాలు కనుమరుగవుతున్నాయి. ఉద్యోగులు జాబ్స్ కోల్పోతున్నారు. కొత్త ఉద్యోగాలు ఏర్పడటం లేదు. అతి త్వరలో కోడింగ్ ఉద్యోగాల్లో చాలామేరకు కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తున్నది. భారతదేశంలో ఆర్థిక వృద్ధికి చాలా కాలంగా మూలస్తంభంగా ఉన్న ఐటీ రంగం, లక్షలాది మందికి స్థిరమైన, అధికాదాయ ఉద్యోగాలను సమకూరుస్తున్నది. ఇకముందు ఈ పరిస్థితి ఉండకపోవచ్చు. అయితే, మానవ చరిత్రలో ఇలాంటి సంధి దశ పూర్తిగా కొత్త సంగతేమీ కాదు. పారిశ్రామిక విప్లవంతో చేతివృత్తులు కల్లోలం కావడం మొదలుకొని, కంప్యూటర్ యుగం ఆవిర్భావంతో కార్యాలయాల పనితీరు సమూలంగా మారిపోవడం దాకా ఎన్నో పెనుమార్పులు ఉపాధి రంగంలో చోటుచేసుకున్నాయి.అయితే, కాలానుగుణంగా వచ్చే మార్పులను, మరీ ముఖ్యంగా సాంకేతిక ఊర్ధ్వ గమనం వల్ల కలిగే ప్రకంపనలు మొదటగా ఆందోళన కలిగించినప్పటికీ, అవి సర్దుకున్న తర్వాత సకలజనులకూ మేలే జరుగుతుందనేది చరిత్ర అనుభవం. ఏఐతో వచ్చే మార్పు అనేది కేవలం ఉద్యోగాలు పోవడానికి సంబంధించినదే కాదు. విద్య, వైద్యం వంటి ఐటీయేతర రంగాల తీరుతెన్నులూ మారిపోతాయి. విజ్ఞానం విశ్వవ్యాప్తమై అందరికీ అందుబాటులోకి వస్తుందని వినిపిస్తున్నది. ఇది ఏఐ అనే నాణేనికి మరోవైపు చూపే సానుకూల పరిణామమే అవుతుందని భావించవచ్చు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) అంచనా ప్రకారం 2027 నాటికి 8.3 కోట్ల ఉద్యోగాలు ఏఐ వల్ల గల్లంతైపోతే, అదే ఏఐ విస్తరణ కారణంగా 6.9 కోట్ల ఉద్యోగాలు కల్పించబడుతాయి. అంటే నికర ఉపాధి నష్టం 1.4 కోట్ల ఉద్యోగాలు. ఇక ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ 2025 నివేదిక ప్రకారం 2030 నాటికి నికరంగా 7.8 కోట్ల ఉద్యోగాలు పెరుగుతాయి. ఇక్కడ ఒక్కటి గుర్తుంచుకోవాలి. పాత నీరు పోయి కొత్త నీరు వచ్చినట్టుగా పాత నైపుణ్యాలకు కాలం చెల్లిపోయి, కొత్త నైపుణ్యాల అవసరం ఏర్పడుతుంది. ఎంత త్వరగా నూతన నైపుణ్యాలు సంతరించుకుంటే అంత మంచిదనే సూత్రాన్ని ఒంట పట్టించుకుంటే మేలు.

# బ్లడ్ క్యాన్సర్ ఎలా వస్తుంది..? లక్షణాలు ఏమిటి..? ఏమేం చికిత్సలు చేస్తారు..?



ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ బారిన పడి ఏటా ఎన్నో కోట్ల మంది చనిపోతున్నారు. క్యాన్సర్‌ను ఆరంభ దశలో గుర్తించలేకపోతున్నారు. దీంతో క్యాన్సర్ ముదిరి చివరకు ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే క్యాన్సర్‌లో అనేక రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. అందులో బ్లడ్ క్యాన్సర్ కూడా ఒకటి. దీన్నే లుకేమియా, లింఫోమా, మైలోమా అని పలు రకాల పేర్లతో పిలుస్తారు. క్యాన్సర్లు ఏర్పడే భాగం, కణాలు వృద్ధి చెందే తీరును బట్టి బ్లడ్ క్యాన్సర్‌ను ఇలా విభజించారు. అయితే బ్లడ్ క్యాన్సర్ వచ్చేందుకు పలు కారణాలు ఉంటాయి. జన్యు సంబంధ లోపాల వల్ల బ్లడ్ క్యాన్సర్ వస్తుంది. కొందరికి పుట్టుకతోనే జన్యు లోపాలు ఏర్పడుతుంటాయి. ఇవి బ్లడ్ క్యాన్సర్‌కు దారి తీస్తాయి. అలాగే కుటుంబంలో ఎవరికైనా ఈ తరహా క్యాన్సర్ ఉంటే వారి పిల్లలకు లేదా ముందు తరాల వారికి క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

### కారణాలు..

ఇక ఆటో ఇమ్యూన్ వ్యాధులు ఉన్నవారికి కూడా క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయి. అయితే క్యాన్సర్ ఎలా వస్తుంది.. అన్న కారణాలను మాత్రం ఇప్పటికీ పరిశోధకులు సరిగ్గా చెప్పలేకపోతున్నారు. కానీ క్యాన్సర్ వచ్చిందంటే మన శరీరం మనకు ముందస్తుగానే పలు లక్షణాలు, సంకేతాలను తెలియజేస్తుంది. అవేమిటంటే.. ఉన్నట్లుండి సడెన్‌గా బరువు తగ్గిపోవడం క్యాన్సర్ ప్రధాన లక్షణాల్లో ఒకటి. ఎలాంటి డైట్ లేదా మెడిసిన్‌ను వాడకపోయినా ఉన్నట్లుండి సడెన్‌గా బరువు తగ్గుతుంటే దాన్ని క్యాన్సర్ లక్షణంగా అనుమానించాలి. అలాగే రాత్రి పూట నిద్ర సరిగ్గానే తగినన్ని గంటలపాటు పోయినా కూడా ఉదయం లేవగానే తీవ్రమైన అలసట, నీరసం ఉంటున్నా వాటిని కూడా క్యాన్సర్ లక్షణాలుగానే అనుమానించాలి.


### లక్షణాలు..

కొందరికి చిన్న పనిచేసినా విపరీతమైన అలసట వస్తుంది. నీరసం కూడా ఉంటుంది. ఇలా తరచూ జరుగుతుంటే దాన్ని క్యాన్సర్‌గా అనుమానించాలి. అలాగే క్యాన్సర్ ఉన్నవారిలో తరచూ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. రోగ నిరోధక శక్తి తగ్గడమే ఇందుకు కారణం. తరచూ ఇన్‌ఫెక్షన్లు వస్తూ అవి తగ్గకపోతుంటే దాన్ని కూడా క్యాన్సర్‌గా భావించాలి. అలాగే బ్లడ్ క్యాన్సర్ ఉన్నవారిలో చాలా సులభంగా రక్త స్రావం అవుతుంది. తరచూ ముక్కు లేదా నోరు నుంచి రక్తం పడుతుంది. చిన్న గాయం అయినా కూడా రక్తస్రావం అధికంగా జరుగుతుంది. ఈ లక్షణాలు ఉంటే అది కచ్చితంగా బ్లడ్ క్యాన్సర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అలాగే క్యాన్సర్ ఉన్నవారికి రాత్రి పూట విపరీతంగా చెమటలు పడుతుంటాయి. శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుంది. శరీరంలో ఆయా భాగాల్లో వాపులు, నొప్పులు వస్తుంటాయి. జ్వరం కూడా ఎక్కువగానే ఉంటుంది.

### జాగ్రత్త అవసరం..

ఈ లక్షణాలు ఎవరిలో అయినా కనిపిస్తుంటే దాన్ని క్యాన్సర్‌గా అనుమానించాలి. వెంటనే డాక్టర్‌ను కలిసి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి. ఒక వేళ క్యాన్సర్ ఉన్నట్లు తేలితే ముందుగానే చికిత్స తీసుకుని ప్రాణాలను నిలబెట్టుకోవచ్చు. క్యాన్సర్‌ను ఆరంభ దశలో గుర్తిస్తే చికిత్స తీసుకోవడం, దాన్ని నయం చేసుకోవడం, మళ్లీ రాకుండా చూసుకోవడం చాలా సులభతరం అవుతుంది. దీంతో ప్రాణాపాయం రాకుండా అడ్డుకోవచ్చు. క్యాన్సర్ కు గాను వైద్యులు వివిధ రకాల చికిత్సలను అందిస్తుంటారు. కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, ఇమ్యూనో థెరపీ, టార్గెటెడ్ థెరపీ, స్టెమ్ సెల్ థెరపీ, యాక్టివ్ మానిటరింగ్, సర్జరీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. డాక్టర్లు క్యాన్సర్ తీవ్రతను బట్టి భిన్న రకాల చికిత్సలను అందిస్తారు. క్యాన్సర్ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే మాత్రం ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స తీసుకోవాలి. దీంతో ప్రాణాలను కాపాడుకోవచ్చు.


# భారత్ వైఖరిని ఖండిస్తూ పాకిస్థాన్ సేనేట్‌లో తీర్మానం



పెహల్గామ్ దాడితో పాకిస్థాన్‌కు లింకున్నట్లు భారత్ చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ.. ఇవాళ పాకిస్థాన్ సేనేట్ లో ఏకగ్రీవ తీర్మానం చేశారు. కశ్మీర్‌లోని పెహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. తమ దేశంపై ఆరోపణలు చేయడాన్ని భారత్ ఆపాలని నేషనల్ సెక్యూర్టీ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని తీర్మానంలో పేర్కొన్నారు. డిప్యూటీ ప్రధాని ఇషాక్ దార్ ఆ తీర్మానం ప్రవేశపెట్టారు. పాకిస్థాన్ పూర్తి సామర్థ్యంతో ఉన్నదని, తమ నేలను కాపాడేకునేందుకు సిద్ధంగా ఉందని, జల ఉగ్రవాదమైనా, సైనిక కవ్వింపు అయినా.. ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు దార్ తెలిపారు. అమాయకుల ప్రాణాలు తీయడం పాకిస్థాన్ విలువలకు వ్యతిరేకమని సేనేట్ తన తీర్మానంలో పేర్కొన్నది. పెహల్గామ్ దాడితో పాకిస్థాన్‌ను లింక్ చేయడాన్ని కూడా ఆ దేశం తప్పుపట్టింది. సింధూ జలాలా ఒప్పందాన్ని సస్పెండ్ చేయడాన్ని కూడా సేనేట్ వ్యతిరేకించింది. చట్టవ్యతిరేకమైన, ఏకపక్ష నిర్ణయమని పేర్కొన్నది. పాకిస్థాన్ ప్రజలు శాంతికి కట్టుబడి ఉన్నారని, ఈ దేశ సార్వభౌమత్వానికి, భద్రతకు, ప్రయోజనాలకు భంగం కలగకుండా చూసుకుంటామన్నారు. పాకిస్థాన్‌తో పాటు విదేశీ గడ్డలపై భారత్ అనేక రకాల ఉగ్రవాదానికి పాల్పడిందని, దానికి ఆ దేశం బాధ్యత వహించాల్సి ఉంటుందని తీర్మానంలో డిమాండ్ చేశారు.

# తెలంగాణ టార్చ్ బేరర్ కేసీఆర్

బ్రదుకు కాలి,
పనికిమాలి,
రేవంత్ రెడ్డి,
శని దేవుడి రథచక్రపు
టిరుసులలో పడి నలిగిన
దీనులార !
హీనులార !
కూడు లేని, గూడు లేని
పక్షులార ! భిక్షులార !
ఏడవకం డేడవకండి !
మీరక్తం, కలగి కలగి
మీ నాడులు కదలి కదలి
మీ ప్రేవులు కనలి కనలి
ఏడవకం డేడవకండి.
ఓ బాధాసర్పదష్టులార !
ఏడువకం డేడవకండి !
వస్తున్నా యొస్తున్నాయి%
%కేసీఆర్ గారి జగన్నాథ, జగన్నాథ,
జగన్నాథ రథచక్రాల్ !
జన్నాథుని రథచక్రాల్ !




తెలంగాణకై పురుడు పోసుకున్న ఉద్యమానికి రజతోత్సవాలను ఈ నెల 27న వరంగల్‌లో జరుపుకునే శుభ వేళలో అశేష జన సందోహానికి ఊపిరినిచ్చే కేసీఆర్ గారి జగన్నాథ రథచక్రాలు కదం తొక్కనున్నాయి. నమ్మి భంగపడ్డ తెలంగాణ సమాజానికి కాలంతో పాటు మంచి రోజులు రానున్నాయని రజతోత్సవాలు శ్రీకారం చుడుతాయని సమస్త తెలంగాణ వేయి కళ్లతో ఎదురుచూస్తుంది.

### తెలంగాణ టార్చ్ బేరర్ కేసీఆర్

ఆగస్టు 15, 1947 భారతీయులకు ఎంతో పవిత్రమైన రోజు, కొన్ని శతాబ్దాల పాటు బానిస సంకెళ్ల చప్పుల మధ్య పగిలిన గుండెలను చూసిన రోజుల నుంచి స్వేచ్ఛా వాయువులను పీల్చుకునే మొదటిరోజుగా అందరికీ గుర్తుంటుంది. తరాలు మారిన స్వాతంత్ర్యం లభించిన రోజు విదేశీ పాలనలో గత చీకటి రోజులను తలుచుకుంటున్నాం. దేశ స్వతంత్రం కోసం ఎన్నో పోరాటాలు నడిచాయి. ఎంతోమంది దేశ నాయకులు చివరి రక్తం బొట్టు వరకు పోరాడారు. ఇది చరిత్ర, స్వాతంత్ర పోరాటాన్ని కొంతమంది వక్రీకరించిన అంతిమంగా ఏదో ఒకరోజు నిజం నిర్భయంగా బయటకు వస్తుంది. జూన్ 02, 2014 కేసీఆర్ చెప్పినట్లు ఆరు శతాబ్దాల పాటు ఛిద్రమైన తెలంగాణ మళ్ళీ పురుడు పోసుకుంది. కానీ తెలంగాణ స్వరాష్ట్రం కంటే ముందు ఉన్న దుస్థితి గురించి ముందు తరాలకు చెప్పకుంటే చారిత్రక తప్పిదం అవుతుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన బానిస సంకెళ్లు తెగిని ప్రాంతం తెలంగాణది. పాలన మారినా అర్థ శతాబ్దిపైగా రక్తపుటేరులతో, ఆకలి మంటలతో దినదిన గండంగా చావు బ్రతుకుల మధ్యన జీవన పోరాటం సాగించిన తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ చరిత్ర భారత స్వతంత్ర పోరాటానికి ఏమాత్రం తీసిపోనిది. దేశ స్వాతంత్ర పోరాటంలో ఎందరో నాయకులు చివరి శ్వాస వరకు పోరాటం చేశారు. కానీ తెలంగాణ పోరాట చరిత్రలో ఆదిలో ప్రారంభమైన పోరాటం అనేక కుట్రలతో మధ్యలో ముగిసిపోయిన ఘట్టాలు అనేకంగా ఉన్నాయి. తెలంగాణ భౌతిక స్థితితోపాటు పోరాట చరిత్రను గమనిస్తే ఏడు తరాల నవల గుర్తుకొస్తుంది. రాజకీయ క్రీడలో ఆగమైపోతున్న తెలంగాణను విముక్తి చేసిన ఉద్దండడు కేసీఆర్ తెలంగాణ చరిత్రను గమనిస్తే కేసీఆర్ గారికి కు ముందు కేసీఆర్ గారి తర్వాత అని చరిత్ర పాఠాలుగా చెప్పవచ్చు. తెలంగాణ చరిత్రలో అభివృద్ధి కంటే తెలంగాణ ప్రజానీకానికి అన్యాయం చేసిన చరిత్రనే అధికంగా ఉంటుంది. ఆది నుంచి తెలంగాణపై కుట్రల కొనసాగింపు సాగుతూనే ఉంది. ఆ కుట్రల ఫలితమే నేడు ఎస్ఎల్‌బీసీలో జరిగిన ప్రమాదం సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది. ఇది ప్రమాదం కాదు, ఒకరకంగా చెప్పాలంటే తెలంగాణకు స్లో పాయిజన్ ఇచ్చి హత్య చేయడం లాంటిది. ఇది ముమ్మాటికి పాపం తెలంగాణ వ్యతిరేకులతో పాటు తెలంగాణలో ఉండి ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకునే చిత్తశుద్ధి లేని నాయకులదే అవుతుంది.. ఎస్ఎల్‌బీసీ గురించి కేసీఆర్ గారు గతంలోనే చెప్పాడు ఇప్పుడు అక్షర సత్యం అయింది. సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాలలో వనరులు ఉన్నా కుట్రలకు బలి అయినా తెలంగాణను నిద్రలేపిన నాయకుడు కేసీఆర్ గారు ఒకరకంగా చెప్పాలంటే చీకటిలో మగ్గుతున్న తెలంగాణకు టార్చ్ బేరర్‌గా మారి వెలుగులు నింపాడని చెప్పవచ్చు. ఈరోజు తెలంగాణ రాష్ట్రం పచ్చగా ఉంది అంటే అది కేసీఆర్ గారి పుణ్యమే. ప్రపంచంలోనే అత్యధిక సామర్థ్యత కలిగిన బాహుబలి, మెగా బాహుబలి మోటార్లను తెప్పించి పాలమూరు, కాళేశ్వరం ప్రాజెక్టులతో తెలంగాణను సస్యశ్యామలం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తుంపర సేద్యం తప్ప మరే ఏ అవకాశం లేదని వరి మాగాణి వేయొద్దని కుట్రలో భాగంగా తెలంగాణ రైతులను కూడా కూలీలుగా మార్చిన నాయకుల వారి కళ్ళముందే గోదావరి, కృష్ణ, తుంగభద్ర జలాలను బీడు పొలాలలో పరుగులు పెట్టించి వ్యవసాయాన్ని పండుగగా చేశాడు. ఈ రోజు తెలంగాణలో ఆయిల్ ఫామ్ మామిడి తోటలతో పాటు దక్షిణాది రాష్ట్రాలలోనే అత్యధిక వరి ధాన్యం పండించిన రాష్ట్రంగా రికార్డులోకి ఎక్కిందంటే తెలంగాణపై కేసీఆర్ గారి చిత్తశుద్ధి అద్దం పడుతుంది. చీకటిలో ఉన్న తెలంగాణ పల్లెలకు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాతనే విద్యుత్ వెలుగులో వచ్చాయంటే కేసీఆర్ గారికి తెలంగాణ పట్ల ఉన్న అంకుడిత దీక్ష అర్థం చేసుకోవచ్చు. పదేళ్ల తెలంగాణ మునుపటి స్థితికి వచ్చిన తరుణంలో జరుగుతున్న పార్టీ రజతోత్సవాల సందర్భంగా కేసీఆర్ గారు తెలంగాణ గోసను వివరించడంతో కన్నీళ్లు ఆగలేదు. అవును తెలంగాణ స్వరాష్ట్రం కోసం సర్వస్వమును కోల్పోయిన త్యాగధనుల జీవితాలను వెల కడుతున్న నేటి తరాణంలో జరుగుతున్న రజతోత్సవాలు ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణకు ఎలా అంకితమై పని చేయాలో కేసీఆర్ గారు చేసిన దిశా నిర్దేశం తెలంగాణ రాష్ట్రానికి దిక్సూచిగా మారుతుంది. పది వసంతాల తెలంగాణ రాష్ట్రంలో అన్నపూర్ణ దేవి ధాన్యం రాశులతో కలకలలాడింది. పోరాడి సాధించుకున్న తెలంగాణ పది ఏళ్లపాటు స్వర్ణ యుగాన్ని తలపించింది. తెలంగాణ ఉద్యమ కాలంలో అమెరికా గడ్డపై నుంచి కేసీఆర్ గారి స్ఫూర్తితో ఉద్యమాలు నడిపించడంలో కీలక పాత్ర పోషించడం జరిగింది. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ పోరాటంలో భాగస్వామ్యమైనందుకు నేడు గర్వపడుతున్నాను.

### ఎట్లా ఉండే తెలంగాణ ..?

తెలంగాణ ఆది నుంచి దోపిడికి గురైంది. దేశంలోనే అత్యంత దోపిడికి గురైన ప్రాంతాలలో తెలంగాణ ఒకటిగా ఉండేది. కట్టు బానిసలుగా బ్రతికిన తెలంగాణలో పరాయి పాలన నుంచి విముక్తి లభించిన స్వదేశీ స్వార్థపరుల పాలన నుంచి విముక్తికి నోచుకోలేక గోసకు గురైంది. కూత వేటు దూరంలో నీళ్లు ఉన్న గొంతు తడవని రోజులను తరాల నుంచి చూసి గోస అనుభవించాం. వరి బువ్వ నోచుకోని తెలంగాణలో పరాయి గడ్డలపై వలస కూలీలుగా వెళ్లి బాధాకరమైన బ్రతుకులను కొనసాగిస్తున్న తెలంగాణ ప్రజల విముక్తి కోసం చిన్ననాటి నుంచి ఆరాటం చెందేవాడిని, నేను పుట్టి పెరిగిన ప్రాంతం కృష్ణమ్మ ఒడిలోనే ఉండేది కానీ మా గొంతులు తడిపేందుకు కానీ నెర్రలు చాచిన నేలకు నీళ్లు అందేవి కావు. భూమి శిస్తు చెల్లించలేక అనేకమంది రైతులు భూములను వదులుకున్నారు. కేసీఆర్ దృఢ సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర సాధనకు లక్ష్యం ఏర్పడింది. గతమంతా విషాదంగా ఉన్న ఉద్యమాన్ని అవహేళన చేసిన, తెలంగాణ రాదు, తెలంగాణ లేదు, అన్న వారి ముందు తెలంగాణ ఘోసను ప్రపంచము ముందు పెట్టి తెలంగాణ రాష్ట్రం ఎందుకు అవసరం ఉందో యావత్ దేశాన్ని మాత్రమే కాదు, సమైక్య ఆంధ్ర అని నినదించిన వారి చేతనే తెలంగాణకు అన్యాయం జరిగిందని ప్రత్యేక రాష్ట్రం తప్ప మరో మార్గం లేదని చెప్పించిన కార్యసాధకుడు కేసీఆర్ గారు. కేసీఆర్ గారు లేకుంటే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావించేదే కాదు అని గంట పదంగా చెబుతున్నాను. తెలంగాణకు కేసీఆర్ టార్చ్ బేరర్‌గా ఉన్నాడు. సంవత్సరన్నర కాలంలోనే మార్పు కోరుకున్న తెలంగాణ ప్రజల బాధలను చూసి చలించి నా తెలంగాణ ప్రజలు ఆగమైపోతున్నారని బాధతో తెలంగాణ విచ్ఛిన్నకర శక్తుల నుంచి ఎలా కాపాడుకోవాలో పార్టీ శ్రేణులకు సంసిద్ధం చేశారు.

### తెలంగాణ ఊపిరి బీఆర్ఎస్

తెలంగాణ ఊపిరి బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర లక్ష్యసాధనలో రాజకీయ పార్టీ ఏర్పాటులో ఎన్నో సమస్యలను ఎన్నో బెదిరింపులు వచ్చిన తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన పార్టీ నీ తెలంగాణ ప్రజలు కాపాడుకున్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ రక్తంలో నుంచి బీఆర్ఎస్ పార్టీని వేరు చేయలేరు. ఏప్రిల్ 27, 2001న పార్టీ ప్రారంభంతోనే తెలంగాణ తల్లి బానిస సంకెళ్ల నుంచి ఊపిరి పీల్చుకుంది. 14 సంవత్సరాల ఉద్యమ పోరాటంలో పార్టీ అనేక సమస్యలపై సమరశీల పోరాటాలు చేసింది. తెలంగాణ ఉద్యమ చైతన్యమును పల్లె పల్లెకు తీసుకొని వెళ్ళింది. కూతవేటు దూరంలో నీళు ,, ఉన్నా మా గొంతులను మా భూములను ఎందుకు తడపడం లేదని గర్జించింది. మా రక్త మాంసాలతో పంచభక్ష పరమాన్నాలు తింటూ మాకు కొలువులు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీసింది. ఆఖరికి కేసీఆర్ గారు చావు నోట్లో తలపెట్టడంతో రాష్ట్ర ఒక్కసారిగా అట్టుడికి పోయింది. చేసేది ఏమీ లేక పోతూ పోతూ ముళ్ళకంచెలు వేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినా కేసీఆర్ నాయకత్వంలో అవంతరాలను, ఒడిదుడుకులను దాటి ప్రపంచ పటంలో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చారు. సకల వర్గాల ప్రజలు సుభిక్షంగా కృష్ణమ్మ గోదావరి జల సవ్వడితో పాడిపంటలతో కొలువుల జాతరలతో విశ్వనగరం అక్కున చేర్చుకున్న వేళా మళ్లీ మొదటికి మోసం వచ్చింది. శతాబ్దాల నుంచి తెలంగాణ అన్యాయం జరిగినది. దశాబ్దాల పాటు సమైక్య పాలకుల కుట్రలతో వెనకబడిన తెలంగాణ కెసిఆర్ గారి 10 వసంతాల పాలనలో చీకటి నుంచి వెలుగుల వైపు పరుగులు పెడితే మాయమాటలు నమ్మి మోసపోయిన తెలంగాణ ప్రజానీకాన్ని మళ్లీ కొత్త రూపాలలో తెలంగాణను బానిస సంకెళ్లతో కట్టేసివేసేందుకు కుట్ర దారులు కొత్త దారులు వెతుకుతున్నారు. ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రజలు కాంగ్రెసును నమ్మి మోసపోయామని గమనించి కేసీఆర్ గారు ఉన్నాడని ధైర్యంగా మంచి రోజుల కోసం ఎదురుచూస్తున్నారు. తెలంగాణపై రాక్షస దండు రాజ్యమేలుతున్న తరుణంలో పార్టీ రజతోత్సవాలు కేసీఆర్ గారి నాయకత్వంలో జరగనున్నాయి. కేసీఆర్ గారి మార్గదర్శకంలో కేసీఆర్ గారి స్ఫూర్తితో దొంగల బారిన పడిన తెలంగాణను రక్షించేందుకు ప్రతి యువకుడు సైనికుడై కదన రంగంలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. కేసీఆర్ గారి కంఠంలో ప్రాణం ఉండంగా తెలంగాణకు అన్యాయం జరగనివ్వడు.. కేసీఆర్ గారి సముద్రంలో ఇసుక రేణువై తెలంగాణ పూర్వ వైభవానికి కారణభూతుడు నైతాను.. జై తెలంగాణ.. జై కేసీఆర్..

# గిరిజనుల అండ గులాబీ జెండా



తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల మరణాలను చూసి డబ్ల్యూహెచ్‌వో నాడు హెల్త్ ఎమర్జెన్సీ (విపత్తు ప్రాంతాలు)గా ప్రకటించింది. నక్సలైట్ల పేరుతో అమాయక గిరిజనులను ఎన్‌కౌంటర్లు చేయడం, దేశంలోనే ఆడ శిశువుల విక్రయానికి కేంద్రంగా మారిన దేవరకొండ లంబాడి గిరిజన తండాలు కరువు కాటకాలు, ఆకలి చావులతో అల్లాడిన పరిస్థితులు. బతుకుదెరువు కోసం మహా నగరాల్లో నడి రోడ్లపై అడవి బిడ్డలు అవస్థలు పడ్డారు. ఇవీ ఉమ్మడి ఏపీలో తెలంగాణ గిరిజనుల దుస్థితి. తెలంగాణ గిరిజనుల దుస్థితిని చూసి ఆనాడు యునెస్కో, డబ్ల్యూహెచ్‌వో వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా ఆందోళన చెందాయి. రోడ్డు సదుపాయాలు, వైద్య సదుపాయాలు లేక ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలలో నివసిస్తున్న ఆదివాసీలు ఏటా కొన్ని వేల మంది విషజ్వరాల బారినపడి చనిపోయారు. ఏజెన్సీ ప్రాంతాల గిరిజనుల ఆర్తనాదాలను చూసి యావత్ ప్రపంచమే నివ్వెరపోయింది. గిరిజన సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో 1980 నుంచి 2013 వరకు తెలంగాణ వ్యాప్తంగా అనేక గిరిజన సంఘాలు పుట్టుకొచ్చాయి. ఉమ్మడి ఏపీ ప్రభుత్వాలపై పోరాటం చేశాయి. అయినా పాలకులు ఏనాడూ కనికరించలేదు. ఇంతటి దుర్భర జీవితాన్ని గడిపిన తెలంగాణ గిరిజన ప్రజలకు కేసీఆర్ వంటి మహా నాయకుడు గులాబీ జెండా పట్టుకొని ప్రకృతి వరప్రసాదంగా ముందుకువచ్చాడు. స్వరాష్ట్రంలో తమ అభివృద్ధికి బాటలు వేస్తాడని నాడు గిరిజన ప్రజలు కూడా ఊహించలేదు. సమస్యల వలయంలో చిక్కుకొని, దిక్కుతోచని స్థితిలో ఉన్న తెలంగాణ గిరిజనులకు గులాబీ జెండా ఆవిర్భావం కొండంత భరోసానిచ్చింది. తెలంగాణ సాధన సంకల్పంతో తన ఉద్యమ జీవితాన్ని మొదలుపెట్టిన నాటి నుంచే గిరిజనుల అభివృద్ధి తో సాధించబోయే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ముడిపడి ఉన్నదని కేసీఆర్ భావించారు. 2002, ఏప్రిల్ నెలలో తెలంగాణ ప్రాంతంలోని ములుగు మండలం రామచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలోని 'భాగ్య తండా'లో పర్యటించి రాత్రి బస చేశారు. భానోత్ భీమా నాయక్ తన కూతురి పెళ్లి కోసం దాచుకున్న సొమ్ము కాలి బూడిదకావడంతో కేసీఆర్ చలించిపోయారు. దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న బానోతు భీమా నాయక్‌కు ఆర్థిక సహాయం చేశారు. ఇటువంటి పరిస్థితి తెలంగాణలో ఏ బిడ్డకు రాకూడదనే సంకల్పంతో నాడే 'కల్యాణలక్ష్మి' పథకాన్ని రూపొందించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో ఆ పథకం అమలులోకి వచ్చింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ 3,146 తండాలు, గూడేలను గ్రామ పంచాయతీలుగా మార్చారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి గిరిజనుల అభివృద్ధి పునాది అని భావించిన కేసీఆర్ 2022 అక్టోబర్ 1వ తేదీ నాడు జీవో నెంబర్ 33 ద్వారా తెలంగాణ గిరిజనులకు రిజర్వేషన్ 10 శాతానికి పెంచి ఇస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి ఏపీలో ఏండ్ల తరబడి పరిష్కారం కానీ పోడు భూముల సమస్యను కేసీఆర్ పరిష్కరించారు. అడవి ప్రాంతాల్లో నివసిస్తూ పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులను రైతులుగా గుర్తించి, ఆ భూములకు పట్టాలు పంపిణీ చేశారు. లక్షా యాభై వేల మంది గిరిజన రైతులకు 4 లక్షల పై చిలుకు ఎకరాల పోడు భూములకు పట్టాలను ఇచ్చి వారి జీవితాల్లో వెలుగు నింపారు. అంతేకాదు, రైతుబంధు పథకాన్ని కూడా వర్తింపజేశారు. అంతేకాదు, కేసీఆర్ గిరిజనుల సంక్షేమం కోసం 'గిరి పోషణ' పథకాన్ని ప్రారంభించారు. మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధికి 2016లో 'ట్రైకార్' కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. ఏజెన్సీ గిరిజనులకు ఉద్యోగ కల్పనకై గిరిజన అటవీ ఉత్పత్తుల కొనుగోలుకై జీసీసీ కార్పొరేషన్‌ను ఏర్పాటు, గిరిజన విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 92 గురుకుల పాఠశాలలు, 22 గిరిజన డిగ్రీ కళాశాలలు, దేశంలోనే తొలి గిరిజన లా కళాశాల ఏర్పాటు చేశారు. గిరిజన నిరుద్యోగులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి సీఎంఎస్‌టీ పథకాన్ని ప్రవేశాపెట్టారు. విదేశీ విద్యను అభ్యసించే గిరిజన విద్యార్థుల కోసం అంబేద్కర్ ఓవర్సీస్ పథకాన్ని ప్రారంభించారు. ఇలా గిరిజనుల కోసం కేసీఆర్ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు పురుడుపోసుకున్నాయి. గులాబీ జెండా ఆవిర్భావం నుంచే తెలంగాణ గిరిజన సంక్షేమానికి బీజం పడింది. తెలంగాణ గిరిజనులకు గులాబీ జెండా శ్రీరామరక్షగా, కొండంత అండగా నిలిచింది. రజతోత్సవం పూర్తి చేసుకుంటున్న గులాబీ జెండాకు తెలంగాణ గిరిజన జాతి పక్షాన జేజేలు

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com